This is a reproduction of a library book that was digitized by Google as part of an ongoing effort to preserve the information in books and make it universally accessible.

Google books

https://books.google.com

A. Or.
5695 82

A. or. 5695 8°

Manu charitra

Manu Charitra
Poem by Allasani
Peddanna

Digitized by Google

Digitized by Google

శ్రీరస్తు.

BIBLIOTHECA REGIA MONACENSIS.

శ్రీమదాంధ్రకవితాపితామహుండగు

నల్లసాని పెద్దనామాత్యునిచే

విరచింపంబడిన

# మనుచరిత్రము.

ఇది.

పండితులసాహాయ్యంబునఁ

బరిష్కరింపఁబడి

గట్టు ఆదినారాయణశెట్టిగారి

ఆదివిద్యావిలాసముద్రాక్షరశాలయందచ్చుగూర్చించి

మహారాజశ్రీ- వల్లూరు- కోటయ్యగారిచే

ప్రచురింపఁబడియె.

౧౮౬౨ సం- మే నెల ౫ తేది.

Digitized by Google

## ౧.

## మనుచరిత్ర - ప్రథమాశ్వాసము.

శ్రీవక్షోజ కురంగనాభ మెదపైఁ జెన్నొంద విశ్వంభరా । దే
విం దత్కమలాసమీపమునఁ బ్రీతి న్నిల్పినాఁడో యనం । గా వందారు
సనందనాది నిజ భక్తశ్రేణికిం దోఁచు రా । జీవాక్షుండు కృతార్థుఁ జే
యు శుభదృష్టిం గృష్ణరాయాధిపున్ ॥ ఉ ॥ ఉల్లమునందు నక్కటికమూ
నుట మీ కులమందుఁ గంటిమం । చల్లన మేలమాడు నచలాత్మజమాటకు
లేఁతనవ్వు సం । ధిల్లఁ గిరీటికిం బాశుపత దివ్యశరాఢ్యునిఁ జేయు శాంబరీ ।
ఖిల్లుఁడు కృష్ణరాయల కభీష్టశుభ ప్రతిపాది గావుతన్ ॥ ఉ ॥ నాలుగు
మోముల న్నిగమ నాదములుప్పతిలం బ్రచండవా । తూలహతిన్ జనిం
చు రొదతోడి గుహావళి నొప్పు మేరువుం । బోలె బయోజపీఠి మునిము
ఖ్యులు గొల్వఁగ వాణిఁగూడి పే । రోలగమున్న ధాత విభవోజ్జ్వలుఁ జే
యుతఁ గృష్ణరాయనిన్ ॥ ఉ ॥ అంకముఁ జేరి శైలతనయా స్తనదుగ్ధము
లానువేళ బా । ల్యాంక విచేష్టఁ దొండమున నవ్వలి చన్గబళింపఁ బోయి
యా । వంక గుచంబు గానకహీవల్లభ హారముఁ గాంచి వేమృణా ।
ళాంకుర శంకనంటెడు గజాస్యునిఁ గొల్తు నభీష్టసిద్ధికిన్ ॥ సీ ॥ చేర్చుక్క
గా నిడ్డ చిన్నిజాబిల్లి చే సిందూరతిలకంబు చెమ్మగిల్ల । నవతంస కుసుమం
బునందున్న యెలదేఁటి శ్రుతికించిదంచిత శ్రుతులనీన । ఘనమైన రారా
పు చనుదోయి రాయిడిఁ దుంబీఫలంబు తుందుడుకుఁ జెందఁ । దరుణాం
గుళీచ్ఛాయ దంతపుసరకట్టు లింగిలీకపువింత రంగులీన । నుపనిషత్తులు
బోఁటులై యోలగింపఁ । బుండరీకాసనమునఁ గూర్చుండి మదిని । నించు
వేడుక వీణవాయించు జెలువ । నలువరాణి మదాత్మలో నిలుచు గాత ॥
క ॥ కొలుతు న్మద్గురు విద్యా । నిలయుం గరుణాకటాక్ష నిబిడజ్యోత్స్నా
దళితాశ్రిత జనదురిత । చ్ఛలగాఢధ్వాంతసమితి శఠగోపయతిన్ ॥ మ ॥
వనజాక్షోపము వామలూరుతనయున్ ద్వైపాయనున్ భట్టబా । ణుని
భాసున్ భవభూతి భారవి సుబంధున్ బిల్హణుం గాళిదా । సుని మాఘు

న్శివభద్రు మల్హాణ కవిం జోరున్మురారి న్మయూ। రుని సోమిల్లినిదండిఁ
బ్రస్తుతులఁ జేర్కొందున్ వచశ్శుద్ధికిన్ ॥ ఆ-గీ ॥ వ్యాసరచిత భారతా
మ్నాయ మాంధ్రభా। షగనొనర్చి జగతిఁ బొగడుఁ గనిన । నన్నపా
ర్యు దిక్కనను కృతక్రతు శంభు। దాసు నెఱ్ఱసుకవిఁ దలఁతుభక్తి॥ మ॥
భరమైతోఁచు కుటుంబరక్షణకుఁగాఁ బ్రాల్మాలి చింతన్నిరం। తరతా
ళీదళ సంపుటప్రకర కాంతారంబునం దర్థపుం। జెరువాటుల్దెగికొట్టి త
జ్జ్ఞపరిష ద్విజ్ఞాత చౌర్యక్రియా। విరసుండై కొఱఁతంబడుంగుకవి పృథ్వీ
భృత్సమీపక్షితిన్ ॥ క ॥ అనియిష్టదేవతావం। దన సుకవిస్తుతులు గుకవి
తతి నికృతియుఁజే। సినవీన కావ్యరచనకు। ననుకూలకథల్దలంచు నాస
మయమునన్ ॥ సీ ॥ ఉదయాచలేంద్రంబు మొదల నెవ్వనికుమారతకు
గ్రౌంచాచలరాజమయ్యె। నావాడపతిశకంధరశింధురాధ్యక్షు లరిగా
పు లెవ్వానిఖరతరాసి। కాపంచగౌడ ధాత్రీతలం బెవ్వాని కసివాటు
గానేగు నట్టిబయలు। సకలయాచకజనాశాపూర్తికెవ్వాని ఘనభుజా
దండంబు కల్పశాఖ। ప్రబలరాజాధిరాజ వీరప్రతాప। రాజపరమేశ
బిరుద విభ్రాజియెవ్వఁ। డట్టి శ్రీకృష్ణదేవరాయాగ్రగణ్యుఁ। డొక్క
నాడు కుతూహలం బుప్పతిల్ల॥ సీ॥ ఇందీవరంబుల నీను గ్రాల్గన్నుల శ
రదిందుముఖులు చామరములిడఁగ। బణిన సూనుకణాద బాదరాయణ
సూత్ర భంగి విద్వాంసులు పన్యసింపఁ। పార్శ్వభూమినభీరు భటక
దంబకరాళ హేతిచ్ఛటాచ్ఛాయ లిరులుకొనఁగ। సామంత మండనో
ద్దామ మాణిక్యాంశు మండలంబొలసి యీరెండగాయ। మూరురా
యర గండపెండేర మణిమ। రీచి రింఛోళిగలయ నావృతము లగుచు।
నంకపాళినట ద్దుకూలాంచలములు। చిత్రమాంజిష్ఠవిభ్రమ శ్రీవహిం
ప ॥ క ॥ భువన విజయాఖ్యసంస। ద్భవనస్థిత సింహపీఠిఁ బ్రాజ్ఞులగో
ష్ఠిం। గవితామధురిమ డెందము। దవులంగొలువుండి సదయతన్నను బ
ల్కెన్ ॥ తే-గీ ॥ సప్తసంతానములలోఁ బ్రశస్తిఁగాంచి। ఖిలముగా
కుండునదిధాత్రిఁ గృతియకానఁ। గృతిరచింపుము మాకు శిరీషకుసుమ।
పేశల సుధామయోక్తులఁ బెద్దనార్య ॥ క ॥ హితుఁడవు చతురవచోనిధి।
వతుల పురాణాగమేతి హాసకథార్థ। స్మృతియుతుఁడ వాంధ్రకవితా।
పితామహుఁడ వెవ్వరీడు పేర్కొన నీకున్ ॥ క ॥ మనువులలో స్వారో

Digitized by Google

చిష | మను సంభవమరయ రససముంచిత కథల | న్వననింపు కలిధ్వంస
క | మనఘుభవచ్చతురరచన కనుకూలంబుగ౯ || వ || కావున మార్కండే
యపురాణోక్తప్రకారంబునం జెప్పుమని కర్పూరతాంబూలంబు వెట్టినం
బట్టి మహాప్రసాదంబని మోదంబున నమ్మహాప్రబంధ నిబంధనంబున
కుం బ్రారంభించితి నేతత్కథానాయకరత్నంబగు నమ్మహీనాథు వం
శావతారం బెట్టిదనిన || సీ || కలశపాథోరాశి గర్భవీచిమతల్లి గడుపార
నెవ్వానిఁ గన్నతల్లి | యనలాక్షు ఘనజటా వన వాటి కెవ్వాఁడు వ
న్నెబెట్టున నార్తవంపుపువ్వు | సకలదైవత బుభుక్షాపూర్తి కెవ్వాఁడు
పుట్టుగానని మేని మెట్టపంట | కటికి చీఁకటి తిండి కరముల గిలిగింత నె
వ్వాఁడు దొగకన్నె నవ్వఁజేయు | నతఁడు పొగడొందు మధు కైటభా
రి మఱఁది | కళల నెలవగువాఁడు చుక్కలకు ఱేఁడు | మిసిమి పరసీము
వలరాజు మేనమామ | వేవెలుంగుల దొరజోడు రేవెలుంగు || తే-గీ ||
ఆసుధాధాము విభవ మహాంబురాశి | కుబ్బుమీఱంగ నందనుఁడుదయ
మయ్యె | వేదవేదాంగ శాస్త్రార్థ విశదవాస | నాత్తధిషణా ధురంధరు
డైన బుధుఁడు || క || వానికిఁ బురూరవుఁడు ప్ర | జ్ఞానిధి జనియించె
సింహసదృశుఁడు దద్భూ | జానికి నాయువు దనయుం | డై నెగడె నతం
డు గనె యయాతినరేంద్రు౯ || క || అతనికి యదు దుర్వసులను | సుతు
లుద్భవమొంది రహిత సూదనులుగళా | న్వితమతులు వారిలోవి | శ్రు
తకీర్తివహించె దుర్వసుఁడు గుణనిధియై || తే-గీ || వానివంశంబు దళు
వాన్వవాయ మయ్యె | నందుఁ బెక్కండ్రు నృపు లుదయంబు నొంది |
నిఖిల భువనప్రపూర్ణ నిర్నిద్రకీర్తి | నధికులయిరి తదీయాన్వయమునఁ
బుట్టి || స్రగ్ధర || ఘనుఁడై తిమ్మక్షితీశాగ్రణి శరకమఠ గ్రావ సంఘా
తవాతా | శనరాడాశాంతదంతి స్థవిరకిరులజంఝాటముల్మాన్పియమ్మే |
దినిదోర్దండైకపీఠిం దిరముపఱచి కీర్తిద్యుతుల్ రోదసింబ | ర్వనరాతుల్న
మ్రులై పార్శ్వములఁ గొలువఁ దీవ్రప్రతాపంబు సూపె౯ || క || వి
తరణ ఖనియగు తిమ్మ | క్షితిప గ్రామణికి దేవకీదేవికినం | చితమూ
ర్తి యీశ్వరప్రభుఁ | డతిపుణ్యుఁడువుట్టె సజ్జనావనపరుఁడై || చ || బ
లమదమత్త దుష్ట పురభంజనుఁడై పరిపాలితార్యుఁడై | యిలపయిఁ దొం
టియీశ్వరుఁడె యీశ్వరుఁడై జనియింప రూపఱె౯ | జలరుహనేత్రు

Digitized by Google

లం దొఱఁగి శైలవనంబుల భీతచిత్తులై | మెలఁగెడు శత్రుభూవరుల మే
నులఁదాల్చిన మన్మథాంకముల్ ॥ సీ ॥ నిజభుజాశ్రిత ధారుణీ వజ్రకవ
చంబు దుష్టభుజంగాహి తుండికుండు | వనజేక్షణా మనోధన పశ్య
తోహరుం డరిహంస సంసదభ్రాగమంబు | మార్గణగణపిక మధుమా
సదివసంబు గుణరత్నరోహణ క్షోణిధరము | బాంధవసందోహ పద్మ
వనీహేళి కారుణ్యరస నిమ్నగా కళత్రుఁ | డన జగంబుల మిగులఁ బ్ర
ఖ్యాతిఁగాంచె | ధరణి ధవదత్త వివిధోపధా విధాస | మార్జితశ్రీవినిర్జిత
నిర్జరాల | యేశ్వరుఁడు తిమ్మభూపతి యీశ్వరుండు ॥ క ॥ ఆయీశ్వర
నృపతికిఁ బు | ణ్యాయతమతియైన బుక్కమాంబకుఁ దేజ | స్తోయజహితు
లుదయించిరి | ధీయుతులగు నారసింహ తిమ్మనరేంద్రుల్ ॥ క ॥ అందు నర
సప్రభుఁడు హరి | చందనమందారకుంద చంద్రాంశునిభా | స్పందయ
శస్తుందిలది | క్కందరుఁడయి ధాత్రియేలెఁ గలుషము లడఁగన్ ॥ ఉ ॥
శ్రీ రుచిరత్వ భూతిమతి జిత్వరతాకృతి శక్తికాంతులన్ | ధీరత సార
భోగముల ధీనిధి యీశ్వర నారసింహుఁడా | వారిజనాభ శంకరుల
వారికుమారుల వారితమ్ముల | న్వారి యనుంగు మామలను వారి విరో
ధులఁ బోలు నిమ్మహిన్ ॥ సీ ॥ అంభోధివసన విశ్వంభరా వలయంబు
తనబాహుపురి మరకతముఁ జేసె | నశ్రాంతవిశ్రాణ నాసారలక్ష్మికిఁ
గవికదంబము జాతకములఁ జేసె | గకుబంతనిఖిల రాణ్ణికరంబు చరణమం
జీరంబు సాలభంజికలఁ జేసె | మహనీయ నిజవినిర్మల యశస్సరసికి గగ
నంబు కలహంసకంబుఁ జేసె | నతిశితకృపాణ కృత్తమత్తారివీర | మం
డలేశ సకుండల మకుటనూత్న | మస్తమాల్య పరంపరా మండనార్చి |
తేశ్వరుండగు నారసింహేశ్వరుండు ॥ తే-గీ ॥ ఆనృసింహప్రభుండు ది
ప్పాంబవలన | నాగమాంబిక వలన నందనులఁ గాంచె | వీర నరసింహ
రాయభూవిభుని నచ్యు | తాంశ సంభవుఁ గృష్ణరాయక్షితీంద్రు ॥ క ॥
వీరనృసింహుఁడు నిజభుజ | దారుణ కరవాల పరుష ధారాహతవీ | రా
రియగుచు నేకాతప | వారణముగ నేలె ధర నవారణ మహిమన్ ॥ క ॥
ఆవిభు ననంత రంబధ | రావలయముఁ దాల్చెఁ గృష్ణరాయఁడు చిన్నా |
దేవియు శుభమతి దిరుమల | దేవియు నందనకుఁ గూర్చు దేవేరులుగాన్ ॥
సీ ॥ తొలఁగెను ధూమకేతు క్షోభ జనులకు నతివృష్టి దోష భయంబు

Digitized by Google

వాసెఁ। గంటకాగమభీతి గడచె నుద్ధతభూమి భృత్కటకంబెల్ల నెత్తు
వడియె। మానె నఘస్ఫూర్తి మరుభూములందును నెల మూడువానలు
నిండఁగురిసె। నాబాల గోపాల మఖిలసత్వ్రజయును నానందమగు మ
నికి నతిశయిల్లె। ప్రజలకెల్లను గడు రామ రాజ్యమయ్యెఁ। జారు స
త్వాభ్యుడీశ్వర నారసింహ। భూవిభుని కృష్ణరాయఁడభ్యుదయ మొం
ది। పెంపుమీరంగ ధాత్రిఁ బాలింప గాను॥ మ॥ అలపోత్రిప్రభు దం
ష్ట్రిభోగివర భోగాగ్రాళి రాలుద్భటా। చల కూటోపల కోటి నూపు
చెడ నిచ్చలాయఁగా నైనమొ। క్కలు భూకాంతకు నున్న నయ్యె
నరసత్క్ష్మాపాల శ్రీకృష్ణరా। యల బాహామృగనాభి సంకుమద సాం
ద్రాలేప పంకంబునన్॥ ఉ॥ క్రూరవనేభ దంతహత కుడ్య పరిచ్యుత
వజ్రపంక్తిఁబొ। ల్పారు మిణుంగురుం బురువులంచు వెసం గొనిపోయి
పొంతశ్యం। గార వనద్రుమాళి గిజిగాఁడులు గూఁడుల జేర్చు దీపిక।
ల్గారహిఁ గృష్ణ రాయ మహికాంతుని శాత్రవపట్టణంబులన్॥ సీ॥ తొ
లునొత్త నుదయాద్రి శిలఁదాఁకి తీండ్రించు నసి లోహమున వెచ్చన
యి జనించె। మఱి కొండవీడెక్కి మార్కొని నలిర్వైన యలకసవాపా
త్రు నంటిరాఁజె। నటసాగి జమ్మిలోయఁబడి వేగ దహించెఁ గొనబి
ట్టెర్చెఁ గొట్టానఁ దగిలెఁ। గనకగిరిస్ఫూర్తిఁ గరఁచె గౌతమిఁ గ్రాఁచె
నవుల నాపొట్నూరు రవులుకొనియె। మాడెములు ద్రేల్చె నొడ్డాది మ
సియొనర్చెఁ। గటక పురిఁగాల్చె గజరాజు గలఁగిపడవఁ। దోఁకచిచ్చ
ననార యుద్ధురతఁ గృష్ణ। రాయ బాహు ప్రతాప జాగ్రన్మహాగ్ని॥
మ॥ ధర కెంధూళులు కృష్ణరాయల చమూధాటీగతి న్వింధ్యాగ। హ్వా
రము ల్దూఱఁగఁజూచి తారచటఁ గాఁపై యుండుటం జాలన। చ్చెరు
వై యొట్టనివింతచీఁకటులు వచ్చెం జూడరేయంచు వే। సొరిదిం జూతు
రు వీరరుద్రగజరా ట్శుద్ధాంత ముగ్ధాంగనల్॥ చ॥ అభిరతిఁ గృష్ణరా
యఁడు జయాంకములన్ లిఖయించి తాళస। న్నిభముగుఁ బొట్టునూరి
కడనిల్పిన కంబము సింహభూధర। ప్రభు తిరునాళ్లకుందిగః సుర ప్ర
కరంబు కళింగమేదినీ। విభునపకీర్తి కజ్జలము వేమఱుఁబెట్టి పఠించు ని
చ్చలున్॥ మహాస్రగ్ధర॥ ఎకరాలన్మండు వాసా హిణములఁగల భద్రే
భ సందోహవాహా। ప్రకరంబుం గొంచుఁ దత్తత్ప్రభువులు వసుపక్షా

Digitized by Google

రాయభూరుల్విలోకో । త్తునకునైనిత్యంబు శ్రీకృష్ణుని యవసరముల్చూ
తు రందందకోల్వం । దకయాప్రత్యూషమాసంధ్యముఁ బనివడి తన్మం
దిరాళింద భూమిన్ ॥ చ॥ మదకల కుంభికుంభ చయమౌక్తికము ల్గనుప
ట్టు దట్టమై । వదలకఁ గృష్ణరాయ కరవాలమునం దగుధారనీటన । భ్యు
దయము నొంది శాత్రవుల పుట్టిమునుంగగ ఫేనపంక్తితోఁ । బొదిగొని
పైపయి న్వెడలు బుద్బుద పంక్తులువోలెఁ బోరులన్ ॥ సీ॥ వేదండభ
యద శుండాదండ నిర్వాంత వమథుపుల్పయిఁజిల్కు వారిగాఁగఁ । ద
త్కర్ణ విస్తీర్ణ తాళవృంతోద్ధూత ధూళిచేటలఁజల్లు దుమ్ముగాఁగ । శ్ర
మభుర్భుర త్తురంగమ నాసికాగళ త్ఫంకంబువైచు కర్దమము గాఁగఁ ।
గుపితయోధాక్షిప్త కుంతకాంతార ఖేలనములు దండఘట్టనలుగాఁగఁ ।
జెనటి పగఱప్రతాపంపు చిచ్చులార్చు । కరణి గడిదేశములఁ జొచ్చి క
లఁచియలఁచు । మూరురాయర గండాంక వీర కృష్ణ । రాయ భూభృ
ద్భయంకర ప్రబల ధాటి॥ ..........................................*

## షష్ఠ్యంతములు.

క॥ ఏవంవిధగుణవంతున । కావల్గత్తురగ బహువిధారోహకళా ।
రేవంతున కతిశాంతున । కావిష్కృత కీర్తిధవళితాశాంతునకున్ ॥ క॥
పుంఖానుపుంఖ సైంధవ । రింఖా సంఘాతజాత రేణూగ్రతమో । రిం
ఖత్రిపు నృప దహర । ప్రేంఖద సుగ్రసన జఠర భృత్యసిఫణికిన్ ॥ క॥
అవిరళ వితరణ విద్యా । నవరాధేయునకు సజ్జనవిధేయునకుం । గవితా
స్త్రీలోలునకున్ । ఖవిటంక నటద్యశోబ్ధి కల్లోలునకున్ ॥ క॥ దిగధీశాస
హ్యాధగ । ద్ధగితేద్ధ రుచిప్రతాప తపనస్ఫురణ । స్థగితద్యుమణికి నిమిషా
ర్ధగృహీత కళింగరాజ తనయాగ్రణికిన్ ॥ క॥ కరుణాకర వేంకటవిభు।
చరణ స్మరణప్రసంగ సంగతమతికీ । శ్వర నరసింహ మహీభృ । ద్వర
నందన కృష్ణరాయ ధరణీపతికిన్ ॥ ..........................................*

## ఇక్కడినుంచి కథాప్రారంభము.

వ॥ అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన స్వారో
చిష మనుసంభవంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదని
న * జైమినిముని స్వాయంభువమను కథాశ్రవణానంతరంబుసమీఁద నె
వ్వండు మనువయ్యె నెఱింగింపు మనవుఁడుఁ బక్షులు మార్కండే

యుండు గ్రోష్టికిం జెప్పిన ప్రకారంబున నిట్లని చెప్పందొడంగె ॥ మ ॥ వరుణాద్వీపవతీ తటాంచలమున న్స్వప్రస్థలీ చుంబితాం । బరమై సౌధ సుధా ప్రభాధవళిత ప్రాలేయరుఙ్మండలీ । హరిణంబై యరుణాస్పదం బనఁగ నార్యావర్తదేశంబునం । బుర మొప్పు న్మహికంఠహార తరళస్ఫూర్తి న్విడంబింపుచున్ ॥ సీ ॥ అచటి విప్రులు మెచ్చ రఖిల విద్యాప్రౌఢి ముదిముదిదప్పిన మొదటివేల్పు । నచటిరాజులు బంటునంపి భార్గవునైనఁ బింకానఁ బిలిపింతు రంకమునకు । నచటి మేటి కిరాటులలకాధిపతినైన మునుసంచి మొదలిచ్చి మనుపదగుదు । రచటినాలవజాతి హాలముఖాత్తవిభూతి నాదిభిక్షువు భైక్షమైన మాన్చు । నచటి వెలయాండ్రు రంభాదులయిన నేరయఁ । గాసెకొంగున వారించి గడపఁ గలరు । నాట్యరేఖా కళాధురంధర నిరూఢి । నచటఁ బుట్టిన చిగురుకొమ్మయినఁ జేవ ॥ ఉ ॥ ఆపురిఁ బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞ మూర్తిభా । షాపర శేషభోగి వివిధాధ్వర నిర్మల ధర్మకర్మదీ । క్షాపరతంత్రుఁ డంబురుహ గర్భకులాభరణం బనారతా । ధ్యాపన తత్పరుండు ప్రవరాఖ్యుఁ డలేఖ్య తనూవిలాసుఁడై ॥ ఆ-గీ ॥ వానిచక్కఁదనము వైరాగ్యమునఁజేసి । కాంక్షసేయు జారకామినులకు । భోగబాహ్యమయ్యెఁ బూచిన సంపెంగ । పొలుపు మధుకరాంగనలకుఁ బోలి ॥ ఉ ॥ యౌవనమందు యజ్వయు ధనాఢ్యుఁడునై కమనీయకౌతుక । శ్రీవిధిఁ గూకటుల్గొలిచి చేసినకూరిమి సోమిదమ్మసౌ । ఖ్యావహయై భజింపసుఖులై తలిదండ్రులుగూడి దేవియుం । దేవరవోలెనుండి యిలుదీర్పగఁ గాపుర మొప్పు వానికిన్ ॥ సీ ॥ వరుణాతరంగిణీ దరవికస్వరనూత్నకమల కషాయ గంధము వహించి । ప్రత్యూష పవనాంకురములు పైకొను వేళ వామనస్తుతి పరత్వమున లేచి । సచ్ఛాత్రుఁడగుచు నిచ్చలు నేగి యయ్యేట నఘమర్షణ స్నాన మాచరించి । సాంధ్యకృత్యముదీర్చి సావిత్రీజపియించి సైకతస్థలిఁ గర్మసాక్షి కెఱఁగి । ఫలసమిత్కుశ కుసుమాది బహుపదార్థ । తతులు నుదికిన మణుఁగు దోవతులు గొంచు । బ్రహ్మచారులు వెంటరా బ్రాహ్మణుండు । వచ్చు నింటికిఁ బ్రజదన్ను మెచ్చిచూడ ॥ శా ॥ శీలంబుం గులమున్ శమంబు దమముం జెల్వంబు లేబ్రాయముం । బోలం జూచి యతండు పాత్రుఁడని యే భూపాలుఁ డీ

Digitized by Google

వచ్చిన । న్నాలగ్రామము మున్నుగాఁ గొనఁడు మాన్య క్షేత్రముల్
పెక్కుచం । దాలంబందు నెకప్పుడుం దఱుగ దింటం బాడియుం బంట
యుఁ ॥ తే-గీ ॥ వండ నలయదు వేవురు వచ్చిరేని । యన్నపూర్ణకునుద్ది
యౌ నతనిగృహిణి । యతిథులే తేరనడిరేయినైనఁబెట్టు । వలయు భో
జ్యంబు లింట నవ్వారిగాఁగ ॥ సీ ॥ తీర్థ సంవాసు లేతెంచినారని విన్న
నెదురుగా నేగు దవ్వెంతయైన । నేగి తత్పదముల కెఱఁగి యింటికిఁ దె
చ్చుఁ దెచ్చి సద్భక్తి నాతిథ్యమిచ్చు । నిచ్చి యిష్టాన్న సంతృప్తులుగాఁజే
యుఁ జేసి కూర్చున్నచోఁ జేరవచ్చు । వచ్చి యిద్ధరఁగల్గు వనధి పర్వతస
రి త్తీర్థ మాహాత్మ్యముల్ దెలియ నడుగు । నడిగి యోజన పరిమాణ
మరయు నరసి । పోవలయుఁ జూడననుచు నూర్పులు నిగుడ్చు । ననుదిన
ము తీర్థ సందర్శనాభిలాష । మాత్మ నుప్పొంగ నత్తరుణాగ్నిహోత్రి ॥
క ॥ ఈ విధమున నభ్యాగత । సేవా పరతంత్ర సకల జీవనుఁడై భూ ।
దేవ కుమారకుఁ డుండం । గావిను మొకనాఁడు కుతుపకాలమునందున్ ॥
సీ ॥ ముడిచినయొంటి కెంజడమూయ మువ్వన్నె మృగముతోలు గిరీట
ముగ ధరించి । కకపాల కేదార కటక ముద్రితపాణిఁ గుఱుచ లాత
ముతోఁడఁగూర్చిపట్టి । యైణేయమైన యొడ్డాణంబులవణిచే నక్కళించి
నపొట్ట మక్కళించి । యారకూటచ్ఛాయ నవఘటింపఁగఁ జాలు బడు
గు దేహంబున భస్మమలఁది । మిట్టయురమున నిడు యోగపట్టె మెఱ
యఁ । జెవుల రుద్రాక్షపోఁగులు చవుకళింప । గావి కుబుసంబు జల
కుండికయును బూని । చేరెఁ దద్గేహ మౌషధ సిద్ధుఁ డొకఁడు ॥ తే-గీ ॥
ఇట్లు చనుదెంచు పరమయోగీంద్రుఁ గాంచి । భక్తి సంయుక్తి నెదు
రేగి ప్రణతుఁడగుచు । నర్ఘ్య పాద్యాది పూజనం బాచరించి । యి
ష్టమృష్టాన్నకలన సంతుష్టుఁ జేసి ॥ క ॥ ఎందుండి యెందుబోవుచు । నిం
దుల కేతెంచినార లిప్పుడు విద్వ । ద్వందిత నేడుగదా మ । న్మందిరము
పవిత్రమయ్యె మాన్యుఁడనైతిన్ ॥ క ॥ మీ మాటలు మంత్రంబులు ।
మీ మెట్టినయెడ ప్రయాగ మీపాదపవి । త్రామలతోయము లలఘు ।
ద్యోమార్గ ఝరాంబు పౌనరుక్త్యము లుర్విన్ ॥ ఉ ॥ వానిది భాగ్యవై
భవము వానిది పుణ్యవిశేష మెన్నియు । న్వాని దవంధ్య జీవనము వా
నిది జన్మము వేరుసేయ కె । వ్వాని గృహాంతరంబున భవాదృశయో

Digitized by Google

గి జనంబు పావన । స్నాన విధాన్నపానముల సంతసమొందుచుం బో
వు నిచ్చలుర్ ॥ తే-గీ ॥ మానినాథ కుటుంబ జంబాల పటల । మగ్నమా
దృశ గృహమేధి మండలంబు । నుద్ధరింపంగ నౌషధ మొందు గలదె ।
యుష్మదంఘ్రి రజోలేశ మొకటిదక్క ॥ క ॥ నావిని ముని యిట్లను వ ।
త్సావినుమావంటి తైర్థికావలి కెల్లన్ । మీవంటి గృహస్థుల సుఖ । జీవన
మునఁగాదె తీర్థసేవయుఁ దలఁపన్ ॥ సీ ॥ కెలకులనున్న తంగేటిజున్ను
గృహమేధి యజమానుఁ డంకస్థితార్థపేటి । పండిన పెరటికల్పకము వా
స్తవ్యుండు దొడ్డిఁబెట్టిన వేల్పుగిడ్డికాఁపు । కడలేని యమృతంపు నడబా
వి సంసారి సవిధమేరునగంబు భవనభర్త । మరుదేశ పథమధ్యమ ప్రప
కులపతి యాఁకటికొదవు సస్యముకుటుంబి । బధిరపంగ్వంధభిక్షుక బ్ర
హ్మచారి । జటిపరివ్రాజకాతిథి క్షపణకావ । ధూతకాపాలికాద్యనా
థులకుఁగాన । భూసురోత్తమ గార్హస్థ్యమునకు సరియె ॥ క ॥ నావుడు
ప్రవరుండిట్లను । దేవా దేవర సమస్తతీర్థాటనముం । గావింపుచు రిల
పైనటు । గావున విభజించియడుగఁ గౌతుకమయ్యెన్ ॥ శా ॥ ఏయే దే
శములంజరించితిరి మీ రేయేగిరుల్ చూచినా । రేయేతీర్థములందుఁగ్రుం
కిడితి రేయేద్వీపముల్మెట్టినా । రేయేపుణ్యవనాళి ద్రిమ్మరితి రేయేతోయ
ధుల్ డాసినా । రాయాచోటుల గల్గువింతలు మహాత్మా నాకెఱుంగిం
పవే ॥ తే-గీ ॥ పోయి సేవింపలేకున్నఁ బుణ్యతీర్థ । మహిమ వినుటయు న
ఖిలకల్మషహరంబు । గాన వేడెదనని నమ్మునివర్యుఁ । డాదరాయత్త
చిత్తుఁడై యతని కనియె ॥ ఉ ॥ ఓ చతురాస్యవంశ కలశోదధిపూర్ణ శ
శాంకతీర్థయా । త్రాచణశీలినై జనపదంబులు పుణ్యనదీనదంబులుం ।
జూచితి నందనందగల చోద్యములంగనుఁగొంటి నాపటీ । రాచల పశ్చి
మాచల హిమాచల పూర్వదిశాచలంబులన్ ॥ శా ॥ కేదారేశు భజిం
చితిన్ శిరమునం గీలించితిన్ హింగుళా । పాదాంభోరుహముల్ ప్ర
యాగనిలయుం బద్మాక్షు సేవించితిన్ । యాదోనాథ సుతాకళత్రు బద
రీనారాయణుఁ గంటి నీ । యాదేశంబన నేల చూచితి సమస్తాశావకాశంబు
లన్ ॥ వ ॥ అదియునుంగాక వినుము గృహస్థరత్నంబలంబమాన రవిరథతు
రంగ శృంగార చారుచామర చ్ఛటాప్రేక్షణ క్షణోద్గ్రీవ చమర సము
దయంబగు నుదయంబునం గల విశేషంబులు శేషఫణికైన లెక్కింపశక్యం



Digitized by Google

తె * యంధకరిపుకంధరావాస వాసుకివియోగ భవదుర్వ్యథా భోగ భోగినీభోగ భాగపరివేష్టిత పటీరవిటపివాటికా వేల్ల దేలాలతావలయం బగు మలయంబునంగల చలువకు విలువ యొయ్యది * యకటకట వికట కూటకోటీవిటంకశృంగాటకాఘోకమాన జరదిందుబింబగళదమృతబిందు దుర్దినార్ద్రీకృత సల్లకీపల్లవప్రభంజనపరాంజనహస్తిహస్తంబగు నస్తం బునంగల మణిప్రస్తరంబుల విశ్రాంతిం జింతించిన మేనంబులక లిప్పుడుంబోడ మెడు * స్వస్వప్రవర్ధితవర్ధిష్ణుధరణీరుహ సందోహ దప్రభా నాసమాన ఖేలద్బైలబిలవిలాసినీవాచాల తులాకోటి కలకలాహూయ మాన మానసముదాలస మరాళంబగు రజతశైలంబు నోలంబులం గా లగళు విహారప్రదేశంబులంగన్న సంసృతిక్లేశంబులు వాయు వే * సత తమదజల ప్రవణపరాయత్తైరావణ విషాణకోటీసముట్టంకిత కటకపరిస్ఫురత్కురువిందకందళ వ్రాతజాతాలాత శంకాపసర్ప దభ్రముభ్రమీవిభ్రమధురంధరంబగు మేరుధరాధరంబు శిఖరంబుల సోయగంబులుగల యంగనుంగొనుట బహుజన్మసుకృత పరిపాకంబునంగాక యేలచేకూఱు నేర్చు * నేనిట్టిమహోత్సవంబు లీశ్వరానుగ్రహంబున నల్పకాలంబునం గనుంగొంటి ననుటయు నీషదంకురిత హాసన గ్రసిష్ణు గండ యుగళుండగుచుఁ బ్రవరుండతనికిట్లనియె ॥ చ ॥ వెఱవక మీకొనర్తు నొక విన్నపమిట్టిదియెల్లఁ జూచిరా । నెఱకలుగట్టుకొన్న మఱి యేండ్లను పూండ్లను బట్టుఁబ్రాయపుం । జిఱుతతనంబు మీ మొగము చెప్పకఁ జెప్పెడు నద్దిరయ్యమా । కెఱుఁగఁ దరంబె మీమహిమ లీర యెఱుంగుడు రేమి జెప్పుదుః ॥ క ॥ అనినఁ బరదేశి గృహపతి । కనియెఁ సంశయముఁ దెలియనడుగుటదప్పా । వినవయ్య జరయురుజయును । జెనకంగా వెఱచుమమ్ము సిద్ధులమగుటః ॥ మ ॥ పరమంబైన రహస్యమానయిన దాపంజెప్పెదః భూమిని । ర్జరవంశోత్తము పాదలేపమను పేరంగల్గు దివ్యౌషధం । పురసంబీశ్వర సత్కృపంగలుగుఁదద్భూరిప్రభావంబునం । జరియింతుంబవమానమానస తిరస్కారి త్వరాహంకృతిః ॥ క ॥ దివిబిసరుహ బాంధవ హైనం । ధవసంఘుంబెంత దవ్వు దగలేకరుగుః । భువి నంతదవ్వు నేమును । తవతవలే కరుగుచుము హుటాహుటి నడలః ॥ మ ॥ అనిన న్విప్రప్రవరుండు కౌతుకభర వ్యగ్రాంతరంగుండుభ । క్తినిబద్ధాంజలి బంధుడుం

Digitized by Google

డనయి మీ దివ్యప్రభావం బెఱుం | గనినాప్రల్లదముల్ సహించి ముని
లోకగ్రామణీ సత్కృప | న్నను మీశిష్యునిఁ దీర్ఘయాత్రవలనం ధన్యా
త్ముఁగాఁ జేయవే || క || అనుటయు రసలింగము నిడు | తన వట్రువపే
పసజ్జ దంతపుభరణి | న్నినిచిన యొకపసరిది యది | యనిచెప్పకఁబూనె
దత్పదాంబుజయుగళిన్ || క || ఆమందిష్టి యతఁడరిగిన | భూమిసురుం డ
రిగెఁ దుహినభూధర శృంగ | శ్యామల కోమలకానన | హేమాఢ్య దరీ
ఝరీ నిరీక్షాపేక్షన్ || వ || అనినవిని యమ్మహీసురవరుం డట్లరిగి యెట్లు
ప్రవర్తించె నతనిపుణ్యావర్తనశ్రవణంబు మనంబునకుహర్షోత్కర్షంబు
గల్పించెఁ దరువాతి వృత్తాంతంబు కృపాయత్తంబగు చిత్తంబున నానతీ
వలయునని యడుగుటయును || .............................. *

శా || గంగా స్వచ్ఛతరంగ భంగిక యశోగాఢ చ్ఛవి చ్ఛన్న సా |
రంగాంకాంకనిరంకుశ ప్రతికళా ప్రౌఢిప్రియంభావుకా | గాంగేయా
చలచాప నూపురవచో గాంభీర్యలీలాస్పదా | బంగాళాంగకళింగభూమ
సుభటాభ్రశ్రేణి ఝంఝానిలా || క || మండలిక తపనశోభిత | కుండలి
పతి శయన కర్ణ కుండలితరసా | ఖండకవి కావ్య దిగ్వే | దండశ్రుతిదళ
న కలహ తాడిత పటహా || .............................. *

ఉత్సాహ || కుకురకాశ కురుకరూశ కోసలాంధ్ర సింధుబా | ల్హీ
కశకాంగవంగ సింహళేశ కన్యకామణి | ప్రకరపాణిఘటితరత్నపాదు
కా కలాచికా | ముకుర వీటికాకరండ ముఖ్యరాజలాంఛనా || ......... *

గద్య * ఇది శ్రీమదాంధ్రకవితాపితామహ సర్వతోము
ఖాంకపంకజాక్షపాదాంబుజాధీనమానసేందిందిరనందవరపుర
వంశోత్తంస శఠగోపతాపసప్రసాదాసాదిత చతుర్విధకవితా
మతల్లికాల్లసాని చొక్కయామాత్య పుత్ర పెద్దనార్యప్రణీతం
బైన స్వారోచిషమను సంభవంబను మహాప్రబంధంబు నందుఁ

ప్రథమాశ్వాసము.

Digitized by Google

## ౧౨.

## మనుచరిత్ర - ద్వితీయాశ్వాసము.

శ్రీఖండ శీతనగమ । ధ్యాఖండ క్షోణి మండలాఖండల వి । ద్యాఖేలన భోజసుధీ । లేఖద్రుమ కృష్ణరాయ లీలా మదనా ॥ వ ॥ అవధరింపుము జైమిని మునీంద్రునకుం బ్రజ్ఞాసాంద్రంబులగు పక్షీంద్రంబు లవ్వలికథ నిట్లని చెప్పందొడంగె ॥ చ ॥ అటఁ జని కాంచె భూమిసురుఁ డంబరచుంబి శిరస్సరిజ్ఝరీ । పటలముహుర్ముహుర్లుఠద భంగ తరంగ మృదంగనిస్వన । స్ఫుటనట నానురూప పరిఫుల్ల కలాప కలాపిజాలముం । గటకచరత్కరేణు కరకంపిత సాలము శీతశైలముఁ ॥ వ ॥ కాంచి యంతరంగంబునం దరంగితంబగు హర్షోత్కర్షంబున ॥ క ॥ నర నారాయణ చరణాం । బురుహద్వయ భద్రచిహ్న ముద్రిత బదరీ । తరుషండ మండలాంతర । సరణిం ధరణీసురుండు చనఁ జన నెదుటన్ ॥ క ॥ ఉల్లల దలకా జలకణ । పల్లవితకదంబముకుళ పరిమళలహరీ । హల్లోహల మదబంభర । మల్లధ్వన్యుల్లాసఁగ విసరె మరుదంకురముల్ ॥ సీ ॥ తుండముల్ సాఁచి యందుగుచిగుళ్లకు నిక్క కరులదంతచ్ఛాయ గడలుకొనఁగ । సెలవులవనదంశ మలుముఁగ నెఱవెట్టి కోల్పులుల్ పొదరిండ్ల గురక లిడఁగ । సెలయేటి యిసుక లంకల వరాహంబులు మొత్తంబులై త్రవ్వి ముస్తలెత్త । నడ్డంపు నిడుపునా బడ్డలగటిమన్ను బిల్లుడొంకలనుండి క్రేళ్లువాఁటఁ । బ్రబలభల్లూక నఖభల్ల భయదమధన । శిథిల మధుకోశ విసర విశీర్ణ మక్షి । కాంతరాంతర దంతురితాతపమునఁ । బుడమి తిలతండులన్యాయమున వెలుంగ ॥ క ॥ పరికింపుచు నెందంబునఁ । బురికొను కౌతుకము తోడ భూమీసురుఁడు । గ్గిరికటక తటనిరంతర । తరుగహన గుహావిహార తత్పరమతియై ॥ సీ ॥ నిడుదపెన్నెరిగుంపు జడగట్టసగరు ముమ్మనుమండు దపముగైకొనినచోటు । జరఠకచ్ఛపకులేశ్వరు వెన్ను గానరా జగతికి మిన్నేరు డిగినచోటు । పుచ్చటికతనంబుపోఁ బెట్టి గిరికన్య పతిఁ గోల్వ నాయాస పడిన

Digitized by Google

చోటు। వలరాచ రాచవాడలి కాఁపు కనువెచ్చఁ గరఁగిన యలకనికరపు
చోటు। తవిసి యిల్లాండ్ర చెలువంబుఁ దలఁచితలఁచి। మున్ను ముచ్చి
చ్చను విరాళిఁ గొన్నచోటు। కనవపులు వేల్పుబడవాలుఁ గన్నచోటు।
హర్షమునఁ జూచి ప్రవరాఖ్యుఁ డాత్మలోన॥ చ॥ విలయ కృశాను కీల
ముల వేఁడిమిబోఁడిమిమాలి వ్రేల్మిడిం। గలసినభూతధాత్రి మఱి క్ర
మ్మఱ నూపయినిల్చి యోషధుల్। మొలవఁగఁ జేయు నట్టి నయముం బ్ర
తికల్పము నెట్లుగాంచునీ। చలిమలవల్లనుల్లసిలు చల్లదనంబును మానకుం
డినన్॥ సీ॥ పసపునిగ్గులుమీరు పాపజన్నిదమొప్పఁ బ్రమథాధిపతి యిం
టి పట్టెఱింగె। శచికీఁ తఁగఁ జపుచుఁ జదలేటసురరాజు జలకేళి సవరించు
చెలువెఱింగె। నదనుతోఁ జేపి చన్నవసి యోషధులమ న్మెదవు కొండల
కెల్లఁ బిడుక నెఱిఁగె। వేల్పుటింతులలోన విఱ్ఱవీఁగుచు మేన నవరత్న ర
చనల రవణ మెఱిఁగెఁ। బరిపరివిధంపు జన్నంపు పరికరంపు। సొంపుసం
పద నిఖిల నిలింపసభయు। నప్పటప్పటికిని జిహ్వ తుప్పుడుల్ల। నా మెతలె
ఱింగె నీతుషారాద్రికతన॥ మ॥ దళనే బ్రహ్మకునైన నీనగమహత్వం
బెన్న నేనేరమెఘం। గల చోద్యంబులు రేపుగన్గొనియెదం గాకేమి నేఁడేగె
ద। న్నలినీబాంధవభానుతప్త రవికాంతస్యందినీహారకం। దళచూత్కా
రపరంపరల్పయిపయి న్మధ్యాహ్నముం దెల్పెడిన్॥ తే-గీ॥ అనుచుఁ గ్రు
మ్మరువేళ నీహారవారి। బెరసితత్పాదలేపంబు గరఁగిపోయెఁ। గరఁగిపో
వుట యెఱుఁగఁడద్ధరణిసురుఁడు। దైవకృతమున కిల నసాధ్యంబుగలదె॥
మ॥ అతఁడట్లౌషధహీనుఁడై నిజపురీ యాత్రామిళత్కౌతుకో। ద్ధతిఁ
బోవ న్నపదిస్ఫుటార్తి చరణద్వంద్వంబు రాకుండినన్। మఱిఁ జింతింపుచు
నవ్విధం బెఱిఁగి హానన్నిట్లు దైవంబ తె। చ్చితె యీఘోరవనప్రదేశము
నకున్ సిద్ధోపదేశంబునన్॥ క॥ ఎక్కడి యరుణాస్పదపుర। మెక్కడి
తుహినాద్రి క్రొవ్వి యేరాఁదగునే। యక్కట మును చనుదెంచిన। ది
క్కిది యని యెఱుఁగ వెడలు తెరగెయ్యదియో॥ మ॥ అకలంకౌషధ స
త్వముం దెలియ మాయాద్వారకావంతికా। సికురుక్షేత్ర గయాప్ర
యాగములు నే సేవింపకుద్దండగం। డక వేదండ వరాహవాహ రిపు ఖడ్గ
వ్యాఘ్రమి మ్మంచుకొం। డకు రాఁజెల్లునె బుద్ధిజాడ్యజనితో న్మాదము ల్గ
దా శ్రోత్రియుల్॥ సీ॥ నను నిముషంబు గానకయున్న నూరెల్ల నరయు

Digitized by Google

మజ్జనమునఁ డెంతడలునెక్కొ । యెపుడు సంధ్యలయందు నిలువెల్లనీక నె న్నో మెదుతల్లి యెంతొరలునెక్కొ । యనుకూలవతినాదు మనసులోవ ర్తించు కులకాంతమది నెంతగుందునెక్కొ । గెడతోడనీడలై క్రీడించు సచ్ఛాత్రులింతకునెంత చింతింతురొక్కొ । యతిథిసంతర్పణంబు లేమ య్యెనొక్కొ । యగ్నులేమయ్యెనొక్కొ నిత్యంబులైన । కృత్యములఁబా పిదైవంబు కినుకనిట్లు । పొరవైచితె మిన్నుల్లు పడ్డచోట ॥ క ॥ నను నిల్లు సేరునుపాయం । బొనరింపఁగఁజాలుసుకృతి యొకఁడొదవఁడొకో । య నుచుం జింతాసాగర । మునమునిఁగి భయంబుగదుఱఁ బోవుచు నెమటన్ ॥ సీ ॥ కులిశధారాహతిఁ బొలుపునఁబైనుండి యుడుగు మోవఁగ జేగురైన తటులఁ । గనుపట్టులోనగంగానిర్ఝరమువార జెలువయానయ్యేటి కెలఁ కులందు । నినుకవెట్టిన నేల నేచియరాకఁశులఁ జొరనీకదట్టమైయిరులుగ వయు । క్రముకపున్నాగనారంగరంభానారికేరాదివిటపికాంతారవీధి । గెరలుపికశారికాకీరకేకిభృంగ । సారసధ్వనిఁదనలొనిచంద్రకాంత । ద రులఁ బ్రతిశబ్దమీన గంధర్వయక్ష । గానఘూర్ణితమగు నెక్కొకోనఁగని యె ॥ క ॥ కనుఁగొనియది మునియాశ్రమ । మనుతహతహప్రేడము యు చటికరిగిననాకుం । గననగు నెక తెఱకువయని । వనమునఁగల దిగులు గొంతమట్టుపడంగన్ ॥ చ ॥ నికటమహీధరాగ్రతట నిర్గతనిర్ఝరధారబా సిలొ । యకుఁదలక్రిందుగామలకలైదిగు కాలువ వెంటఁబూచుమ । ల్లిక లవలంబనంబుగ నళిప్రకరధ్వనిచిమ్మిరేఁగలో । నికిమణిపట్టభంగ సరణి న్ధరణీసురుఁడేగిచెంగటన్ ॥ శా ॥ తావుల్ ట్రీవలఁజల్లుచెంగలువ కేదారంబు తీరంబునన్ । మావుల్ గ్రోవులునల్లిబెల్లిఁగొను కాంతారంబునందైంద వ । గ్రావాకల్పితకాయమానజటిల ద్రాఘుగుళుచ్ఛంబులం । బూవుం దీవెలనెప్పు నెక్కభవనంబున్ గారుడోత్కీర్ణముల్ ॥ క ॥ కాంచితదీ యవిచిత్రో । దంచితసౌభాగ్యగరిమ కచ్చెరుపడియ । క్కాంచనగర్భా స్వయమణి । యించుకదటియంగ నచటికేగెదు వేళన్ ॥ క ॥ మృగమద సౌరభవిభవ । ద్విగుణితఘనసారసాంద్రవీటీగంధ । స్థగితేతర పరిమళ మై । మగువపొలుపుఁదెలుపునెక్క మారుతమొలసెన్ ॥ మ ॥ అతఁడా వాతపరంపరాపరిమళవ్యాపారలీలంజనా । న్వితమిచ్చోటని చేరఁబోయి కనియె న్వివ్యల్లతా విగ్రహన్ । శతపత్రేక్షణఁ జంచరీక చికురం జం

Digitized by Google

ద్రాస్యచక్రస్తని । న్నతనాభిన్నవలా నెకానెకవరు న్నారీశిరోరత్న
మున్ ॥ తే-గీ ॥ అపలమణిమయ నిజమందిరాంగణస్థ । తరుణసహకార
మూలవితర్దిమీద । శీతలానిలమొలయ నాసీనయైన । యన్నిలింపాబ్జము
ఖియునయ్యవసరమున ॥ సీ॥ తతనితంబాభోగ ధవళాంశుకములోనియం
గదట్టపుకావిరంగువలన । శశికాంతమణిపీఠిజాజువాఱఁగఁగాయ లుత్తుం
గకుచపాళినత్తమిల్లఁ । దరుణాంగుళీధూతతంత్రీస్వనంబుతో జిలిబిలిపా
టముద్దులునటింప । నాలాపగతిజొక్కియరమోడ్పుకనుదోయి రతిపార
వశ్యవిభ్రమముఁదెలుపఁ । బ్రౌఢిఁబలికించు గీతప్రబంధములకుఁ । గ
మ్రకరపంకరుహరత్నకటకఝుణఝు । ణధ్వనిస్ఫూర్తి తాళమానములు
గొలుప । నింపుదళుకొత్త వీణవాయింపుచుండె॥ ఉ ॥ అబ్బురపాటుతోడ
నయనాంబుజము ల్వికసింపఁగాంతిపె । ల్లుబ్బికనీనికల్వికసితోత్పలపంక్తు
లగ్రుస్మరింపఁగా । గుబ్బమెఱుంగుచన్గవగగుర్పొడవన్మదిలోనికోరికల్ ।
గుబ్బటిలంగఁజూచె నలకూబరసన్నిభు నద్ధరామరున్ ॥ ఉ ॥ చూచి ఝు
ణంఝుణత్కటక సూచితవేగపదారవిందయై । లేచికుచంబులుందుఱుము
లేనడుమల్లలనాడనయ్యెడం । బూచినయొక్కపోఁక నునుబోదియఁజేరివి
లోకనప్రభా । వీచికలందదీయపదవీ కలశాంబుధివెల్లిఁగొల్పుచున్॥ మ॥
మునుమున్నుబ్బెడుకొంకు లౌల్యముసిడ న్మోదంబువిస్తీర్ణతం । జొనుపం
గోర్కులుగ్రేళ్లుద్రిప్ప మదిమెచ్చుల్ రెప్పలల్లార్పన । త్యనుషంగస్థితిటి
చ్చపాటాసఁగ నెయ్యారంబునం జత్రికల్ । దనుకంజూచె లతాంగి
భూసురుప్రఫుల్లన్నేత్రపద్మంబులన్ ॥ క ॥ పంకజముఖికప్పుడునై । నం
కురితములయ్యెఁబులకలావిష్కృతమీ । నాంకానలసూచకధూ । మాంకు
రములువోలె మఱియునతనిం జూడన్ ॥ ఉ ॥ తొంగలిరెప్పలం దొలఁగఁ
ద్రోయుచుఁ బైపయివిస్తరిల్లుక । న్నుంగవయాక్రమించుకొను నోము
ఖచంద్రునటంచుఁబోవనీ । కంగజుఁడానవెట్టి కదియన్గుటివ్రాసె నసం
గజారిసా । రంగమదంబు లేచెమట గ్రమ్మి లలాటముడిగ్గి చెక్కులన్ ॥
మ ॥ అనిమేషత్వముమాన్చె బిత్తరపుచూప స్వేదతావృత్తిమా । న్పెనన
స్వేదసమృద్ధిబోధకళమాన్పె న్మోహవిభ్రాంతితో । డనెగీర్వాణవ
ధూటికిన్ భ్రమరకీట న్యాయమొప్పన్మను । ష్యునిభావించుట మానుష
త్వముమెయింజూపట్టెనానత్తఱిన్ ॥ వ ॥ ఇట్లుతనిరూపురేఖా విలాసంబు

Digitized by Google

లకుం జొక్కి యక్కమలపత్త్రేక్షణ యాత్మగతంబున ॥ ఉ ॥ ఎక్కడివాఁ
డొ యక్షతనయేందు జయంతవసంతకంతులం । జక్కదనంబునం గెలువఁ
జాలెడువాఁడు మహీసురాన్వయం । బెక్కడ యీతనూవిభవ మెక్కడ
యేలనిబంటుగా మరుఁ । డక్కఁగొనంగరాదె యకటా యనుపేఁడుపరిగ్ర
హించినన్ ॥ సీ ॥ వదనప్రభూత లావణ్యాంబుసంభూత కమలంబులన
వీనికన్నులమరె । నిక్కి వీనులతోడ నెక్కసక్కెములాడు కరణినున్నవి
వీనిఘనభుజములు । సంకల్పసంభవాస్థానపీఠికవోలె వెడదయైకనుపట్టు
వీనియురము । ప్రతిఘటించు చిగుళ్లపయి నెఱ్ఱవాఱిన రీతినున్నవి వీనిమృ
దుపదములు । నేరెటేటియసల్దెచ్చి నీరజాప్తు । సానఁబట్టిన రాపొడి చల్లి
మెదపి । పసనుసుధనిడి చేసెనో పద్మభవుఁడు । వీనిగాకున్నఁ గలదె
యీమేనికాంతి ॥ క ॥ సురగరుడోరగనరఖే । చరకిన్నరసిద్ధసాధ్య చార
ణవిద్యా । ధరగంధర్వకుమారుల । నిరతము గనుఁగొనమె పోలనేర్తురె
వీరిన్ ॥ మ ॥ అని చింతింపుచు మీనకేతనధనుర్జ్యాముక్త నారాచము । ర్ధిన
సమ్మూర్ఛిత మానసాంబురుహయై దీపించు పెందత్తరం । బునఁ బేశెత్తి
న లజ్జనంఘ్రికటకంబుల్ మ్రోయ నడ్డంబుని । ల్చిననయ్యచ్చరఁ జూచి చే
రఁజని పల్కెన్వాఁడు విభ్రాంతుఁడై ॥ ఉ ॥ ఎవ్వతవీవు భీతహరిణేక్షణ
యొంటిఁ జరించెదోటలే । కివ్వనభూమిభూసురుఁడ నేఁ బ్రవరాఖ్యుఁడఁ
ద్రోవదప్పితిం । గ్రొవ్వుననిన్నగాగ్రమునకుం జనుదెంచి పురంబు జేర
నిం । కెవ్విధిఁ గాంతుఁ జెప్పఁగదవే తెరువేది శుభంబు నీకగున్ ॥ క ॥ అని
తనకథ నెఱిఁగించినఁ । దనకనుఁగవ మెఱుఁగులుబ్బఁ దాటంకములం । జను
గవయుఁ గొనువడఁకఁగ । వనిత సెలవిఁ బాఱనవ్వి వానికిననియెన్ ॥ ఉ ॥
ఇంతలుకన్నులుండఁ దెరువెవ్వరి వేడెదు భూసురేంద్ర యే । కాంతమునం
దునున్న జవరాండ్ర నెపంబిడి పల్కరించులా । గింతియెకాక నీవెఱుఁ
గవే మునువచ్చినత్రోవ చొప్పనీ । కింతభయంబు లేకడుగ నెల్లిదమైతిమి
మాటలేటికిన్ ॥ వ ॥ అని నర్మగర్భంబుగాఁ బలికి క్రమ్మఱ నమ్మగువ య
మ్మహీసురవరునకిట్లనియె ॥ సీ ॥ చిన్నివెన్నెలకందు వెన్నుఁదన్ని సుధాబ్ధి
బొడమిన చెలువతో బుట్టువు మాకు । రహిబుట్టజంత్రగాత్రముల తొలఁకరఁ
గించు విమలగాంధర్వంబు విద్యమాకు । ననవిల్తుశాస్త్రంబు మినుకులావ
ర్తించు పని వెన్నతోఁ బెట్టినది మాకు । హయమేధరాజసూయము లనఁ

ఏర్పడ్డ పవనతంత్రంబు లుంకువలు మాకుఁ। గనక నగసీమఁ గల్ప వృ
క్షములనీడ। పచ్చ రాచట్టు గమిరచ్చ పట్టుమాకుఁ। పద్మసంభవ వై
కుంఠ భర్గసభలు। సాముగరడీలు మాకు గోత్రామరేంద్ర॥ క॥ పేరు
వరూధిని విప్ర। కుమార ఘృతాచీతిలోత్తమాహరిణీహే। మారంభా
శశిరేఖలు। దార గుణాఢ్యలు మదీయలగు ప్రాణ సఖుల్॥ మ॥ బహు
రత్నద్యుతి మేదురోదరదరీ భాగంబులం బొల్చుని। మ్మిహీ కాహర్మ్య
మునం జరింతు మెపుడుం బ్రేమన్నభో వాహినీ। లహరీ శీతల గంధవా
హ పరిఖేలన్మంజరీ సౌరభ। గ్రహణేందిందిర తుందిలంబులివి మత్కాం
తార సంతానముల్॥ క॥ భూసుర కైతవ కుసుమశ। రాసన మాయింటి
విందవైతివి గైకొ। మ్మా సముదంచన్మణి భవ। నాసీనత సేదఁ దేటి
యాతిథ్యంబుల్॥ తే-గీ॥ కుందనమువంటి మేను మధ్యందినాత। పోష్ణ
హతిఁగందె వడదాఁకె నెప్పు లాలుకు। వదన మస్మద్గృహంబుఁ బావన
ముఁజేసి। బడలికలు వాసి చనుమన్న బ్రాహ్మణుండు॥ ఉ॥ అండజయా
న నీమొసఁగు నట్టిసపర్యలు మాకువచ్చె నిం। దుండఁగరాదు పోవలయు
నూరికి నింటికి నిప్పుడేను రా। కుండ నొకండు వచ్చి మఱియొండు నె భ
క్తియొచాలు సత్క్రియా। కాండముఁ దీర్ప వేగఁ జనఁగావలయుఁ గరు
ణింపు నాపయిన్॥ ఉ॥ పనిక నిల్లు సేరుటకు నెద్ది యుపాయము మీమ
హత్త్వము। ల్మానినిదివ్యముల్మదిఁ దలంచిన నెందును మీకసాధ్యము। ల్గా
నముగానఁ దల్లి ప్రజలన్ననుఁ గూర్పుమటన్న లేతన। వ్వానన సీమఁ
దోఁప ధవళాయతలోచన వానికిట్లనెన్॥ ఉ॥ ఎక్కడియూరు కాల్నిలు
వ కింటికిఁ బోయెదనంచు బల్కెదీ। వక్కట మీకుటీర నిలయంబులకు
న్సరిరాకపోయెనే। యిక్కడి రత్నకందరము లిక్కడి నందన చందనో
త్కరం। బిక్కడిగాంగ సైకతము లిక్కడియీ లవలీనికుంజముల్॥ ఉ॥
చిక్కముఁదాఁచనేల ధరణీసురనందన యింక నీపయిం। జిక్కె మనంబు
నాకు ననుఁ జిత్తజుబారికి నప్పగించెదో। చొక్కి మరంద మద్యముల చూ
అలఁ బాటలు వాడు తేంట్ల సొం। పెక్కినయట్టి పూవుపొదరిండ్లను గాఁ
గిట గారవించెదో॥ క॥ అనుటయుఁ బ్రవరుండిట్లను। వనజేక్షణ యి
ట్లు వలుక వరుసయె ప్రతులై। దినములు గడిపెడు విప్రులఁ। జను నే



Digitized by Google

కామింప మది విచారము లేదే ॥ ఉ ॥ వేలిమియున్ సురార్చనయు విప్ర
సపర్యయుఁ జిక్కెఁ భుక్తికి । న్వేళ యతిక్రమించె జననీ జనకుల్గడు వృ
ద్ధులాకటన్ । సోలుచుఁ జింతతో నెదురు సూచుచునుండుదు రాహితా
గ్ని వే । దూలు సమస్త ధర్మములు తొయ్యలి నే డిలుచేరకుండినన్ ॥ ఉ ॥
నావుడు విన్నఁబాటు వదనంబున నించుక దోఁపఁబల్కె నో । భావజ
రూపయిట్టి యెల ప్రాయము వైదికకర్మ నిష్ఠలం । బోవఁగ నింక భోగము
లఁ బొందుట యెన్నఁడు యజ్ఞకోటులం । బావనులౌటకున్ ఫలము మా
కవుఁగిళ్ల సుఖింప నేకదా ॥ సీ ॥ సద్యోవినిర్భిన్న సారంగనాభికా హృత
వైపిసాళించు మృగమదంబు । కసటువో జేరెండఁగరఁగికఱ్ఱలనంటి గమ
గమ వలచు చొక్కపు జవాది । పొరలెత్తి ఘనసార తరువులఁ దనుదాన
దొరఁగిన పచ్చకప్పురపు సిరము । గొజ్జంగిపూపొద ల్గురియంగఁ బటి
కంపు దోనల నిండినయట్టి తుహినజలము । వివిధ కుసుమ కదంబంబు దివి
జతరుజ । మృదుల పనస ఫలాస వామేయరత్న । భూషణంబులు గలవిం
చు భోగపరుఁడ । వైరమింపుము ననుగూడి యనుదినంబు ॥ క ॥ అంధున
కుఁ గౌముదియె వెన్నెల । గంధర్వాంగనల పొందు గాదని సంసా । రాంధ
మున బడియెదకట ది । వాంధము వెలుఁగుఁగని గొంది నడఁగిన భంగిన్ ॥
ఉ ॥ ఎన్ని భవంబులం గలుగు నిక్షుశరాసన సాయకవ్యథా । ఖిన్నత
వాడి వత్తులయి కేలఁ గపోలములూది చూపుల । న్విన్నదనంబు దోఁపఁ
గను వేమరునుం బయిగాలి సోఁకిన । న్వెన్నవలెం గరంగు నలివేణులఁ
గౌఁగిటఁజేర్చు భాగ్యముల్ ॥ క ॥ కుశలత యే వ్రతముల నగు । నశనా
యాసమున నింద్రియ నిరోధమునం । గృశుఁడవయి యాత్మ నలఁచుట ।
సశరీర స్వర్గసుఖము సమకొనియుండన్ ॥ తే.గీ ॥ అనినఁ బ్రవరుండు
నీవన్న యర్థమెల్ల । నిజము కాముకుఁడయిన వానికిన కామఁ । డిదిగ
ణించునె జలజాక్షి యెరిగితేని । నగర మార్గంబు జూపి పుణ్యమునఁ
బొమ్ము ॥ క ॥ బ్రాహ్మణుఁ డింద్రియ వశగతి । జిహ్మాచరణైక నిపుణ
చిత్తజనిశితా । జిహ్మగముల పాలై చెడు । బ్రహ్మానందాది రాజ్యపదవీ
చ్యుతుఁడై ॥ వ ॥ అని నత్తెఱవ గఱకటిపలుకులకులికి గటిగటింగఱవఁగ
ఱకటెం జెఱకువిలుకాఁడు వఱగిఁచు విరిదమ్మిగొరకలు నెఱకలు చుఱు

Digitized by Google

కుచకుట్కలసంగాడినఁ గడుం గెరలి పరిణతవివిధవిబుధతరుజనిత మధుర
మధురసంబాను మదంబున నదటునం జిదిమిన నెఱుంగక మదన హరు
నయినఁ బవరునం గదియ గమకించు దిమురునం గొమిరె ప్రాయంపుమ
దంబునను * ననన్యకన్యా సామాన్య లావణ్యరేఖా మదంబునను నెం
టిపాటునం గంటికింప్రియుండై తంగేటిజుంటిచందంబునం గొంటుత
నంబెఱుంగక కుఱంగటనున్న యమ్మహీసుర వరకుమారు తారుణ్యమా
ర్ధ్యంబులం జేసి తన వైదగ్ధ్యంబు మెఱయం * గలిగెనని పల్లవించు
నుల్లంబు నుల్లాసంబునం గదురు మదంబున నోసరించక చంచల దృ
గంచలప్రభ లతని ముఖాంబుజంబునం బొలయ వలయ మణిగణ చ్ఛా
యాకలాపంబు లుప్పరంబెగయఁ గొప్పుఁ జక్కం జెక్కుచు జక్కవగిబ్బ
లంబోని తన గబ్బిగుబ్బలం జొబ్బిల్లు కుంకుమరసంబునం బంకిలంబ
గు * హారముక్తాతారకంబుల నఖ కొరకంబులం గీరి తీరువడం జేయుచు
బఱిత వనకుసుమ కేసరంబులు రాల్చు నెపంబునం బయ్యెదవిదిల్చి చక్క
సవరింపుచు నంతంతంబొలయు చెలులం దలచూపకయుండఁ దత్తరంబు
నం జేసి బొమముడిపాటుతో మగుడిమగుడిచూచుచుఁ జిడిముడిపాటు
చూపుల నంకురించు జంకెనలవారింపుచుం జేరి యిట్లనియె || శా || ఎం
దే డెందము గందళించు రహిచే నేకాగ్రత న్నిర్వృతిం | జెందుం గుంభ
గత ప్రదీపకళికా శ్రీ నోఁప నెందెందుఁ బో | కెందే నింద్రియముల్
సుఖంబుగను నాయింపే పరబ్రహ్మమా | నందో బ్రహ్మయటన్న ప్రా
చమువు నంతర్బుద్ధి నూహింపుమా || తే-గీ || అనుచుఁ దన్నెడఁబఱచు
న య్యమరకాంత | తత్తరముఁ జూచి యాత్మనతండు దనకు | సిగ్గువెగ
టును బొడమ నిస్పృహతఁ దెల్పు | నెక్క చిరునవ్వు నవ్వి య య్యు
విద కనియె || శా || ఈ పాండిత్యము నీకుఁ దక్క మఱి యెందే కంటిమే
కామశా | స్త్రోపాధ్యాయివనా వచించెదవు మేలో హాత్రయీధ
ర్మముల్ | పాపంబుల్ రతిపుణ్యమంచు నిక నేలా తర్కముల్ మోక్షు
ల | క్ష్మీ పథ్యాగమ సూత్రపంక్తికి వివో మీ సంప్రదాయార్థముల్ ||
ము || తరుణీ తేపును మాపు హవ్యములచేతం దృప్తుఁడౌ వహ్నిస | తక్క
రుణాదృష్టినె సంగు సౌఖ్యము లెఱుంగం శక్యమే నీకు నా | కరణుల్

Digitized by Google

దర్భలు నగ్నులుం బ్రియములై నట్లన్యముల్ గావొడల్ । దిరమే చెప్ప
కు మిట్టి తుచ్ఛసుఖముల్ మీసాలపై తేనియల్ ॥ చ ॥ అనుటయు మా
టలేక హృదయాబ్జము ఝల్లన మోము వెల్లనై । కనలుచు నీరు జేరు తె
లిగన్నుల నాతనిఁ బుల్కుపుల్కునం । గనుఁగొని మాటలం బొదవు గద్గ
దికం దలయూఁచి యక్కటా । వనిత దనంతఁ దా వలచి వచ్చినఁ జుల్క
నగాదె యేరికిన్ ॥ మ ॥ వెతలం బెట్టకుమింక నన్ననుచు నీవీబంధ మూ
డన్ రయో । ద్ధతినూర్పుల్ నిగుడన్ వడిన్ విరులు చిందం గొప్పువీడం
దనూ । లత దోఁట్తోఁ బులకింపఁగా నను నయాలాపాతి దీనాస్యయై । రతి
సంరంభము మీర నిర్జర వధూరత్నంబు పై పాటునన్ ॥ శా ॥ ప్రాం
చద్భూషణ బాహుమూల రుచితోఁ బాలిండ్లు పొంగారఁ బై । యంచుల్
మోవఁగఁ గౌఁగిలించి యధరం బాశింప హా శ్రీహరీ । యంచున్ బ్రా
హ్మణుఁ డోర మోమిడి తదీయాంసద్వయం బంటిపో । వ్రంచుం ద్రోచె
గలంచునే సతుల మాయల్ ధీరచిత్తంబులన్ ॥ క ॥ త్రోపుబడి నిలచి ఘన
ల । జ్జా పరవశయగుచుఁ గొప్పు సవరించి యొడ । ల్దీపింప నతనిఁ జూచుచు
ఱఁ । గోపమునం జూచి గ్రుటుకొనుచుం బలికెన్ ॥ ఉ ॥ పాటున కింతు
లోర్తురె కృపారహితాత్మక నీవు ద్రోయని । చోఁట భవన్నఖాంకుర
ము సోఁకెఁ గనుంగొనుమంచుఁ జూపి య । ప్పాటలగంధి వేదన నెపం
బిడి యేడ్చెఁ గలస్వనంబుతో । మీటిన విచ్చు గుబ్బచను మిట్టల నశ్రులు
చిందు వందుగన్ ॥ క ॥ ఈవిధమున నతికరుణము । గావనరుహనేత్రి గ
న్నుఁగవ ధవళరుచుల్ । గావిఁగొన నేడ్చి వేండియు । నావిప్రకుమారు
జూచి యలమటఁ బలికెన్ ॥ ఉ ॥ చేసితి జన్నముల్దపముఁ జేసితి నంటి ద
యావిహీనతం । జేసిన పుణ్యముల్ఫలముఁ జెందునె పుణ్యము లెన్నియేని
యుం । జేసిన వానిసద్గతియ చేకుఱు భూతదయార్ద్రబుద్ధి నో । భూ
సురవర్య యింత దలపోయవు నీచదు వేల జెప్పుమా ॥ సీ ॥ వెలిబెట్టిరే బాడ
బులు పరాశరుఁ బట్టి దాశకన్యాకేళి తప్పుజేసి । కులములో వన్నె తక్కు
వయయ్యెనే గాధిపట్టికి మేనక చుట్టఱికము । ననువు కాఁడయి వేల్పు నా
గవాసముఁ గూడి మహిమ గోల్పడియెనే మాందకర్ణి । స్వారాజ్యమే
లంగ నీరైరె సురలహల్యా జారుఁడైన జంభాసురారి । వారికంటెను నీ

మహత్త్వంబు ఘనమె । పవనపర్ణాంబుభక్షులైన వసియించుప । కచ్ఛడా
ల్గట్టుకొను మునిముచ్చు లెల్ల । దావరస నేత్రులిండ్ల బంటులు గారె॥
తే-గీ॥ అనిన నేమియు ననక నవ్వనజగంధి । మేని జవ్వాజి పసగదం బిం
చు నెడలు । గడిగికొని వార్చి ప్రవరుండు గార్హపత్య । వహ్నినిట్లని
పొగడె భావమునఁ దలఁచి ॥ మ॥ దివిషద్వర్గము నీముఖంబున నె తృప్తిం
గాంచు నిన్నీశుఁగా । స్తవముల్సేయు శ్రుతుల్సుహుస్త జగదంతర్యామివి
న్నీవయూ । హావనీయంబును దక్షిణాగ్నియును నీయందుద్భవించుం గ్ర
తూ । త్సవసంధాయక నన్నుఁ గావఁగదవే స్వాహావధూ వల్లభా ॥ ఉ॥
దాన జపాగ్ని హోత్ర పరతంత్రుఁడ నేని భవత్పదాంబుజ । ధ్యాన
రతుండ నేనిఁ బరదార ధనాదులఁ గోర నేని స । న్మానములోడ నన్ను సద
నంబున నిల్పు మినుండు పశ్చిమాం । భోనిధి లోన గ్రుంకకయ మున్న
రయంబున హవ్యవాహనా ॥ వ॥ అనిస్తుతియించిన నగ్ని దేవుం డస్మ
హీదేవు దేహంబునసన్నిహితుం డగుటయునమ్మహాభాగుండుగండుమీఱి
పొడవుకొండ నఖండ సంధ్యారాగ ప్రభామండలాంతర్గతుండగు పుండ
రీక వనబంధుండునుం బోలె సంతప్త కనక ద్రవ ధారా గౌరవంబగు త
నుచ్ఛాయాపూరంబున దక్కాన వెలిగింపుచు * నిజగమన నిరోధినియ
గు నవ్వరూధిని హృదయ కంజంబున రంజిల్లున మందానురాగ రస మ
కరందంబు నందందం బొంగం జేయుచుఁ బావక ప్రసాదలబ్ధంబగు పవన
జవంబున నిజ మందిరంబున కరిగి నిత్య కృత్య సత్కర్మ కలాపంబులు ని
ర్వర్తించెనని మార్కండేయుండు క్రోష్టికిం జెప్పెనని చెప్పిన ॥ ......*

క॥ జైమిని యాదివ్య ఖగ । గ్రామణులం గాంచి వేడ్క గడలుకొ
నంగా । నామీదవరూధినివిధ । మేమయ్యె నెఱుంగఁ జెప్ప రే నాకనుడున్ ॥

శా॥ నిస్తంద్ర ప్రతిభా సుధీనుత దిశో న్మీలద్యశః శ్రీవధూ । హ
స్తాగ్రామల కాయమాన మహనీయాంభోజ గర్భాండ సై । న్యస్తోన్మో
ద్ధ రజో వ్రజస్థగిత కృష్ణా గౌతమీ మధ్య భూ । వ్యస్తోత్కలరాట్పు
రీ హరణ లీలావార్య శౌర్యోదయా ॥ క॥ బిసరుహ నయనా నవవిధ ।
కుసుమాయుధ యవధికుధర కూటాంచలభూ । విస్ఫుమర తేజశ్చంపక ।
భూసలదసత్కీర్తిమలిన పరిపంథి నృపా॥ ......... *

కవిరాజ విరాజితము ॥ నల నృగు రంతి భగీరథ భారతనందన కల్ప
యనల్పయశ । శ్చులు కితలోక విలోక వధూ జన సూనశరాసన మాన
ఖనీ । ప్రళయ ఘనాఘన ఘోషజయానకభాంకృతి భీమచ పేటలుర ।
తకలబరగీకటక క్షితిరక్షక కన్నడ రాజ్య రమారమణా॥ ............... *

గద్య * ఇది శ్రీమదాంధ్రకవితాపితామహ సర్వతోము
ఖాంకపంకజాక్షపాదాంబుజాధీనమానసేందిందిరనందవరపుర
వంశోత్తంస శఠగోపతాపసప్రసాదాసాదిత చతుర్విధకవితా
మతల్లికాల్లసాని చొక్కయామాత్య పుత్ర పెద్దనార్యప్రణీతం
బైన స్వారోచిషమను సంభవంబను మహాప్రబంధంబు నందుఁ

ద్వితీయాశ్వాసము.

Digitized by Google

## మనుచరిత్ర - తృతీయాశ్వాసము.

శ్రీవేంకటేశ పదప। ద్మావేశిత సదయ హృదయ హర నిటల న
ట। త్పావక పరిభావి మహః। ప్రావృత నిఖిలాశ కృష్ణరాయ మహీ
శా॥ వ॥ అవధరింపు మమ్మహాత్మునకుఁ బక్షులిట్లనియె॥ శా॥ ఆభూదేవ
కుమారుఁ డేగినఁ దదీయానూన రమ్యాకృతిం। దాభావంబున నిల్పి యం
గభవ కోదండోగ్ర మార్వీరవ। క్షోభాకంపిత ధైర్యయై యలఁత న
చ్చోనిల్వ కచ్చెల్వ త। ద్భూభృన్మేఖల వెంటఁ గానలఁబడెన్ దుఃఖాబ్ధి
నిర్మగ్నయై॥ క॥ తిరుగుచు ధరణీసురవరుఁ। డరిగిన చొప్పరసి యరసి
యటుగానకయా। హరిణాంకముఖి సఖీజన। పరివృతయయి మగుడివ
చ్చి భావములోనన్॥ ఉ॥ అక్కట వాఁడు నాతగుల మారడిచేసి ద
యావిహీనుఁడై। చిక్కఁ ద్రోచి పోయెఁ దరిఁ జేరఁగరాని వియోగ
సాగరం। బెక్కడ నీఁదుదాన నిఁక నీకొర నోములు నోచినట్టినే। నె
క్కడ వాని కౌఁగిలది యెక్కడ హా విధియేమి సేయుదున్॥ ఉ॥ కమ్మ
నికుందనంబు కసుగందని మేనెల దేఁటి దాటులన్। బమ్మెరవోవఁదోలు
తెగబారెడు వెంట్రుక లిందుబింబముం। గిమ్మన నీదు మోము గిరి క్రే
పులు మూపులు గౌనుగానరా। దమ్మక చెల్ల వాని వికచాంబకముల్ శ
తపత్ర జైత్రముల్॥ ఉ॥ చొక్కపు బ్రాయమున్ మిగుల సోయగ
ముంగల ప్రాణనాయకుం। డెక్కుడువశ్యతన్ రతుల నేఁకటఁదీర్చి స
మేలమొప్పఁగా। నక్కున గారవింప ప్రియమందఁగ నోచని యింతి
కైనయా। చక్కఁదనంబు లేమిటికి జవ్వనమేటికి బ్రాణమేటికిన్॥
ఉ॥ ఎంతతపంబుఁ జేసి జనియించినవారొకొ మర్త్యభామినుల్। గాం
తుఁడవజ్ఞఁ జేసినను గాయము బాయుమరే నమర్త్యనై। చింతలవంత

ళంజివికి సిగ్గరితిఁ దీపవృత్తి లేని నాదుచె । ల్వింతయు శూన్యగేహమున కె
త్తినదీపికయయ్యె నక్కటా ॥ వ ॥ అనివితర్కింపుచుం గించుదనంబునం
బునఃపునః పరిభవకారిణ్యై కాటియం బెట్టి సిరిపట్టి బెట్టేయం గాడిచను
నలరంపకట్టియలం గుట్టుచెడి వెచ్చవెచ్చనై హెచ్చి విచ్చలవిడిం గాయు
నుద్దామ విరహ దవదహన దాహంబుల దేహంబు తల్లడిల్ల మల్లడిఁగొని
పెల్లడరు నిట్టూర్పు గాడ్పులవిసరులం * గసరెత్తి యంతకంతకంతరంగం
బున నింతింతన రాక పొంగి చింతాసాగరంబు వేగిరంబ వెల్లివిరిసెననం
దుడిచిన నడంగక సారెకుం దారకలనీరిక లెత్తు పొగరున నిగనిగ లీనుమడి
గ నిగుడ మిగుల వగల భుగులుభుగుల్లున నెగసి యొప్పుల కుప్పలగు రెప్ప
లం జిప్పిలు కాటుక కప్పు ప్పళించి * కరంబిదళదరుణ కమలదళ శోణంబు
లగు దృక్కోణంబులం దిగువాఱు కన్నీరు చెన్నారు కర్ణద్వయీగోళ
కంబులు నిండి తనుతాప తప్తంబగు హాటక తాటంకయుగళంబునం బడి
క్రోంబొగ లెగయింప బిస కిసలయ సగంధంబగు మణిబంధంబునం జికు
రబంధంబుఁ జేర్చుకొని * పొరలం దురిమిన విరులు రులయ రవిరిసి గరసి
యుడులుకొను గరగని నెటివురులు గుటిఁగడవఁ బెటిగినవగుటం జేసి రాశి
వడి మెయిమూసికొని గ్రహగణంబులం జెన్నగు మిన్ను విటిగి పయిం బడి
న వడువున బెడఁగు వడఁగలయ దలకొను పులకపైరు నకుం బాఱుదుర్వా
రవారి పూరంబనం గ్రమక్రమంబున * నంగంబులం గ్రమ్ము చిఱుచె
మ్మటల మిన్నేటి పెన్నీటి వోట్టున మునుంగ కుండ సవరించిన మించు
గుంభ ప్లవంబనం బరిభ్రష్టోత్తరీయంబై బయలువడి యుబ్బురపు సి
బ్బెంపు గబ్బి గుబ్బ చనుంగవ నిబ్బరపు మెఱుంగు లీనం గుపిత హరన
యన శిఖిశిఖాభస్మీకృత స్మరవిరహ శోకంబునం బడుచు జందురుని బట్టు
కొని యడలు * రతిరమణి చందంబునం గుసుమిత లతానిశాంత శశి
కాంత వేదికాంతరంబున మేనుఁ జేర్చి వివిధదశాంతరంబుల వేగుచుండె
నంత ॥ చ ॥ తరుణి ననన్యకాంత నతిదారుణ పుష్పశిలీముఖ వ్యథా । భర
వివశాంగి నంగభవు బారికి నగ్గముఁ జేసి క్రూరుఁడై । యరిగె మహీసు
రాధముఁ డహంకృతితో నని రోషభీషణ । స్ఫురణ వహించెనో యన న
భోమణి ధాళ్ళెఁ గషాయదీధితిన్ ॥ సీ ॥ ఉదుదరీ కుహర సుప్తోద్ధ శార్దూల

ముల్ ఝురవారిశోణిత శంక ద్రావ । వనకుంజమధ్య శాద్వలచరన్మృగ
పఙ్క్తి దావపావకభీతిఁ దల్లడిల్ల । సాశ్రమాంతర భూరుహాగ్రముల్
ముని కోటి బద్ధ కాషాయ విభ్రాంతిఁ జూడ । ఘనసానుశృంగ శృంగాట
కంబులు గాంచి యమరులు హేమాద్రి యనుచు వ్రాల । గాసెఁ బేశల
గతిఁ గింశుకప్రవాళ । ఘుసృణకిసలయ కంకేళికుసుమగుచ్ఛ । బంధుజీ
వజపారాగ బాంధవంబు । లన్నగంబున జరఠారుణాతపములు ॥ శా ॥
శ్రేణుల్గట్టి నభోంతరాళమునఁ బాఱెంబక్షులుష్ణాంశుపా । షాణవ్రా
తము గోష్ణమయ్యె మృగతృష్ణావార్ధులింకెం జపా । శోణంబయ్యెఁ బ
తంగబింబము దిశాస్తోమంబు శోభాదరి । ద్రాణంబయ్యె సరోజ షండ
ములు నిద్రాణంబులయ్యెం గడున్ ॥ క ॥ తరణియు దెగ్రుంకుచున్నాఁ । డ
రుదెమ్మని చంద్రుఁ బిల్వ నరిగెడు రజనీ । తరుణీమణి దూతికలన । నరిగెం
దూర్పునకు నీడ లతిదీర్ఘములై ॥ క ॥ క్రుంకె నపరాంబురాశిం । బంకజ
బంధుఁడు దదీయబడబాముఖవీ । ఝాంకురిత కుతుకరథ్యని । రంకుశవేగాప
హృత శతాంగుఁడపోలె ॥ ఆసమయంబున ॥ సీ ॥ పవిహంగముఁ గన్న నె
లుఁగులిచ్చుచు సారెకును సైకతంబుల కూడఁదాఁటు । దాఁటి కన్గొని యది
దనజోడు గాకున్న మెడయెత్తి కలయంగ మింట నరయు । నరసి కన్నీటితో
మురలి తామరయెక్కి వదనమెండగ సరోవారి నద్దు । నద్దితావఁగ సైఁప
కట్టెటుగన్గొని ప్రతిబింబమీక్షించి భ్రమసియులుకు । నలికి రెక్కలు
డడియ వేలొక్కతమ్మి । కరుగు నరిగి రవంబుతోఁ దిరుగు తేంట్ల । బొడు
చు ముక్కున మఱియును బోవువెదకు । సంజప్రియుబాసి వగ నొక్క
చక్రవాకి ॥ సీ ॥ రవిబింబపతన దీర్ణపయోధి గర్భనిర్గత శేష ఫణిఫణా
రత్నరుచియొ । దివసావసాన సందీప్తాస్తగిరిశిఖా జ్యోతిర్లతా ప్రతా
నాతపంబొ । తపనదోర్దండ నిర్దళితదిక్తటదృశ్య కమలజాండకటాహ
కనకఘృణియొ । చండీశ తాండవోత్సవ సంభృతతుపా హస్తాగ్ర దీపక
భస్తిచయమొ । ద్రాగ్విదాహచ్ఛిదావినిద్రాణమదవ । దంజనాలాన
మూలశయ్యావిధాన । వారుణాధోరణా కల్పితోరుశోణ । వృత్తికారా
శిరోయన మెఱసెసంధ్య ॥ క ॥ బహుళజలప్లవమాన । ద్రుహిణాండము
చెమ్మయుటికి రూఢౌర్వవిభా । రహితతఁ గాటుకవట్టెను । రహిచెడి
యునసంధతమస రాసులు బెరపైఁ ॥ సీ ॥ మృగనాభిపంకంబు మెయినిం



Digitized by Google

డనలఁదిన మాయాకిరాతి మైచాయఁ దెగడి । నవపింఛమయభూషలవధ
రించినటించు పంకజాక్షుని చెల్వు సుంకమడిగి । కాదంబ నికురంబ కలిత
మై ప్రవహించు కాళిందిగర్వంబుఁ గాకుజేసి । తాపింఛవిటపికాంతార
సంవృతమైన యంజనాచలరేఖ నవఘళించి । కవిసె మఱియును గాకో
లకాలకంఠ।కంఠకలకంఠకరిఘటాకంజరీట। ఘనఘనాఘనసంఘాతగాఢ
కాంతిఁ । గటికిచీఁకటి రోదసీగహ్వరమున॥ క॥ అంతట బ్రాచినిశాపతి ।
యంతికగతుఁడౌట విని ముఖాలంబితమః । కుంతలములు దీర్పఁగఁ గొను ।
దంతపు దువ్వెన యనంగ ధవళిమదోఁచెన్॥ చ॥ మఱునకొసంగగాలము
తమశ్ఛట గాటుక గానవోదయ । స్ఫురదరుణప్రభాపథిక శోణితసిక్తశి
తోదుభక్తముల్ । హరిహయదిఙ్నభస్తలమునం బలిచల్లి వటాంకమున్న
సూ । త్కరభరితంబునై వెలుఁగఁ గాంచిసుధానిధి నెత్తె నత్తఱిన్॥ మ॥ జ
లజాగారపరంపరల్ మఘవదాశాభిత్తిదీండ్రింపుచున్ । దళమై వెన్నెల
చిచ్చులంటిన మిళద్బాహ్యచ్ఛదశ్యామికా । చ్ఛలనంగంది ముడుంగుచో
పిమసిమచ్ఛద్బంబుతోఁబుట్టున । గ్గలపుంగ్రొంబొగలోయనంగ వెడలెన్
గర్భస్వనద్భృంగముల్॥ సీ॥ శిథిలకైరవదళశ్రేణి నెక్కలుదీఱె శశి
కాంతపక్కల జలములూరెఁ । గోరికాంతులతోఁ జకోరికల్ దలిగెరె
వారాశిగర్వంబు మేరమీఱెఁ । ద్రోపడియిరులు పటాపంచలైపాఱెది
ఙ్ముఖంబుల వింతతెలివిసేరెఁ । జక్రవాకములంబుజకుడుంగములుదూ
ఱెఁగామినీకాంతుల కలకదేఱె । మదనుఁడంబులు నూఱెహిమంబుపే
రె । జడిసి విరహిణీవగఁగూరె జారచోర । దర్పములుజాఱె రవికరతాప
మాఱెఁ । జూడఁజూడంగఁ దారకస్ఫురణదాఱె॥ మ॥ స్ఫుటసౌగంధిక రా
గరక్తరుచిమైఁ బూనెన్ జపాసన్నిధి । స్ఫటికంబట్లుదయాద్రిగైరిక శి
రఃస్థానస్థితిం జంద్రుడచ్చోటువాయన్ శుచియయ్యెనొ ప్రకృతినచ్ఛం
డైన పన్మానియె । న్నటికిం గూటమి వంకవచ్చు వికృతిన్మగ్నుండవు గానే
ర్చునే॥ శా॥ ఆరూఢస్థితిఁ జంద్రికాధవళితాజాండంబునం జంద్రుఁడొ ।
ప్పారెం గాలభిషగ్వరుండ విరళంబై కాముకశ్రేణికి । న్మారోత్సాహము
నిల్పఁ బాదరసముమ్మర్దించి గ్రాసార్థమై । క్షీరస్థాలికఁ బెట్టినట్టి ఘుటికా
సిద్ధౌషధంబోయనన్॥ తే-గీ॥ రాజు తేజస్వియై గ్రహరాజుమీఁద । నలిగి ధా
టిగ వేఁటాడ నిలువక తఁడు । బెగడు వడ్డిపాటుచోఁ జెలుఁదగిలినట్టి । ఛా

Digitized by Google

ఱయుదియన నీలలాంఛనము మెఱసె॥ తే-గీ॥ కలయ జగమున గలయట్టిన
లుపు లెల్లఁ। దెలుపులుగఁ జేసి నీడలు దెలుపు సేయఁ। గావశము గామిఁ బొ
డము దుఃఖమునఁ బోలె। సాంద్ర చంద్రిక మహిని బాష్పములు గురిసె॥
వ॥ మఱియు వికసిత కైరవంబులగు సరోవరంబుల నిజ ధవళ ధాళధళ్యం
బున నాక్రమించి యందు నానందించు నరవిందమందిరకుం బుట్టినింటిపో
లికం జూపి చూపఱకు నిందుబింబంబిది గ్రహంబు లివియను నంతరంబు తే
కుండ నేకవర్ణంబుఁ గావించి సేవించు చకోర కదంబంబుల ఫుక్కిళ్లకు
వెక్కసంబయి ముక్కులకు నెక్కి దిక్కంబడి యొండొండ బొండుమల్లి
యల దండడిందొరుగు పుప్పొళ్ల నుప్పతిల్లు నెత్తావులకు వెకలులై యాడు
మొకరితుమ్మెదలు రొదలుగల మిడుంగుఱుం బురువులట్లు మిసమిసని మె
ఱవ నసి మెఱుంగు ముత్తంబుల నుమిసియుమిసి యందందం బ్రవహించు
నిందూపలస్యందంబులకు విందులగు నిందీవరమరందంబుల బెందడింబడి బం
దనఁగొను వలిమించు క్రౌంచుతౌదు లీఁది యీఁది వడిసడలి సుడివడు
చు నెడలోము పోమరి గాలియలవోక పోఁకులకుం గదలెంగదలవనం గ
దలు నుపవన కదళీ కేతకీ తాలహింతాల నారికేళ పూగావళీ కోమల
పలాశ ద్రోణికల నునుపుగల పొరలూరల శరధితరగల మీఁదనుం బోలె
గిఱిగొని మొల్లవల్లికలుం బూవకంబూదినట్లు తెల్లుల్లసిల్లిన చందంబునం
దెల్లతెల్లనై మొల్లమిగ నంత కంతకు దిగంతంబులు దంతంబులం దీరిచిన
యీడుపులంబోలెం దీడ్రింప రేయెండ దానగుటం జేసి యెండమావులం
బుట్టించెననం బట్టుగల పటికంపురాచట్టు నేలల నెట్టుకొని వెండియుం జిట్ట
కంబులకుం జెడ మొగంబు వెట్టుకొని పట్టఁబట్టంబోవు ప్రాణభర్తల వెం
టంబడి నూపురంబులు మొరయ వేనలులురియ శ్రమంబునం బుట్టు నిట్టూ
ర్పు పవనంబు జవంబుపై కొంగెడలింప నందనికౌఁగిటం బొదివి ప్రియం
బు చిలుకం బలికి ముగ్ధాడు జవరాండ్ర దంత చంద్రికల సాంద్రతంబం
తంబు మెఱసి. మంతనంపు వేళల మాటతబ్బిబ్బునం బుట్టు పొలయలుకలం
దలలువంచి తోదతేని నాలి యేడ్పు లేడ్చు ప్రియల ననునయింప నింపునం
జనువు మెఱసి చెక్కుటద్దంబులు నొక్కి మొగం బెగయనెత్తి ముత్తియం
పుముంగర రంగునంగడలుకొను బుడిబుడి కన్నీటం బ్రతిఫలించి తుఱంగ
లించు తనదు నిగనిగలు గనుంగొనిన గెనగెనను చుం జుంబనంబిడం బోయి

Digitized by Google

కెంగేల నదలంట వాటువడు కాముకుల వెలవెలపాటు గూటువం గోటి
కింబడగ లెత్తి పిండిచల్లినగతిఁ గాయ ఢాయుటకు లజ్జించి బుజ్జవంబునం బ్రా
దరిండ్లకుం దార్చి కాంతులంగవయు నంగనాచులగు నంగనల యంగంబు
లపస ముంగిటం బడఁ జలిత కిసలయాంతరాళంబులం దూఱితూఱి యిరు
లువిరియించి పతుల ప్రార్థనంబులం బుంభావ సురతాడంబరంబునం దో
డుచూప దూపటిలియంగ రాగంబులు గరంగం జెమర్చిన చంచలాక్షులన్ని
ద్దంపుతమ్మాలతలం బుట్టి దట్టంబులగు చిఱుచెమట బొట్టులం బొడగట్టి తె
లుపారు మలయజంపుఁ జిటులగంధంబుల యందంబులొసంగి సంజకడం
దారు నెడివిన సంకేతంబుల నుండక తెరువుగట్టి పొదువుఁ దరువుల నీడల
నడంగి నవ్వుటాలకు వెనుకపాటునంగదిసి ముసుంగు వెడలింప బెగడి క
ళవళంపుచూపుల వల్లభులం జూచి యల్లననగు సఖిసారికల వెడందకన్నుల
చెన్ను నన్నుకొని పొదలు మదనోన్మాదంబునకుం బ్రోదిగా మోదంబు
నం గాదంబరి గండూషించి విటకదంబంబునకు నైసంగు నంబురుహాము
ఖుల యొప్పుల కుప్పలగు నిప్పపూమొగ్గలం బోనిబుగ్గలం దగ్గలికం జూపు
కస్మపంజుల వజ్రంపుం జకచకల నకనకల వీడుకొని కలికితనంబులం గల
సి మెలసి రతాంతంబునం బరిశ్రాంతియుడంగ నంగణంబులనిలిచి యొం
డొరుల కురులువువ్వుచు విహరించు సమయంబునం బల్లవులు గేళికల్లప్పు
డన్న తమమాటలు దలంపించిననుదరిపడి మందస్మితంబులంకురించు హుం
కృతుల ఝంకించి కంకణంబుల రత్నంపు తళుకులు సెదరనుంకించి వైచు
సేవంతి పూబంతులఁ బుటఁబుటనై మిటమిటం గాయు దట్టంపు పండువె
న్నెల మెండునం బెండువడి డెందంబుగంది తాలిమిచింమవండై కెందలి
రులపాన్పునం దనువ్రెందక లేచి కూర్చుండి కన్నీరు గోటమీటుచు బోఁ
టితో వరూథినియిట్లనియె॥ ఉ॥ నోములు నోచినమ్మలు మనోరథము
ల్ దనివార నిత్తఱిం । దామరతంపరై ప్రియులు దారు విహారము సల్ప
వీరిలో । నీమెయి దుఃఖశీలనయి యేవసియింపఁదరంబె పోదమా । రామ
ముజూడ నందు సుకరంబగు సర్వము నంబుజాననా॥ క॥ అనిపలికి పా
న్పుడిగి కా । మినిచంద్రాతపము వేఁడిమికిఁ బైటచెఱం । గున ముసుఁగి
డి నిజకేళీ । వనిజొచ్చి వియోగవహ్ని వడఁబడి తెగువన్॥ సీ॥ చనుగప్పు
కొలఁగ వాసన గాలి కెదురేగుఁ బరువొప్ప నలుగులఁ బాలుకరణి । నిద్దు

Digitized by Google

దవేసవిసూనె ముడిజాఱఁ జిగురాకు పాదఁదూఱుఁ గార్చిచ్చుఁగదియు క
రణిఁ। బసిఁడిగాజులు పైకివెసఁద్రోచి నునుదీఁగఁ దెమలించునురి ద్రా
డు నేమకుకరణి। మొలనూలు బిగియించి వెలఁది వెన్నెలఁజొచ్చుఁ బిటి
దియ్య కేటిలో నుఱుకుకరణి। జడియ దళులకుఁ గురియుపుప్పొడుల ము
నుఁగు। మావికదునిల్చు విరులనెత్తావిఁగ్రోలు। విషమసాయకు నేపుల వి
సికివిసికి। తనువుఁ దోలుగంగఁ దలఁచి యావనరుహాక్షి॥ క॥ అట్టియెడన
మ్మృగేక్షణఁ। బట్టిసఖీజనము వెడఁగు పట్టీ తగవే।యిట్టి తెగువనుచుఁ జె
య్కేలఁ। దొట్టిన కన్నీరు వోవఁ దుడుచుచుఁబలికె॥ ఉ॥ పూఁతపసిండి
వంటి వలపుం బచరించు కులంబు నీతికిన్। ఛేఁత గదమ్మ యిత్తెఱఁగు లేమ
సురాంగన లెల్లయిట్టిని। సేఁతకు మెత్తురమ్మ దయసేయక తిన్ననిమేను
వెన్నెల। న్వేఁతురటమ్మ యింతకును వేమరు సెల్లునటమ్మ యింతికిన్॥ చ॥
ఉడుపతి బారికి న్వెఱచి యూరటయానని పేరుటామని। న్పుడివడు కంతు
సేనలకు ముయ్యలగుట్టయి నట్టెయిందురా। నడఁగక తాపవహ్ని ఘనమై
హరిణేక్షణ ముల్లువుచ్చికొ। న్నుడిచిన చందమామెఁ బదమా యెలదోఁ
టఁ జరింప కింటికిన్॥ క॥ అని యొడఁబడఁ బలుకుచుఁదో। డ్కొని వచ్చిన
బాన్పుఁజేరి గురుకుచదనపైఁ। గనకనఁగన లెడు వెలుఁగులఁ। గనికరమఱి
ముండు చంద్రముఁగని కరములుకన్॥ క॥ ఓచెల్ల విరహిణీవధ। మేచతురత
నీకు దురితమే చేయుపనుల్। రాచరికము ఫలమేయ। య్యోచంద్రవివే
క మెఱుఁగవైకొ గురుసేవన్॥ సీ॥ తొలుదొల్తఁ గమలమిత్రుని వంకఁబూ
పాట దయోధ్వరధ్వంసి తన్నుఁగనుటఁ। బరివేషమిషమునఁ బాశంబుదా
ల్చుటఁ గష్టదేహమునందుఁ గానఁబడుటఁ। గాలవశంబునఁగాని దోఁచ
కయుంట సతతనిష్ఠురగదాన్వితుఁడవగుటఁ। బూని పాండుక్షేత్రమునఁ
బ్రవర్తించుటఁ బ్రకటానురాగ తారకుఁడవగుట। నంతరం బెద్ది యా
త్మలోనరసిచూడ। రాజనీకును నలధర్మరాజునకును। బ్రాణిలోకంబుఁ
బాధలఁ బఱచునపుడు। ధర్మపద మొక్కటొకటియా ధన్యనంద॥ చ॥ ఒ
క పెనుఁబాపతేఁడు చలమొప్ప రసాతలసీమకుం జకోరా। రకములు భూ
తధాత్రికి సురద్విపికిం బెగదీర్చునట్లుగా। మొకమొక పాటుఁబోఁడ నినుమ్రిం
గకపోరెపుడుం త్రిలోకకం। టకుఁడవుగాన నీయొడలు నజ్జుగఁ జేసి కురంగ
లాంఛనా॥ క॥ వాతాపివలన నెఱిఁగితొ। శీతకిరణ కడుపుఁజొచ్చి జీర్ణిం

Digitized by Google

వనియా । నీతినినుఁదినియా నాయువు । చేతసురలు చెడరుగాని చెలుపవే
వారి॥ తే-గీ॥ త్రిపురసంహార మొనరించు నపుడు హరుఁడు । బండిగ
ల్లుగనీమేను గండిఁజేసె । నదియు సెలవాటి తెగటార వైరిచంద్ర । యక
టరోహిణీవలని పక్ష్యమునఁజేసి॥ తే-గీ॥ పాలఁబుట్టినమాత్రన మేలిగుణ
ము । నేఁడు నీకేలగల్గునో నీరజారి । నీటఁ బుట్టిన వాఁడు కాఁడో టువ
హ్ని । గాల్చుచున్నాఁడు జగమెల్లఁ గరుణలేక॥ క॥ గోవధము సేయు
తురకల । దైవంబవునీవు మొదలఁ దక్కక పాంథ । స్త్రీవధము సేయరో
యుదె । నీవర్తన మేమి చెప్ప నీరజవైరి ॥ క ॥ విడువకఁ దలపయిఁ గొ
న్నా । ల్లిడి చూచి కళంకి వగుట యెఱిఁగి మహేశుం । డుడుకుచుదక్షా
ధ్వరమున । నడుగునఁ బడవైచెఁ దాన నడఁగవు చంద్రా॥ క॥ గాండీ
వము నీచేతిది । పాండవునిం జేరబట్టి ప్రతికితివావి । ల్లుండిన నేఁడు
నిశాకర । చెండవె యల్లునికిఁదోడు శితభల్లములన్॥ వ॥ అనిపలికి య
క్కలికి తేనియ లొలుకు పూవులుకుల జళుకు బుట్టించు నించు విలుతు
నుద్దేశించి॥ చ॥ తొడిఁబడఁబాటి సైకతికి ధూర్జటికంటి కడింది మంట
లో । నడఁ ప్రెడగాన రాకఁ దెగటారియుఁ గాలినయట్టి మోడ్పుకై । వడిత
రిలోచనాంబువుల వాననిగిర్చితిపాంథ బాధకై । మడియకనంగ యవ్వో
లఁది మంగళసూత్ర మహత్త్వమెట్టిదో॥ శా॥ సాహంకారత శంకరుండ
లిగి నేత్రాగ్నిం బయింబంపినన్ । స్వాహా కాముకుఁడౌట నిన్నతఁడు
గావంబోలు మోమోడిసం । దేహంబేని రతీశనీవు మగుడన్ దేహంబు
తోనుండుటె । శ్లాహాదైవము దోసకారులకె తోడైవచ్చు నెప్పట్టునన్॥
చ॥ జడనెకయింతలేక నెఱచక్కఁదనంబుల నెల్లఁ గూర్పఁగాఁ । బొడవ
యినట్టి ధన్యుఁడవు భోగివి పూవిల్తుకాఁడ విట్టినీ । వెడపక నిష్ఠురత్వమున
నెల్లలవాటుగఁ జేసితక్కటా । పడఁతుల మీద నేయ రతిపయ్యెదకున్నను
వైనచేతులన్॥ తే-గీ॥ అనుచునిందించి వలవంత యునుమడింప । నవ్వరా
రోహ విదళిత హల్లకముల । కమ్మపుప్పొడిపై దుమారమ్ము రేఁచు । మల
యమంథరపవనుపై నలుక ప్రెడమి॥ ఉ॥ అక్కట గంధవాహతగవా హ
రిణాంకునిగూడి పాంథులం । బొక్కఁగఁజేయఁబావకుని పొందొనరించిజ
గంబులేర్చునీ । యక్కొఱగామి మానవది యట్టిద చుల్కనివృత్తి దుర్జ
నుం । డొక్కనిఁజొచ్చి క్రిందువడు నొండ్లనుఁ గీడొనరింపఁగల్గినన్॥ క॥

Digitized by Google

నాలుకలు రెండు నిన్నుం । గ్రోలనె కల్పించెనలువ ఘోరాహికినా । న్నా
లి గ్రహమపుడు దెగఁదినఁ । జాలదు మృదుపవన విరహిజన దురితము
నన్ ॥ వ॥ అనిపలికి యక్కలకంఠకంఠి దీపించు తాపంబు పెల్లునమూర్ఛిల్లి
నం దోడిపల్లవోష్ఠులల్లన హల్లకంబుల హిమాంబుపూరంబులం గర్పూర
పటీర కర్దమాసారంబులం జెంగావుల మృణాళ భంగంబుల నంగంబుల
కుం జలువవుట్టింప నెట్టకేలకుం దెలిసె నంత ప్రభాతసమయంబగుటయు
నొక్కపువ్వుబోఁడి వరూథినితోనిట్లనియె॥ ఉ॥ పాటన సేయమింగురులు
పైఁబడి శీర్ణపటీరపంకలా । లాటిక మైదరస్మిత విలాసపుజంద్రిక డొం
కివాడుటం । దేటఁదోఁచెంగి చిన్ననగు నీమొగమోయన మాసి చంద్రుఁ
డో । పాటలగంధి వ్రాలె నదె భానుడుచిందన కందుమీఱఁగన్ ॥ సీ॥ స్థ
కుటుంబముగవీగి చరమశైలముఁజేరు తుహినాంశుదుముదారు దొరయ
నంగ । నాసీరమయివచ్చు నళినబాంధవు టెక్కెయంబు పైదీపించు నద్దమ
నగ । నరుణాగ్రనిబిడ వాద్యములలోఁ గనుపట్టు సమయశాంఖకు చేతిశం
ఖమనగ । నినుఁడప్పుడజుఁడౌటములుమున్నపడివాగెఁగొనివచ్చు రాయంచ
కొదమయనఁగ । నుదయగిరిమీఁద గోపురం బుండినిగుడు । నహితరవిర
శ్మిచే బద్ధుఁడగుచుఁదోడి । బలగమైనట్టి చుక్కలవలస త్రోవఁ । జూప నే
తెంచెనన వేగుచుక్కవొడిచె॥ మ॥ సకలాశాగతి నర్మకోప విరతిశ్రౌ
తక్రియారంభణా । త్మకవర్గత్రయుకిన్ సముచ్చరిత శబ్దజ్ఞాన మే మూ
లమిం । తకుఁజాలన్ వినుఁడంచుఁ దెల్పుగతిఁ జెంతంగొండ పైపల్లెలం । గృ
కవాకుల్ మొరసెం గృహోపరి త్రిభంగిన్ భుగ్నకంఠధ్వనిన్ ॥ మ॥
ఇనుఁడస్తాద్రికిఁబోవఁ గొల్లఁగొని నేఁడే తేరఁదద్దీప్తినం । జనసంబంధజ
బాంధవంబున రతిశ్రాంతాంగనా నేత్రకోకా । ఇని కాయంబున డాఁచి
తద్ధవళిమం దాఁబూనె నేమో చొప్పమా । జ్వనన స్వోల్వోలఁబాటె దీపకళి
కావ్రాతంబు శాతోదరీ ॥ శా॥ వాలారుంగొన గొల్ల నీవలస తన్వా
యించుచో నాటకున్ । మేళంబైనవి పంచిసిన్న మొదలున్నీ వంటమిం జే
సియా । యాలాపంబెయ వేళఁబల్కెడుఁ బ్రభాతాయాత వాతాహ
తా । లోల తంత్రుల మేళగింపఁగదవే లోలాక్షి దేశాక్షికిన్ ॥ చ॥ పలు
కులు నేర్పు వేళఁ గలభాషిణి నీవిటులుండఁ బంజరం । బుల నరగన్ను వెట్టి
ముఖముల్చరణాగ్ర నఖాళిఁ గ్రోఁకుచు । న్నిలుగుచు నావులింపుచు వనీ

Digitized by Google

విహగోత్కర మెట్లువల్కు | నప్పలుకులె యట్టులెత్తి వినిపల్కెడు వింటి
వెకీరశారికల్ ॥మ॥ ఉరుసంధ్యాతప శోణమృత్కలితమై యొప్పారుబ్ర
హ్మాండమున్ | గరిడిం గాలపు సాంతకాఁడు చరమాగస్కంధముం జే
ర్చునిల్ బ్బరపున్ సంగడమోయనన్ శశిడిగెం బ్రాగ్భూమి భృత్కైతవే|
జ్జృంభితవజ్రాయుధ చకచకంబు కపకనవ్వు వజ్రభేదియలుంగు వెలుంగ
మత్తారులకు నుత్తలంబిడు నత్తలంబును బక్ష్మరాగమణిచూడంబగు కేడెంబు
నుం గొని వేడెంబున నంతరంగంబు వఱపి తెఱపిగని తఱటు సేసి యొరసి వ
ననుఱికించి కఱకుటరిబరి పఱియవడం బొడిచి కడచి నిలచినం బెలుచ నబ్బిరి
గోలపోటున నాటోపించు మత్తకరివృత్తి నెత్తురొలుక నక్తంచరుం డుదం
చితగతి సవ్యదిశకొత్తి తలము నపసవ్యగతిఁ జాళింబున హయంబుఁ బోని
చ్చుచు నచ్చరకొడుకు దిరిగి తిరిగి సింగిణి నేయుచుం జుట్టుకొని రామనుజా
శియునట్లట్ల వెనుక వెనుకకఁ దగిలుచు నడ్డంబుగా నడవి కడకొత్తికొని నడచి
యొదుదొడుకగుడు బెడిదంపు నడక నడరి కడకాళ్లకొడియం జిక్కె రక్క
సునకుం దుఃఖారంబను నాలోనన డిదంబునం బుడమిపతి పెడవిసరు విసరియ
సురవరుకరాంగుళంబులు తెగ నడచె నడచిన సుడివడక మడదహలం దాటించి
న ఘోటకంబు వెగ్గలంబున మ్రొగ్గియు నగ్గలిక చెడక మోకరించికొని కొ
న్నియడుగులు చని సేకరించుకొని కంచు మించుగాఁ బఱచుటఁ గగనచరుల వె
ఱఁగువఱచె నట్లు పఱచినం గందంబు చఱచి మొగంబు మడిచి ప్రస్తుతులఁగు



Digitized by Google

స్ఫురించియతిరభసభూత్కారఘోరారావంబుతోఘోణారంధ్రనిశ్శ్వా
సగంధవాహప్రవాహంబువెడలువాహంబుగదమట్టిపడనిట్టట్టుమట్టింపు
చు నాస్వారోచినిశాచరునుద్యోగంబుచూచి కొనవలసినిలచియంతనయతం
డొక్కతరువుకరయుగళినిఱియంబట్టిపెల్లగింపమల్లాడు నాలోననఘల్లునం
గింకిణులుమొఱయ మొఱుంగుమెఱసినగతి మరలహరించఁబెఱపి యొకటి
రెండుమూఁడుగొరకల నెఱకలుగాఁడ గుబ్బకొలందికిందిగవైచిమ్రానువి
ఱిపించియలయించుకొని బయలువెడలించి దోషాచరుండు పాషాణమ్ముల
కెపుడెపుమవంగెనప్పుడప్పుడెల్లం దురంగంబునంటఁదోలిగంటియిఁడి వెం
టంబడుటయు గెంటించి లేమబంతియన్నయట్లల్లంతనుఁడి వాగెసడలించి
ఫగతుపైనిగిడివాగెఁగుదియించ ముంగాల్లగగనంబునరామగుడించి యం
దెచప్పుడుం గింకిణీరవంబును నుఱుమగీసినగతిం దేఁటిమ్రోసినక్రియ నా
దాఱక యేదిక్కుఁజూచిన నాదిక్కున నేవినఁబడ నెక్కడంజూచినం దాన
యైనీడయేర్పడక పార్శ్వంబులంగట్టుకెంబట్టులాలసరి సమకట్టుతెక్క
లుగా యాతుధానుండను కొండచిలువనేఁడియ నేలపఱపుగానాడు గరు
డుఁడనంబాయుచుడాయుచుదవ్వులంబోలసి కుఱంగటందోఁచి కుఱంగట
యనిచూడ దవ్వులంబోరసి దవ్వుచేరువలనిర్ధార్యంబులుగా మెలంగఁ దే
జికాశ్వంబు మెలంపుచు వింటనుంబంత్రకోలలనడిదంబునన స్త్రంబున నే
సియు వ్రేసియు నడచియుంబొడిచియుంగడపలంగాన కమిడిసిక్కృతుండు
నుంగానిదానవునింజూచి వేసరిరోసంబున॥ క॥ భూపతిపావకబాణం। బే
పునసంధించితివిచియేసినమెయిఁగీ। లాపటలిపొమువనతఁడా। రూపంబె
డవాసిఖేచరులు వెఱఁగందఁ॥ లయవిభాతి॥ ధగధగనిదేహరుచినిగనిగనిమం
దనపువగటుఁదెగడంజిగురుజిగి నెగుచు మోవిఁ। నగవునిగుడంగురులపొగ
రుమగుడన్న యనయుగళి వెలిఁదామరలమగలమగలైడా। లెగయమృగనా
భిభుగభుగ లెసఁగఁజామరులుమగువలిడమాళిమణిమిగులఁగ వెలుంగం। దె
గలుగలహారములజిగి చెలఁగఁగాఁగొదమ మొగులఁదగుయానమునగగనచ
రుఁడయ్యెఁ॥ క॥ నవనవసౌరభములనె। క్కువగువలయవర్ష మపుడు గురి
సెన్మొరసెఁ। రవరవముఁ రజరవంబులు। దివిదివివజ్జలజముఖులు తెలిసిన
టింపఁ॥ వ॥ అనినవినితరువాతివృత్తాంతంబువినుటకుం దివుట మైమదీయ
మానసంబు కౌతుకాధీనంబయ్యెడు విన్నపింపుమనియడుగుటయును॥ శా॥

శ్లాఘాలంఘనజాంఘికోజ్జ్వలగుణాలంకారఘీంకారహా। షాఘోషోద్ఘ
టధాటికాగజఘటాశ్వక్షుణ్ణవిశ్వంభరా। మోఘీభూత భుజంగభోగ
భరసంఫుల్లాబ్జపత్రేక్షణా। ద్రాఘీయఃప్రతిభావిచక్షణత్రయీధర్మై
కసంరక్షణా॥ క॥ బహువీరహననమిళదఘ। వహనభ్రమకృత్కళంకవ
ర్గోగ్రాసి। గ్రహిళభుజయుగళగజప। త్యహివహరణతార్క్ష్యసజ్జనా
వనదక్షా॥ పృథ్వి॥ సుధీమధురవాక్సుధాసుముఖనాగమాంబాసుతా। మ
ధుప్రసవసాయకస్మయవిరామరమ్యాకృతీ। దధీచివిధుకామధుగ్ధ నదమ
గ్ధసింధుప్రధా। వశీరణపరాయణోజ్జ్వలవదాన్యతాలంకృతా॥ …… *

గద్య॥ ఇది శ్రీసుదాంధ్రకవితాపితామహసర్వతోముఖాంకపంకజా
క్షుపాదాంబుజాధీనమానసేందిందిర నందవరవంశోత్తంస శఠగోపతాప
సప్రసాదాసాదిత చతుర్విధకవితా మతల్లికాల్లసాని చొక్కయామా
త్యపుత్ర పెద్దనార్యప్రణీతంబయిన స్వారోచిషమనుసంభవంబను మ
హాప్రబంధంబునందుఁజతుర్థాశ్వాసము. …………………… *

మనుచరిత్రము - చతుర్థాశ్వాసము.

సంపూర్ణము.

Digitized by Google

శ్రీరస్తు.

## మనుచరిత్రము - పంచమాశ్వాసము.

శ్రీనందనసౌందర్యసు । ధీనందనవితరణావధీరితబలిరా । డ్యానుజపరరాజస్వ । ర్భానుభుజాహీంద్రకృష్ణరాయనరేంద్రా ॥ వ ॥ అవధరింపుము జైమినిమునీంద్రచూడారత్నంబునకుసీడోద్భవంబులిట్లనియె॥ తే-గీ॥ అపుడుగంధర్వపతిమహికవతరించి । రాజువిస్మయమునహయరాజుడిగ్గి। నక్కఁజేర్చిముదంబుతోననియెదంత। కిరణములుహీరకాంతులుసరసమాడ॥ సీ॥ భద్రమానీకునీబాహాభృతక్షితిప్రజలకులెస్సలారాచవారు । ధన్యుండనైతినీదర్శనంబునఁజేసి నాదుష్కృతములెల్లనాశమొందె । నీజగత్త్రయిననన్నిందీవరాక్షాఖ్యఁ గీర్తించునప్సరోగీతసరణి । గారాపుమీతల్లికడవాఁడఁగానియేగణుతింపఁగడవాఁడఁగాఁజుమయ్య । పెండ్లికొడుకవుమాకునీవిసరుహాక్షి । కూర్మినందనయొకమౌనిఘోరశాప । వికృతిమానిసిదిండియైయకటదీని । ప్రాణములకల్గఁదలఁచితిఁబాపబుద్ధి॥ క॥ అనునెడవచ్చిమనోరమ। జనకునిపాదములకెరఁగసస్నేహమతిం । గనుఁగవనీరొలుకఁగనం । దనిమూర్ధఘ్రాణమతఁడుదయఁగావించెన్॥ ఆ-గీ ॥ అపుడువిస్మితాత్ముఁడైవరూథినిసుతుఁ । డేమికారణముననేతపస్వి । యిట్టిశాపమిచ్చెనెఱిగింపువినవేడు । కయ్యెనన్నఘయనిననాతఁడనియె॥ మ॥ కలఁడుల్లోకయశఃపురంధ్రిజగతిన్గంధర్వవంశంబున । న్నలనాభాహ్వయుఁడేఁదదీయతనయుండన్బ్రహ్మమిత్రుండుశి । ష్యులకుంగఁటనువత్తిఁబెట్టుకొనియాయుర్వేదమోరంతశా । స్త్రులఁజెప్పన్వినుచుండిమానసమునందుందజ్ఞఘృణాపారతన్॥ తే-గీ॥ మౌనివరుఁజేరిభక్తినమస్కరించి । చెప్పవేనాకునీవిద్యశిష్యకోటి। తోడఁగూడంగనేఁగృతార్థుండనగుదు ।ననుచుఁబ్రార్థింపననుఁజూచియపహసించి॥ క ॥ నటవిటగాయకగణికా । కుటిలవచశ్శీధురసముఁగ్రోలెడుచెవికిం । గటువీశాస్త్రమువలది । చ్చటనినుఁజదివింపకున్నజరగదెమాకున్॥ తే-గీ॥ అనఁగనేనట్టివాఁడఁగానసఘచరిత । యించుకించుకమీవంటియెఱుకగలుగు । పెద్దవారలశిక్షలఁబెఱిగినాఁడ । నవధరిం

Digitized by Google

వేముశిష్యుఁగాననిననతఁడు॥ క॥ ధనరాజ్యరమామదమునఁ । గనుఁగానని
నిన్నుశిష్యుఁగాఁగైకొనుకం । టెను నేరమిగలదేనను । గనలింపుచుఁ బ్రేల
కుముహా కాలుమటన్నఁ॥ క॥ అచటఁ ద్వేష్టిగతాయు । శ్చచికిత్సకమనున
యో క్తి చర్చనుచ్చా । వచవచనంబులఁగోపము । ప్రచురముగానీకమూ
నీపతికిట్లంటిఁ॥ తే- గీ॥ నీవుచదివింతువనుచునన్నియనువిడిచి । బిచ్చమె
త్తంగరామగాజేలతపసి । గడవనాడకుచాలునీగోడవయేల । వెజ్జుఁదనమే
లయనిమదిలజ్జవొడమి॥ శా॥ కంటేబ్రాహ్మణుఁడెన్నికారులఱచెన్గర్వించి
వీరెల్ల నా । కంటెంబాత్రులె విద్య కెట్లునిది నేఁ గైకొందునంచు న్మదిఁ ।
గెంటెంపుంజలముప్పతిల్లఁగపటాంతేవాసినై శాంబరి । న్గొంటుంజందము
మీఁఱశిష్యులగెడంగూర్చుండిచర్చారతిఁ॥ తే- గీ॥ కాయబాలగ్రహా
ద్యాంగకమ్ములునాల్గు । శల్యదృష్టిజరావృషసంఖ్యనాల్గు । నైనయష్టాంగ
కముతావులాఁటుగల్గు । వైద్య మెనిమిదినెలలసర్వమును నేర్చి॥ క॥ ఇరుమూఁ
డురుచులదోషపు । విరసతమానంజ్వరాదివృష్యాంతఁ బై । పరగుచికిత్స
యుఁగనిశాం । బరిభాసితపస్వితోడమదమునసంటిఁ॥ శా॥ తండ్రీ నాకు
నను గ్రహింపఁగదె వైద్యంబంచుఁ బ్రార్థించిన । గండ్లనటులాడి
థికంృతులఁబోకాల్మంటివోహాహామదం । దీండ్రల్గల్గిన వారికేకరణి నే
నిస్వద్యరాకుండునే । గుండాఁడాఁచినఁ బెండ్లియేమిటికిఁజిక్కంగష్ట
ముప్టింపచా॥ వ॥ అనినంగన్నులుజేవురింపనధరంబల్లాడ వేల్లత్పునః । పున
రుద్యద్భృకుటీభుజంగయుగళీభూతా -రఘోరాననలంబునూర్పుల్ నిగు
డఁలలాటఫలకంబందందఘర్మాంబువుల్ । చినుకంగం మదిదృతమరూతు
నయనత్స్వోళాకరాళధ్వనిఁ॥ వ॥ జటిలుండుగిటుగిటంబంగ్లగొటికిహుమ్మ
నికటమ్ముల దరముకుఁబుటమ్ములునటింపఁగటకటాకుటిలాత్మాయటమట
మ్మునవిద్యఁగొనుటయుంగాక గుటగుటలుగురువుతోనాయని కటకటంబ
డికకపాలలోనిబూఁదిఁగేలంగొనియాసురియగు మాయమాయెడం బ్ర
యోగించివంచించి యపహసించితిగావున నసురవైపిశితంబును వసయు
మునస్రగ్సంబులునశనంబుగామెసవి వసుధవసియింపుమని బసుమంబు
చల్లగుండెఝల్లుమని కళ్లువడిమునితల్లజుపదపల్లవంబులం ద్రెళ్లియిట్లంటి॥
శా॥ నాయజ్ఞానముసైఁచిసంయమివరేణ్యా కావవే రాతుసుం । డైయే నె
ట్లుభజించువాఁడదురితంబయ్యోన్నృమాంసంబుగా । డైయే నెట్లుభజించు

Digitized by Google

వాఁడనుదరంబాగ్రాంతరంగుండనై । యోయయ్యాదయసేయవేయవ
ధియేనోపంగదేహింసకుఁడ॥ చ॥ అనఁబ్రసన్నుఁడై మునికరాబ్జములన్న
ను నేత్రివత్సము । త్తునిశితశాపశూలహతిస్రుక్కితిగాయిఁకఁగొన్నినాళ్ల
పైఁ । దనయనుమ్రింగఁబోయియొకధన్యునిదివ్యశరార్చిఁబ్రేలివే । కని
యొమభద్రగున్నఁమరగంబుపయింబడిప్రొద్దుగ్రుంకఁగఁ॥ క॥ సన్నపుదల
యేరునమై । యన్నుఁగొనుచునాముఁదిన్నయట్లైరాఁగా । ఖిన్నుఁడనై పురి
కేఁగితిఁ । దిన్నఁదనంబుడిగికొన్నిదివియలు వెలుఁగఁ॥ క॥ అంపఁదగువారి
గసరుచునంపినగరుసొచ్చి వెలఁదులారతులీఁగా । నింపఱఁగశాభిహతులం ।
జంపించితివారినన్నిశాపధ్యమునఁ॥ సీ॥ అభ్రమండలిమోచునందాఁక
నూరకపెరిగినట్లై మేనునరవరేణ్య । యవధిభూధరసానువందాఁకనూరక
పఱచినట్లై మేనుపార్థివేంద్ర । యబ్జభూభవనంబునందాఁకనూరకయెగ
సినట్లై మేనుజగదధీశ । యహిలోకతలమంటునందాఁకనూరక పడినయ
ట్లై మేనుప్రభువతంస । యఖిలజగములుమ్రింగునంతాఁకలియును । న
బ్ధులేదును జెడఁగ్రోలునంతతృషయు । నచలచాలనచణమైనయదటుగలిగె ।
నసురభావంబునను జెందునవసరమున॥ క॥ రక్కసుఁడనై నెపంబిడి । యొ
క్కొక యపరాధమునకు నొక్కొక్కఁడుగాఁ । బొక్కఁగ లోకము పురపు
రఁ । బొక్కఁగఁబాడయ్యెనంతిపురముంబురముఁ॥ తే- గీ॥ ఊరుపాడైన
గెళవులయూళ్లకుఱికి । మెసవదొరకొంటిఁబ్రజమారిమసఁగినట్లు । తీఱె
గతిపయదినములదేశమెల్ల । మల్లెవట్టినచేనిక్రమంబుగాఁగ॥ వ॥ ఇవ్విధం
బునవిధివిధానంబునయాతుధానుండనై ధారాధరోత్సేధంబును నతినిశిత
రోమసంబాధంబును ధూమసమధామంబును ధృతాంత్రదామంబును జలి
తకపాలకుండలంబును జ్వలితశితదంష్ట్రికుండలంబును నాగాయుతత్రా
ణంబును మస్తకోత్తుంగఘోణంబును నై యనవరతహింసాను రూపంబగు
రూపంబుదాల్చి శకటాంగభంగికమ్ములై యింగలమ్ములొలుకునపాంగమ్ము
లంబిశంగమ్ములగుచుఁ బశ్యజ్జనాను మోచనంబులగు లోచనంబులు వె
లుంగబభ్రుకేశంబులుదూల సకలభూతభయంకరంబగుపటిమనిచటియు
టజమ్ములకుఱికిజటియనక వటువనక యతియనకవ్రతియనక గృహియనక
సతియనక శిశువనక భక్షించి భక్షించి కుక్షింభరిత్వంబునంబ్రవర్తిల్లితిన
ట్లుండెవినుముతారలకువర్షధారలకు నిసుమునకుగసవునకులెక్కగలిగినఁ

Digitized by Google

గలుగఁగాని మదీయజఠరానల జీర్ణ జంతుసంతానంబునకు లెక్కయిడ న
క్కమలగర్భుండును సమర్థుండు గాఁడిట్టి కృత్రిమదనుజ భావా విష్టుండన
గు నాదౌష్ట్యంబు సవసవగాఁ దెలిసి ముదరకయమున్న మత్కళత్రంబులం
బుట్టినింటివారుత్సవాలోకనవ్యాజంబుననిపించి కొనిచని నిజగృహంబుల
నునిచి రక్షించుకొనియుండిరిప్పుడే నశనంబుగానకఁ గానకఁగన్న యిక్క
న్యంగైలాసకాననంబునఁగుసుమంబులు గోయుదానింగని కనికరంబుడిగి
కడుపుచిచ్చునకు మ్రింగందలమికొనివచ్చియిచ్చోటభవదీయ దర్శనంబున
వృజినరుజవలనవిముక్తుండనై నిజప్రకృతింబొందికృతార్థుండనైతి॥ క॥ ఈ
యుపకారమునకుఁ బ్రతి। సేయఁగశక్యంబె జంభజిన్నిభ శఫరా। త్యాయ
తలోచనయయినమ। దీయాత్మజనీకునిత్తు దేవీమణిగాన్॥ క॥ ఆయుర్వే
దముఁగైకొని। యీయింతింబెండ్లియాడు మెలమిరమానా। రాయణపరి
ణయగేయవి। గాయనగంధర్వమైనకవ్వపుగొండన్॥ లయగ్రాహి॥ అ
న్నగముపైజరఠపన్నగపతిస్ఫుటలసన్నగసికోటతుదలన్నగడుకొమ్మ। మ్మి
న్నగలరాయరుచిఁ జెన్నగువిమానముల పన్నగడపన్నగఁ బ్రభిన్నగజ
ఘోట।చ్ఛన్నగహనాపణములన్నిగనిగద్యుతిరవిన్నగుమణిప్రకరమున్నగ
రిమించె। రెన్నగలయంగడులవన్నెగనిసంపదలమన్నగరియొప్పుబలభిన్న
గరిశేవన్॥ తే- గీ॥ అనినిజోదంతమావంతయయినదాఁప। కంతయునుజె
ప్పనప్పుతంబంతరంగ। మంతయునునిండహర్షించె నాస్వరోచి। యంతర
వియేగెఁబశ్చిమాశాంతమునకు॥ మ॥ వికసిల్లంబ్రజచక్రపాలనముగా
వించెంగరవ్యాపృతిం। గకుబంతంబులనాక్రమించెఁబొసఁగంగానేత్రే
వర్ణాళిఁగాంతికిఁజాపెంబెఱరాజకోటిఁదుదిశాంతింబొందెదైవంబు సేఁ
తకుదాపంబిడక నేలనంగనినుఁడస్తప్రాప్తుఁడయ్యెంగడున్॥ తే- గీ॥ అసు
రవర్యుఁడైనయిందీవరాక్షుమేన। నంటికొన్న స్వరోచిబాణాగ్నివోలె। నం
తఁగనుపట్టెశుకతుండకాంతిఁదెగడి। సాంధ్యరాగంబుపశ్చిమాచలమునం
దు॥ క॥ తలచూపెనప్పుడఖిలా। శలపట్టపుటిరులచిలువజవరాలునభ।స్థ
లమంటపకోపరిసీ। మలనిడినసితాండపటలిమాడ్కిఁజుక్కల్॥ ఆ- గీ॥
సాంధ్యనటనచండచండీశపదహతిఁ। దరణిచక్రమొఱఁగిశరధిఁగ్రుంగ।
దొరగల్లువడిమెభూరథేతరభాగ। చక్రమనఁగనపుమశశియుఁదోఁచె॥ క॥
తమమను కాలాహిప్రపం। చముసెరగొనియోషధీశసద్యఃకృతదం। డము

Digitized by Google

షముగుడంగఁ గ్రక్కఁడు । క్రమమున నెయ్యయ్యవిచ్చికథలకు దొలఁ
గె॥ వ॥ అనంతరంబ క్రమక్రమంబున॥ సీ॥ కలయ వెల్లువగట్టి జలజలఁ
బ్రవహించు శశికాంత వాంతనిర్ఝరమంజులము। మలయానిలము చేమమా
రంబు రేఁగు సౌగంధికంబు రజంబు కఱకుమమ్ము । నిండారవిరిసిన బొండుమ
ల్లెలనుండి యొడియు మరందపు సుడరసంబు । తొలఁకి మింటికిఁ బొంగు దుగ్ధ
పాథోరాశి కరడులమీఁదిమీఁగడల మెఱుఁగు । తనకు రసవర్గములు గా సుధా
కరుండు । సారెసారెకుఁ గరములు సాఁచి చాఁచి । యచ్చ దెలువుగ నపుడు
బ్రహ్మాండమంట । పంబు వెన్నెలసన్నసున్నంబుఁ జేసె॥ వ॥ ఆసమయం
బునం బరిశ్రాంతుండగు నమ్మహాకాంతుండొక్క శశికాంత శిలామండపం
బున దట్టంబుగాఁ బఱచిన చిగురుపఱుపుల గంధర్వరాజనందనను సఖాసీ
నులై యిష్టకథాగోష్ఠి నారాత్రి గడిపి రంత॥ సీ॥ తనుఁ బాసి శశిదవ్వు చనిన
నెవ్వగఁ బోలెఁ దొలిదిక్కుజవరాలు వెలుకఁబాఱెఁ । బ్రథమాద్రిసభ
యంమఁ బఱచిన కెంబట్టుజముకాణమనఁగ రాగము జనించె । ధవుఁగూర్మిఁగొ
సరుచున్నవివోలె ముఖరాళి వనరుహాస్యములఁ బద్మినులు దెఱచె । ఖానూ
ష్మభీతి ముస్పడిన చుక్కలభంగి దొరలె వేఁకువగాలిఁ దరులమంచు । కాలగుణ
యుక్తి మింటిచక్కటికి నెగయు । వాసవుని పట్టిపొడవు గావైచియాడు । గ
చ్చుచమరిన దారుచక్రంపు బిళ్ల । వోలె నెయ్యనఁ బ్రాచి నేప్రొద్దు వొడి
చె॥ క॥ ఈగతిన త్తఱిఁ దెలతెల । వేగిన గంధర్వపతికి వేగుటవినితా । రాగ
మున నేగి కాంచిరి । రాగమునం గొలిచి మనుఁబురాతనఖచరుల్ ॥ ఉ॥ కాం
చినఁ బొంగి వారొసఁగు కానుకలర్థిఁ బరిగ్రహించి మ । న్నించి పురప్రయా
ణమతి నిక్కనరేంద్రుఁడు మున్నగాఁ డటి । చ్చంచలవాహమై మణులచ్ఛా
యల దిక్కులలంకరించు హె । న్నంచు రథంబు చాంగుభళియంచు నకీబులు
మ్రోయ నెక్కెన॥ క॥ నందనయును చితరత్న । స్యందనమునఁ జనియె నత
ర్థి జనకుని బడిన । య్యిందీవరాక్షుఁడీగతి । మందరమున కెగయ గగనమార్గ
మునం దా॥ సీ॥ మండిగాలిడి దంతతుండాగ్రహతిఁ జించి జలధరాంభము
కరుల్ల ల్లులాడ । నహిమాంశుహయ హేషలాలించి చెవివంచి కెరలి వాజులు
బయల్గొరజఁ ద్రవ్వ । ధ్వజవాతహతిని నాఱవై వ్యత్తాగ్నులఁ జూఁడిపగలు
దివ్వెలవారువంజులెత్తఁ । బెట్టుల చప్పుడులాత్మభేరుస్వాయం గ్రాహపతి
రంభ ముఖముఖ్య ఖేచరుల క్రొసఁగు । జామరప్రభ గగనగంగామరాళి । చక చ

కభ్రమ మొదవింపఁ శంకరాద్రి। కాననము మోదిముందరాగంబు దాఁకఁ।
పోఁజువెట్టె తన్మూలబలము దొరలు॥ క॥ కుంజరశతాంగహయభట। రం
జితమై పైరజఃపరంపరలలమెన్। మంజులకాంతిఁగ సీసపు। మాంజిష్ఠముఁబో
లిగగనమంటపము మరేన్॥ తే-గీ॥ సౌరదిక్సరీతిదివిఁ దోడుఁ జూపినట్టి। దొర
లుగొలువంగ ఖచరేంద్రుఁడరిగి యరిగి। మింట గ్రహరాజుతనసగ మింట
వెలుఁగు। మంథగిరిఁ గాంచి పలికె నమ్మనుజపతికి॥ సీ॥ జరఠకచ్ఛపరాజు చ
రమాంగ గృహమేధి భోగివేష్టనరేఖఁ బొలుచు జాణ। కులములోఁ దరితీపు
గలిగి మించిన మేటిమై సాకు నెరసిన మాసటీఁడు। తొలి వేలుపుల వేలుపులఁ
బసుల్గొను తోఁడు గడలిరాయలలోఁతుఁ గన్న గబ్బి। సురరాజునకుఁ బాండు
కరిఁ జేర్చు మరకాఁడు కల్పకంబుల పంటకమ్మతీఁడు। కంటె మథితసుధాధౌ
తకటకజాత। చంపకవన ప్రకంపనాకంపవిసర। దఖరముఖరవమధుకర
ముఖరశిఖర। నందరసమందిరంబగు మందరంబు॥ శా॥ వైకుంఠాంగదహే
మమాతతవలద్వాతాశ నాకృష్టరే। ఖాకారంబుల చుట్టునంటి మొలనూలై
మేటిమొడ్డాణమై। శ్రీకారప్రభగంటిమై శిఖరిరాట్సింహాల్లసత్పట్ట
మై। యీకొండం గనుఁగొంటె మాయది పుడుర్ హేరాళపుంగాంతులన్॥
తే-గీ॥ వేదవేదాంతముల వేధ వెదకికనని। పద్మలోచను శ్రీపాదపంకరు
హము। లబ్జరేఖాంకితములవే యచలవంశ। వల్లభుని మేఘులా సీమ నెల్ల మె
ఱయు॥ ఉ॥ నాలుకబంతి వ్రేలఁ బడినంజున దోఁగి తమాలపల్లవ। శ్రీలహ
సింపనుబ్బికనుఁ గ్రేవల జేవురుపుక్కిలింపఁగా। వాలికమేఁపిఁ చెగయవా
డినమాల్యము వోలెనాదిమ। వ్యాళము దీనిపగ్గమయినట్టియవస్థఁ దలంతు నె
ప్పుడున్॥ ఉ॥ బిలముఖపక్కిసీధరణిభృత్పతి వారిధినిర్ఝరభ్రమిం। దల
ముగమున్న గ్రావిన సుధారసధారసుణంబునంజుమీ। పలితవికారదూర
నిరపాయసుఖస్థితిఁ గాంచె నాఁగఁ గో। మలపిచలచ్ఛిరోరుహతమాలవిసీలి
మరేఖ మెప్పెడిన్॥ చ॥ జదధిమథింపఁ జిక్కి సుధసౌరభమానుటఁ జావుఁద
క్కరో। పడకులనుండు ముగ్ధభవపాండిమ బొందులనంద మొందనిం। దడవి
మెకాలతోఁ గమపులై చరియించును మేఁతకై బయల్। వెడలి ఢులీకులీరశ
కులీముకరీముఖవారిజంతువుల్॥ మ॥ అనుచుం జందనపంకపంకిలతలంబై
కేతురుద్ధాతపా। ధ్వనిరుష్ణంబయి ముంచకోపరికుటీవాటీనటన్నర్తకీ। జ
నమైయూవరిసర్వతఃకలితవిస్ఫూతోరణస్రజ్ఞిబం। ధనమై యొప్పు పురంబు



Digitized by Google

పొచ్చి భవనద్వారప్రఘాణంబునన్॥ క॥ మంత్రులబాంధవభటసా। మంతులనాశ్రితులనిలిపి మహికాంతునిశా। కాంతమణికాంతికందళ। కాంతంబగు నెక్కు డోరనగరి విడియించెన్॥ వ॥ విడియించియనంతరంబయంతఃపురకాంతాకరాంతసంతన్యమాన మణిభాజననీరాజన మంగళంబులంగీకరించి ప్రియాంగనలసంభావించి మగుడ నాస్థానమండపంబున కేతెంచి మతంగమంకిమంకణ మందపాలమరీచిమాండవ్యమార్కండేయాదిమహామునులరావించి లగ్నంబునిశ్చయించి గగనచరజంఘాల కరప్రేషితలేఖతరులేఖాముఖంబులఁజిత్రరథచిత్రాయుధ చిత్రసేనాదులగుగంధర్వులనువరాహకరగజకర్ణసుకేతు మాణిభద్రప్రముఖయక్షులను రేవంతప్రముఖగుహ్యకులను మందారముఖ్య విద్యాధరులను బిలిపించిన యపూర్వకంబుగా విత్తాధిపతికి విజ్ఞాపనపత్రికలిఖయించి నిజప్రధానులంబంచి నలకూబరురావించెనంత॥ క॥ పసపులనలుఁగిడిరైదువ। బిసరుహాలోచనలు పెండ్లిపెద్దలయాజ్ఞన్। వసుధాధ్యక్షుబుభుక్షున। కసితాలకభరకుఁబేరఁటాంద్రోగిఁబాడన్॥ ఉ॥ మజ్జనమాడె రాజుగృహమధ్యములింపునవంపగుంపులై। గొజ్జఁగినీటివెల్లువలు గోవజవాజులనిగ్గుఁజూపఁజం। చజ్జరతాహికంచుకముచాయమణుంగులనొత్తెఁజెమ్మనీ। రుజ్జగిలన్వహించె మెయినూఁదినఁబాఱుదుకూలచేలముల్॥ చ॥ గరువునకొత్తచెంగలువకచ్చుఘుంటిచినమాలిఁజుట్టెఁజెం। దిరికెతెఱంగునంబసిఁడితీఁగలునించిన జిల్గుపాగబం। భరసభవాసనాపవనపారణఁదేల నలందెఁగస్తురి। న్మరకతమౌక్తికాదిమణిమండనమండితుఁడయ్యెనయ్యెడన్॥ మ॥ కదిసెన్ లగ్నమటంచు మంత్రులుదొరల్గంధర్వరాజాజ్ఞను। న్మదవేదండఘటాభటాశ్వరథసేనాజైత్రవాదిత్రసం। పదమీఱంజను దెంచికాంచిముదమొప్పంజేసిరారూఢుఁగాఁ। గదళీకాంచనకక్ష్యలన్మెఱయు లేఖస్వామిచౌదంతిపై॥ ఉ॥ అత్తఱిఁబట్టణంబువికచాంబురుహాక్షులుకౌతుకంబునం। జిత్తములుల్లసిల్లఁగయిసేసిగృహాంగణసౌధమాలికల్। హత్తినరేంద్రవీథిఁజతురంగబలంబులుగొల్వఁగామరు। న్మత్తగజంబుపైఁజనుకుమారశిరోమణిఁగాంచిరుబ్బునన్॥ ఉ॥ అంచెలుగట్టికాలితొడవు సైచననీవుగదమ్మప్రోదిరా। యంచలివేటసంగడములయ్యెను దయ్యమయేటివేడ్కనా। కంచుఁబదంబునన్మెరయుసందియయూడఁగఁడన్నిపోయివీ। తెంచెలతాంగి పౌరోత్తమూర్త

ఉన్నిభసాగరమేఘులావిభుల్॥ చ॥ వలపువవల్లవుండొకఁడువట్టిచలంబున
నేవదీనవై । యలుకలుదీర్చితీర్చియొకయచ్చరవచ్చినృపాలునన్నగ । ర్వ్వె
లువడిచూచెఁగాముకుఁడువెంటనెరానపుడాత్తఘుర్మమై। వెలవెలఁబాతె
దన్ముఖమువెల్వెలఁబాతెవితానసాబ్జముల్॥చ॥ చిలుకలకొల్కికల్కియొ
కచేడియనాటకసాలమేడపై। నిలువునవాడుచుండిధరణీపతిఁజూడఁదలం
చియంచున। న్నిలిచిరహింగనుంగొనుచునెయ్యమునందనువల్లియుబ్బికం।
చెలదెగిపడ్డకేతనముచీరచెఱంగునమూసెఁజన్నులల్॥ ఉ॥ కీరమనోజ్ఞ
వాణియొకకిన్నరికిన్నెరమీఁటిమీఁటియొ। య్యారపులీలనేగి వసుధాధి
పుఁగన్గొనెఁజిల్గుపయ్యెదల్। హారముచక్కఁబెట్టెడుకుచాహితహస్తము
పైఁడిగోళ్లపైం। సారతిసేయుదర్పకునిసంపఁగిముల్కులువోలె మించఁ
గల్॥ చ॥ పరవశదైన్యమాడుకొనుప్రౌఢలఁగానదుఘుర్మవారిచేఁ। గరఁగి
స్రవించుచిత్రకముగానదనాదృతవీటిపాటలా। ధరముననున్నమంటిన
విధంబునుగానదునవ్వుటాలకా। భరణముగొన్నఁగానదొకబాలనృపా
లునిఁజూచినివ్వెఱల్॥ చ॥ అలికులవేణియొక్కతెరతాంతమునందనయం
గవల్లికం। బులకలుచొక్కలేఁజెమరువుట్టఁగనేగినరేంద్రుఁజూడనా। పు
లకలుచొక్కలేఁజెమరువోవకయట్లనయుండెనిట్టిదాఁ। జెలువగువానిఁగ
న్గొనఁజెల్వకుఁజూపులుగావెమాటముల్॥ చ॥ అలరులబంతిజృంభికకున
డ్డముసేయుచుఁగర్ణపాళిపై। కలకలఁద్రోయుచుందరఁగలౌప్రమదా
శ్రులుగోటమీఁటుచుం। జెలిభుజపీఠినొత్తగిలి చిల్కనుదువ్వుచువాలు
గన్నుఁగ్రే। వలకుదధారచేరనొకవారవిలాసినిసూచెరాసుతుల్॥ చ॥ జి
లుగులఁబెట్టుచుందొడలఁజంద్రికపావడయంటమైతడిం। బెళపెళలేనిచీ
రగటిబింకపుచన్నులఁజేర్చికొంచువే। జలకములాడియాడియొకచానకర
స్థితకేశరైనృపు। న్వెలువడిచూచెలోఁబడితి నీకనిబాసకునిల్చెనోయ
నల్॥ మ॥ ఒకనేత్రాంబుజమొక్కగల్లమొకచన్నొయ్యారపుల్లీలవీ
ధికిఁదోఁపందలుపోరగానొకపురంధ్రీరత్నమీక్షించెరా। జకిశోరంబుఁదదీ
యులైవెలయుభావాలక్ష్మ్యులంజూచిత్య్రిం। బకభాగంబుమొరంగిమైత్రి
కిశివాభాగంబునేతెంచెనా॥ మ॥ కలయంగూర్మిఁజెమర్చునంగములలగ్నం
బైనసన్నంపుమం। జులకౌశేయమునంమమించుగమలస్తోమంబుచేఁజూచె
నె। కల్కలతాతన్వి చెలంగిపొంగుమదికాంతుల్దీరమేనెల్లఁగ। న్నులుగావిం

డికుమారుజవ్వనము చెన్నొంజూచు చందంబునఁ ॥ వ ॥ ఇత్తెఱంగున సంగరత
గునంతరంగంబులుంగల తురంగాత్ముల యపాంగంబులం దఱంగలించు
సితేతరతరళతరదృగ్గోచుల సభంగశృంగారరసవీచుల చాలునంబోలెఁ
బొమవంబడి యాలంబితచీనాంబర ప్రాలంబమాలికా చిత్రమ్ములగు నా
తపత్రమ్ములు మెఱయఁ బత్రమ్ములడిగ్గి దుర్గాధిపతు లేమేమయని త్రో
పుత్రోపాడు వీచువీచోపులచ్ఛామ్ములగు కౌముదీగుచ్ఛమ్ములు సంతరింప
నంతికవైజయంతికలం గ్రాలు వలువలంబోలఁయు చిఱుగరువలిందూలునీ
లాలకలయులకలుభయపార్శ్వ సముత్తుంగమత్తమాతంగ మదసౌరభసం
గిభృంగసంఘంబుల నెలయింప నింపారుకలపంబు లబ్బాటునంజేటులెత్తి
యొండొరులరొుత్తడింబొడిపొడివ్రై యెగయువిస్ఫురపరాగపూగంబు
చదల నెల్లెడను ల్లెడవట్టినట్టమరదట్టదట్టమ్ముగ సాగు నాగరులవాగారవమ్ము
లునిగుడ నెడవడకపొగడుపొగడికలకలకలంబులును బుంఖానుపుంఖశంఖభే
రీపటహకాహళ వేణువీణాదివాదనధ్వానంబునుగల మధురకిన్నరీనిక్వాణం
బులరాణంద్రాణచెఱుచువిన్నాణంబులుగొలుపు టెలుంగుల వెల్వుగాణ
లువాడు లక్ష్మీనారాయణులకల్యాణంపుపాటలం దీఁటుకొనుతిన్నని ర
వంబులంగలసిబలసికొను కోలాహలమ్ములిమ్ములతో సందడులనెడగలు
గంజడియు వేత్రహస్తుల ప్రశస్తతరపాహిహ్యాని నాదంబు సంబంధించి
పెంపొలయ నత్యంతకాంతంబై నిరంతరగతిం గ్రంతనడవనడ దివియపై
మకుటారవిందరాగంబులు వెలుంగ నలుగడలసామంతసందోహంబు గ్రం
దుకొన్న మందమందగమనంబునంజను బృందారకవేదండంబుపై నుద్దండ
తనుచ్ఛాయాకలాపంబు జంబేటిజంబాలకదంబకంబు డంబు విడంబింపఁ
దిన్ననిరవంబునంగలసి బలసినకోలాహలంబు హంసాది విహంగమహృ
దయంగమరావంబును బెడంగువడనడచు గ్రంతనత్యంత దర్శనీయంబులై
మెఱయుమంగళద్రవ్యంబుల నెడనెడం దీండ్రించుపుండ్రేక్షుదండంబు
లకడలఁగడలుకొను పసరుటాకులడాలు శైవాలంబు నంగంద గ్రందుగా
మందు చేదివియలు చెందొవలునుంగా బార్శ్వద్వయ సముత్తుంగమణిసౌ
ధవీథికారోదోంతరాళంబున గంధగజఘటాఘునాఘన శాంతికధూళిమా
గధప్రవాహంబునంగూలంకషంబగు నృపతిపథయము నాహ్రదంబుగగ
నగంగావగాహనాఖ్యాసంబున నిండుకొని పోపునదియునుంబోలెఁదనరఁ

Digitized by Google

ఘనసముద్దామతేజోభరంబునం జడిపిన మేరుగిరివోరుగుంబో లెం దీరుగ
ఁ భుజంగంబులం దాలుమాలుగా నిడిన తారతారంపుపంచసరంబులు దో
రంతరహారంబులు గేయూరహారంబులు గరకంకణ కురువిందకందళంబు
లుగటికనక మేఖలాఘటితంబగు చారుకరాచురీమరకతంపు పిడిమొలుం
గులుం దళుసి వెన్నెల క్రొన్నరువులఁ బోర సన్నగు నరపడుగు జిలుగు కంచు
కంబున మించి వెలుపలం దోఁప మంచుగవిసిన సరోహణ మహీధరంబునుం బో
లె రాజభవనాంగణంబు చేరవచ్చె నంతనక్కడ॥ ………………… *
క॥ కాంతాకదంబకిసలయ। కాంతకరావర్జ్యమానకనకఘటీని। ర్యాంత
సుగంధిజలంబుల। నింతిజలకమాడి జిలుగు నిడితడి యొత్తెన్॥ చ॥ తళుకుదు
కూలశాటికటిం దాల్చి పటీరము లందిహారకుం। డలమణిహారిహార్యరశనా
కటకాంగుళిముద్రికాదిభూ। షలు దొడిపారిజాతవికసత్ప్రసవాఢ్యళిఁ బూ
నియొయ్యన। వ్వాలఁది వివాహవేదినలివేణులు దేఁజను డెంచె సిగ్గునన్॥ తే-గీ॥
ఇటగృహద్వారసీమకు నేగుదెంచు। నాకుమారునకిందీవరాక్షుఁ డెదురు
చనిమరుత్కరిడిగ్గి వందన మొనర్చి। నతనిదీవించి హితమంత్రియుతము గాఁ
గ॥ వ॥ భూసురాశీర్వాదనాదంబులు రోదసి నిండ నభ్యంతరగృహంబున
కుం దోడ్కొనిపోవునప్పుడప్పుడమిఱేఁ డెడనెడం బుణ్యాంగనలొసంగు నీ
రాజనోపచారమ్ములాదరింపుచుఁ గభ్యంతరద్వారదేశంబుల మంగళా
ర్థంబుగా నిడినపూర్ణకలశముకురాదిపదార్థంబులఁ గనుంగొనుచుఁ దోరణ
స్తంభాయమానరంభాతరుకిసలనూత్నాలతాల వృంతానిలంబులఁ గుంత
లంబులు చలియింప మంథరగతిం గింపురుష వృషభుండగు గంధర్వరాజప్ర
ధానుండాసంగుకై దండఁ గొనియల్లనల్లన నడచి పురోహిత బ్రాహ్మణబం
ధుపురంధ్రీసందోహనీరంధ్రంబై వైవాహికక్రియారంభసంభారసం
భ్రమద్రంభాదిమరుద్రంభోరువులకలికినును సోగ పలుకుల కలకలంబు
నగొలగొలమను కౌతుకాగారంబు సొత్తెంచి॥ చ॥ ప్రభలు నభోవిటంకము
నభానుమరీచులఁ బ్రోదిసేయఁగా। స్తంభనిభమూత్నరత్నపరిశోభితమై గ
రుడాశ్మవేదిరు। గ్విభవము పొల్పుగుం జవికవిభ్రమపాదసువర్ణపీఠిపైఁ।
బ్రభుతదలిర్పమామ వనుపన్వసియించెనుదంచితస్థితిన్॥ క॥ విధియుతము
గఖచరుఁడవ। న్యధినాథునకొసఁగెఁ బసిఁడిహరివాణమున। న్మధురమఘు
భుగ్వీదధి। మధురసనంపర్కమైన మధుపర్కంబున్॥ తే-గీ॥ అంచితా

Digitized by Google

కృతిసాత్కరించినట్టి। రమకుఁబ్రతివచ్చుసురమనోరమమనోరమ
యనుదానిననుంగుజామాతఁగైట। భారిసరిగాఁగనర్చించిధారవోసె॥క॥
తదనంతరంబహర్షము। పొదలుమదిన్మెట్టుబ్రాలవుట్టికలరొడం। గదియం
బట్టినపెండెరఁ। గదియించిరిబంధుజనులుగన్యావరులన్॥ ఉ॥ అప్పుడుతూ
ర్యములమ్రోయనమ్మిథునమున్విలోకనస్పృహం। దెప్పలఁదేలవంపఁబడు
తెల్లనిచీరతెరంగ్రమంబునం। గొప్పమొగంబునట్టుచనుగొండలుదోఁపల
తాంగివోలెఁజె। ల్వొప్పతిలన్సుధారసపయోనిధిపెండెలఁబుట్టునిందిరన్॥
చ॥ కటకరవంబుబోరుకలుగన్రమణుల్తెరచీరవంచినం। దటుకునరాజు
మోమెదుటఁదారసమైనలతాంగినేత్రము। ల్పటులతలజ్జఁదల్లడిలెజాల
రిచేవలఁబాసిధాత్రిపై। నటునిటుమిట్టిమిట్టిపడునంబుచరంబులువోలెన
త్తరిన్॥ మ॥ అవనీశత్రిదశేంద్రుచూపుబరికన్యాగండపాళిద్వయీ। న
వలావణ్యరసంబుఁగొల్లగొనియంతంజెంతఫాలంపురా। జువిలోకించిచ
లించిగైకొనినయాసొమ్మెల్లఘర్మాంబుకై। తవమొప్పన్వెసడించితూతెఱఁ
గబరీతాపింఛకుంజాంతమున్॥ ఆ- గీ॥ రాజుచూడ్కికపుడురాజీవముఖ
చూడ్కి। యెదురుకొనియెలజ్జఁగొదికికొదికి।జడిసిజడిసిజన్నుసంభవాం
భోవేణి। కెదురులెక్కమీలకొదమలనఁగ॥ మ॥ తనుమధ్యత్రివళుల్న
టింపనిలమీఁదన్మెట్టియల్లోత్రివఁగాఁ। గనుపాపల్పయిఱెప్పలంగడయను
త్కంఠాగ్రమైనిక్కనా। ధునిమాలిందలఁబ్రాలువోసెనవలాదోర్మూల
కూలంకష। స్తనవిస్ఫూర్తికిసందిదండలధళల్సాహాయ్యానినాదంబిడన్॥చ॥
ముడివడుగంకణప్రభలముత్తెపుసేసలుదోయిలించియె। త్తెడుతఱిబాహు
మూలకుచదీప్తులపైఁబతిదృష్టిపర్విసం। బొడమినలజ్జఁబాణియుగమున్వెస
వంచియపాళిమీదికై।పొడవునఁజల్లెలేనగవుపాల్తుకఱెప్పలనప్పళింపుచున్॥
క॥ సకలక్ష్మాపతియిడఁగా । మ్మకచంబులనుండిరాలెమౌక్తికములుసా।
త్త్వికజనితగండఘర్మాం। బుకదంబాసారగరిమఁబునరుక్తములై॥ క॥ పతి
వతిపైనిడుముక్తా। వితతివడందొడఁగెవడిభవిష్యత్పురుషా। యితనిర్దయర
తిరభస। చ్యుతసితకబరీప్రసూనసూచకమగుచున్॥ శా॥ కల్పాంతంగళ
సూత్రమున్మరధిశంఖశ్రీలకున్నెమ్మల । న్నట్టంజాలెడుకంఠపీఠినిఖిల
క్ష్మాభర్తశోణద్యుతు। ల్గట్టంబైనఖకోరకోత్కరముతద్గ్రైవేయహేమ
స్ఫుర। త్పట్టస్థాపితపద్మరాగములఁబంతంబుల్విడంబింపఁగాన్॥ క॥ అట్టి

Digitized by Google

రొడఁజెండ్లిపనులం | దిట్టలగుపురంధ్రులచటనిలిపిరివహ్నిం | బెట్టిరిమణి
పీఠిసురీ | పట్టము పైఁబఱచి రందుఁబతియును సతియున్ || క || ఆశువ్యజహు
తహరితశ | మీశాఖాశకలనినదమేదురవిశదా | భీశుజ్వాలాజాలహు|తా
శక్రోడమున వేల్చిరాహుతు లెలమిన్ || తే- గీ|| తోయజామోదలాజలు
దోయిలించి | ప్రమదమున వేల్వ నొకకొన్ని చెమటనంట | వ్రేళ్లఁగనుపట్టె
గంజాయవీతిహోత్రు | నాలుకలు సాటిరాకున్న నవ్వెననఁగ || తే- గీ||
స్తనగుళుచ్ఛవధూదేహదాడిమీల | తామతల్లికపై హోమధూమమడ
రెఁ | గర్తకభిమతరతిమహాఫలవిపాక | మగుటఁగోరిఘటించు దోహదము
నంగ|| మ|| జగతీనాథవతంసమానతశిరస్సమ్మేళనన్నొయ్యవుం | జగడంబు
ల్ప్రియమొప్పమాన్పెడుతలంజంచత్కిరీటాగ్రర | త్నగణస్పర్శసహం
బుగావలసియోనాఁగోర్కిదైవారన | మ్మగువంబాదతలంబువట్టిసనెక
ల్మట్టించె మోదంబునన్ || క|| కడునవ్వింపుచుఁజెలఁగులు | ముడివెట్టం బే
రటాంత్రముదితకనుబోమల్ | ముడివెట్టె నాలిసిగ్గున | ముడివెట్టె నా
రిచెఱుకు మోసునమరుఁడున్ || సీ|| పరిణమించిరిధరామరపురంధ్రీహస్త
ఘటితచేలాంచలగ్రంధికలనఁ | బరిపూర్ణనిష్ఠఁగొల్చిరిప్రదక్షిణపూర్వ
వినతి నాలుకలార్చు వేఁడివేల్పు | వీక్షించిరుడువీధినక్షీణసుస్థితిస్థాయిఁదో
షితరమాధవునిధ్రువునిఁ | బరిణయప్రాప్తసప్తర్షిప్రియాప్రేత్యసా
ధ్వాదరుంధతీసతి కెరఁగిరి | సకలసంయమిగణనమస్కరణకృత్య | మాచ
రించిరతదీయహస్తాభిమంత్రి | తాక్షతలు మాలిఁదాల్చిరత్యాదరమున | దం
పతులు బంధుకోటికుత్సవమెలర్ప || ఉ|| కూరిమి మంత్రితోడన లకూబరుఁ
డేకతమాడి పెద్దబం | గారపుఁగోరఁగల్పవనిజానికాంతములైన చీరలున్ |
హారవిభూషణావళియు నమ్మిథునంబునకుం బ్రియంబుతో | నారదమాని చే
తనదనంజదివించెఁగుబేరుపేరుగాన్ || క|| కలిమి మెఱయంగమఱియుంగ
లబాంధవులొసఁగిరపుడు కాంచనమణిభూ | షలుఁజీరలు నరపతికి | న్వె
లఁతికి నుడుగరలు ముదము వొదలఁగనంతన్ || సీ || పొగడరూవంటికంపుల
మొదాంబువులును మధువర్ణదంతశంబములు మెఱయ | భీకరస్వరచారుబృం
హితంబులు ఘనాంగారకగ్రహకాంతికన్నులమరు | నిలఁజొట్టువడుతుండ
ములమించిపూర్వాంగమెత్తరంబైపిఱుందతమిల్లఁ | గటములుత్కటము
లైనిటలములుబ్బటువులై సిబ్బెంపుమొగములనుబ్బు మీఱ | స్వర్ణకక్ష్యాంతు

Digitized by Google

శస్త్రాస్త్రశరధిశార్ఙ్గ। ఖేటకధ్వజఘంటికాద్యలంకృతులు చెలువ। మెసఁగు
గంభీరవేదిభద్రేభశతము। నల్లునకునిచ్చె గంధర్వవల్లభుండు॥ శా॥ ఉర్వీ
జానికి మామయిచ్చె శిఖిపింఛోద్భాసివర్ణంబు చే। నర్వాచీనఘనాళిరోహి
తసహస్రాకీర్ణగామింటభూ। షార్వస్తోమము చిత్రయానములనాటా
డించు గాంధర్వగం। ధర్వవ్యూహముదీప్తిచండమణికాండస్వర్ణసన్నా
హముల్॥ క॥ తళతళనితరణిమెఱుఁగులఁ। దలతలమనుమణులమెఱసిత
లఁదినచోటన్। నిలుచువిమానము ఖేచరి। కులతిలకుఁడు కూర్మిపెండ్లికొడు
కునకొసఁగెన్॥ వ॥ మఱియు రజతమహారజతశయ్యాసనభాజనడోలాక
లాచికాఘటికాహావీటికాపేటికాదిగృహోపకరణంబులును మరకత
కురువిందపురుషరత్నపురందరమణిమౌక్తికాదిమహారత్నఘటిత కటకతు
లాకోటికంఠికాంగదైకావళికాంచికోర్మికాదికలాపకలాపంబులును విచి
త్రనేత్రపేశలకౌశేయచీనాంశుక దట్టంబులం బెట్టినట్టి పెట్టియలును న
మాల్యాగురుమృగమదసంకుమదకుంకుమపటీరకర్పూర హిమాంబుపూ
రంబులును దట్టపునుంగునగలుసత్తును మంచిగందవడిచాదుదయ భాస్క
రంబులోను గాఁగలపరిమళద్రవ్యసంభారపరంపరలను జవ్వనంపుఁగ్రొ
వ్వునవివ్వటిల్లి మవ్వంపువాతెఱలువివ్వనవ్వునుసోఁగ వెన్నెలలం గలసి
పిసాళించు చంచలదృగంచలప్రభలం బచారించి మెఱుంగుఁజన్నులగన్నె
తమ్మిమొగ్గలవన్నె నటమటించి మెఱుంగుతుమ్మెదవన్నె పెన్నెఱుల నట
మటింపు నెన్నడుములు విన్నువెన్నుదన్ని బటువుమిగిలి విటనికాయంబురా
యిడెకపడి పుటపుటనైన కూలంకష చాటువులమాటకారితనంబు మెఱసి
నాగరికపుఁబనులగరగరికల గళరవచ్ఛలాలాపాచరణంబుల రవణంబుల
మిసమిసలఁబసగలిగి కులుకులరసికజనంబుల మనంబులమరులుకొలుప
జాలిసురుచిరాభరణభూషితంబగు పరిచారికాసహస్రంబును గూఁతున
కునరణంబుగానిచ్చె మఱియును॥ సీ॥ అవనతాంగుష్ఠాగ్రహార్యనిర్యద్ర
త్నఖనిఘనాంతరితశృంగాటకములు। మదముదావహదివ్యమైరేయధౌ
రేయుగోత్రభిద్విటపినిష్కుటయుతములు। మహిళాకదంబడింభగ్రా
హ్యాగ్రహచరన్మృగనాభిసౌరభ్యనిర్భరములు। ప్రఖరాఖునఖరధారావి
దీర్ణోద్దీర్ణసౌవర్ణమృత్కీర్ణజాంగలములు। కోకకలహంసముఖరితాబ్జాకర
ములు। సిద్ధచారణగంధర్వసేవితములు। మందరద్రోణిఁగొన్నగ్రామ

Digitized by Google

ములుగూర్మి | తనయపసవునకొసఁగెగంధర్వవిభుఁడు॥ తే-గీ॥ పౌరయా
త్రికసురసిద్ధచారణాహి | యక్షగంధర్వసాధ్యవిద్యాధరులను | నిజపురం
బులకనిచెనిందీవరాక్షుఁ | డుమగరలొసంగివిభవంబుగడలుకొనఁగ॥ వ॥
అనినవిని జైమినిమునీంద్రుండు మీఁదటివృత్తాంతంబానతీవలయునని యడు
గుటయును॥ మ॥ అతులక్షాంతిగభీరభీరహితచిత్తాంభోజభోజక్షమా | ప
తివిద్యాపరిపాకపాకరిపుశుంభద్భోగభోగాసిప | త్రితరఃస్ఫూర్త్యను
భావభావభరితశ్రీకాంతకాంతారపా | తితకాళింగకులేశలేశతరవృత్తి
క్షీణవైరివ్రజా॥ క॥ నాగాంబాసుతజితకద | నాగతమదనాగసంగమా
నూపగృహా | భోగాభోగపురందర | భోగీంద్రశయానపురుషపూజా
ప్రవణా॥ మాలిని॥ సరభసజయధాటీచండవేదండకోటీ| కరవమథుహి
మానీకంపితాశావధూటీ | పరమహిదహసంతీబావభాగ్భూరితేజః | పరు
షదహనకీలాప్రస్ఫురచ్చక్రవాళా ॥ .............................. *

గద్య॥ ఇది శ్రీమదాంధ్రకవితాపితామహసర్వతోముఖాంకపంకజా
క్షపాదాంబుజాధీనమానసేందిందిర నందవరవంశోత్తంస శఠగోపతాప
సప్రసాదాసాదిత చతుర్విధకవితా మతల్లికాల్లసాని చొక్కయామా
త్యపుత్ర పెద్దనార్యప్రణీతంబయిన స్వారోచిషమనుసంభవంబను మ
హాప్రబంధంబునందుఁబంచమాశ్వాసము. .............................. *

మనుచరిత్రము - పంచమాశ్వాసము.

సంపూర్ణము.



Digitized by Google

శ్రీరస్తు.

## మనుచరిత్రము - షష్ఠాశ్వాసము.

శ్రీకృష్ణరాయమనుజేం। ద్రాకాంతాపంచబాణనరసింహధరీ। శ్రీ
కాంతగర్భవారిధి। రాకాహిమధామకర్పరదళవిరామా॥ వ॥ అవధరిం
పుము శకుంతంబులబ్బాదరాయణాంతేవాసికిట్లనియె నంతనొక్కనాఁడు॥
సీ॥ పాండురప్రభఁ గ్రిందువడినచీకటివోలె జిగి నొప్పు నీలంపుజగతి మెఱసి।
యౌన్నత్యమున మ్రింగినట్టిసింగులఁ గ్రక్కుకరణిధూపము గవాక్షముల వె
డల। ధారుణీసతిసుగంధద్రవ్యములు దాఁచునరలపేటిక వోలెఁ బరిమళము
ల। నెలవులై చెలువారునిలువుల విలసిల్లి కోణిగెఁ బారావతకులము వదరఁ।
బసిఁడినీటలిఖించినప్రతిమలమర। నీఁగవ్రాలినయందంద నెలుఁగులొసఁ
గు। నట్టిసకినలమంచములాదిగాఁగ। మెఱయుబరికరముల నొప్పు మేడమీఁ
ద॥ క॥ రమణుఁడొకఁడకనుపమనో। రమకున్మజ్జనముదీర్చిరవరవకచపిం। ఛము
నకుఁ గాలాగరుధూ। పము వెట్టిజవాదినంటువాపి నిపుణతన్॥ సీ॥ చెంగల్వ
పూదండఁ జేర్చి పెంచెఱుముపై ఘనసారమునసూసకము ఘటించి। పన్నె
టితోఁ గదంబము నేసి మృగనాభిఁ బూసికుంకుమ సేసబొట్టుదీర్చి। విశదము
క్తాదామరశనఁ జందురుకావివలిపెపువలువపైనలవరించి। యఱుతవెన్నె
లఁగాయుహారమొక్కటిఁ బెట్టి మణులసొమ్ములమేనమట్టుపఱచి। కన్నుఁగ
వఁ గెల్పి డాకాలఁ గట్టెనసఁగ। ఘల్లుఘల్లునఁ బెండెంబు గండుమీలు। గదల
నల్లననడిపించి పాదివి తెచ్చె। నెచ్చెలులపిండు యువతినానృపతికడకు॥ క॥
తెచ్చుటయుఁ గేళిభవనము। చొచ్చె నెచారదోయనంగసుతులనీడం। జొ
చ్చిపయిఁ గొప్పదోఁపఁగ। నచ్చెడియతలుపుదండ నల్లననిలిచెన్॥ క॥ తదనం
తరంబ బోఁటులు। చదరులనగవులను బ్రొద్దుజరిగినగేళీ। సదనమునొక్కొ
కపనినెప। మొదవఁగ వెడలుటయుఁ జిత్రము[illegible]॥ సీ॥ దట్టంబునీకట్టి
నట్టిచెంగావికి బాగుగాదని కేలఁ బైఁట నిమిరె। గోరంటగోళ్లనిక్కువపు
కెంపోయని చెయిపట్టినయమున సెజ్జఁ జేర్చె। నగరుధూపము చేతనయొ్వ

Digitized by Google

తనూవల్లి సెకసోఁకెనని యెదఁ జెయ్యి వెట్టె । మృగనాభి కామకరికలఁ గ్ర
ముమించెనని మూరుకొనుచుఁ జుంబన మొనర్చె । హారమణులిటఁ జూపు నా
యఱుతనున్న । హారమణులకుఁ గాంతిసీడా నెకావె । యనుచు నక్కునఁ
గదియించు నానెపమునఁ । గంపమునఁ బొందు సతి మేను గౌఁగిలించె॥ వ॥ అ
ట్లుగవయం దమకించి త్రస్తరులఁగు స్తరింప నింపుగలిగియు మును మున్న మ
నంబునం బొడమియుండు నడ లప్పుడు తలంపునం బాఱిన సమర్థుండగు నతని
చేనవిదీర్పించుకొనంగలయది యై నవోఢ గావున మాటలం దేటపడం జెప్ప
శంకించి స్త్రీస్వభావంబునం దొఱఁగు కన్నీరు కంకణక్రేంకృతులు మీఱఁ
గోరఁ బాఱఁ మీటుచు నూరకయున్నం గనుంగొని యవనిపతి పుంగవుండం
తరంగంబునం జెంగలించు కౌతుకాంకురంబు కరుగుపడ వెఱగుపడియుద్వే
గసమన్వితుండై సంభ్రమింపుచుఁ జెక్కుటద్దంబులు నెక్కొకురులు చక్కం
ద్రోయుచుం దోయజాక్షీ యక్షయానంద సంధాయకంబగు నిట్టిక్రీడా
సమయంబున వగపునకుం గారణంబేమి నాయెడం గల్లయే మేనియుం బాటి
ల్లను గదా యెవ్వరే మప్రియంబు గావించిరె తెఱఁగింపు వారిం దండించెద
నేమి సాధింపవలయుఁ జెప్పు మదివేధ చేనున్న సాధించెద మదీయంబులగున
ర్థజీవితంబులు భవదధీనంబులు ఉమ్మలిక యింతయేటికనుటయు నబ్బోఁటి
గ్రేఁటుచు నిట్లనియె॥ ఉ॥ అక్కట నాయెడన్మిగులనక్కఱగల్గి చరించు నెచ్చె
లు । ల్పిక్కమునీంద్రశాపహతిఁ జెందిన నర్ధమరోగబాధలం । బొక్కుచు
నున్నవారు వనభూములఁ దద్దశమాన్ప వేని నా । కెక్కడి సౌఖ్యమన్నఁ దర
లేక్షణఁ జూచి స్వరోచియిట్లనున్॥ క॥ పరితాపమింక నేటికి । హరిణాక్షిమ
దీయసంచితాయుర్వేద । స్ఫురణమునఁ బరిహరించెద । నరుదనఁగ భవత్స
ఖీజనామయభరమున్॥ క॥ నావెనుక రమ్ము నీసఖు । లేవనమున నున్నవార
లిపుడ చికిత్సం । గావింతు ననుచు రయమున । నావనితయుఁ దాను నచటికరి
గి యొకయెడన్॥ ఉ॥ ఆరజనీశబింబరుచిరాస్యలఁ గాంచి తదామయవ్యథా।
భారము మాన్ప గాఁద మిన్నపాలుఁడు తత్కలధౌతగోత్రకాం । తారపదం
బునం దుపచితంబగు నంచనుదత్క్రియోచితా । హారము నెమ్మినిచ్చుచున
నామయ ధన్యలఁ జేసె వన్నెగాన్ ॥ శా॥ ఆదివ్యౌషధరాజి వేఁదమమహా
వ్యాధివ్యథ ద్దీరిన । నెమ్మోదంబందిల తాంగులంబుజకలంబున్నవ్వు గద్దెమోయి
తో । సౌదామిన్యభిరామదేహరుచితో సంపూర్ణచంద్రానన । శ్రీదర్పో

Digitized by Google

న్నతితోఁజెలంగిసురనారీసూనుఁగీర్తింపుచున్॥ క॥ మాకుపకారమొనర్చి
తి। నీకుంబ్రతిసేయనెట్లునేరుతుమైనన్। లోకోత్తరమావలనం। జేకో
నుకార్యములుగలవుచెప్పెదమెలమిన్॥ క॥ మునుమాదగువృత్తాంతము। వి
నిపింపఁగవలయునీకువిశ్రుతముగభూ। వినుతవినుమనుచునందొక। వనజే
క్షణవలికెమధురవాగ్జితశుకియై॥ తే-గీ॥ అనఘమందారవిద్యాధరాత్మభ
వను। ననువిభావసియండ్రుగంధర్వవరులు। తెలిసియుండుదునిమ్మహీత
లమునందుఁ। బరగుమృగపక్షిజాతులభాషలెల్ల॥ క॥ అమ్మేటివిద్యనాచే। ని
మ్ముగనంతయునెఱిఁగినృపనన్నువివాహమ్మగుమనవుడురెండవ। కొమ్మ
మదింబ్రేమగడలుకొననిట్లనియెన్॥ ఆ-గీ॥ పారుఁడనఁగఁబరగుబ్రహ్మర్షి
మాతండ్రి। యతఁడువిద్యలెల్లనభ్యసించి। తపమునిచ్చసేయఁదలపోసికీ
రభృం। గాలిరమ్యమైనయాశ్రమమున॥ మ॥ ఫలమూలచ్ఛదనాంబుభు
క్తిపవనాభ్యాసక్రియాయుక్తిని। ర్దళితాంతర్గతశాత్రవప్రకరజాగ్రద్గ
ర్వసర్వస్వుఁడై। చలికిన్వానకునెండకున్మనమునుత్సాహంబుగానీకకం। ద
ళితానందమునమ్ముకుందచరణధ్యానావధానంబునన్॥ క॥ అంగుష్ఠమునిల
మోఁపిప। తంగునిపైఁజూపుసాఁచిధగధగదర్చి। స్తుంగతనింగులునాకెడు।
నింగలములునాల్గుదెసలనిడుకొనికడఁకన్॥ క॥ సురగరుడయక్షరాక్షస। న
రకిన్నరసిద్ధసాధ్యనాగోత్కరమి। ట్లరుదనఁగఁదపమొనర్చెం। బురుహూ
తుఁడుదానన్నాత్మఁబొడమెడుభీతిన్॥ క॥ తనయొద్దఁబుంజకస్థల। యనున
చ్చరలేమయున్ననమ్మునికడకుం। జనుమనియనిపినఁబతిశా। సనముశవనికే
గుదెంచెసంభ్రమలీలన్॥ చ॥ చిలుకలుముద్దుపల్కులకుఁజేరఁగరానెఱివే
ణికాంతికి। న్నలయుచుఁబైపయిన్మధుపమాలికవాయకసంచరింపఁగా। న
లసవిలాసయానమునమ్మునిపాలికివచ్చెవేల్పుతొ। య్యలినునుసానఁబ
ట్టిన యనంగుని మోహన బాణమోయనన్ ॥ వ ॥ ఆసమయంబున॥
చ॥ అనువగసుళ్లనెప్పమలయానిలవాహమునెక్కి-తేంట్లన। ల్లిననిడువా
గెఁబూనిలవలీనవవల్లికలెమ్మెసొమ్ములై। పనుపడఁజెట్లువట్టిమనుప్రాఁతద
శమ్ములతోడఁదోలెనా। మనిదొరమందురాజుమఁడిమంచగఁగోయిలగంట
మ్రోయఁగన్॥ సీ॥ సోనదేఱిసొటమఱించినెరవాసినయట్టియాకురాలు
పుగండ్లయందుఁదొరఁగి। యతిబాలకీరచ్ఛదాంకురాకృతిఁబొల్చికరవీర
కోరకగతిఁగ్రమమున। నరుణంపుమొగ్గలైయరవిచ్చిపికిలియాఁకలదండల

Digitized by Google

ట్టుగుంపులయిపికప| రేఖలేర్పడకవర్థిలి వెడలై వ్రేళ్ళపసరువారుచునికఱ
బసరుకప్పు| పూఁటపూఁటకు నెక్కుఁగప్పునకుఁదగిన| మెఱుఁగు నానాటికిని
మీఁదగిలికొనంగ | సోఁగవైయాకు వ్రాలంగఁ జొంపమగుచుఁ| జిగురుద
ళుకొత్తెఁదరులతాశ్రేణులంత|| క|| హిందోళంబునఁబాడిరి | బృందారక
సతులువిరహిబృందార్తిఁగఁద్రెఁ| జెందెటులువాసంతిక | విందునఁబిక
శిశువుదాదివెడలందోలెన్|| సీ || చలిగాలిబొండుమల్లెలపరాగము రేఁచి
నబిడంబు సేసెవెన్నెలరసంబు | వెన్నెలరసముబ్బి వెడలించె దీర్ఘికాకుం
దసౌగంధికమధునదంబు| మధునదంబెగపోసె మాకందమాలికాక్రీడాను
షంగిభృంగీరవంబు | భృంగీరవంబహంకృతిఁదీఁగెసాగించెఁబ్రోషితభ
ర్తృకారోదనముల | విపినవీథులనే తెంచెఁగుపితమదన | సమదభుజనతసు
మధనుష్టాంకృతములు | సరసమధుపాననిధువనోత్సవవిలీన | యువతియువ
కోటికోరికల్చివురులొత్త|| క|| అత్తఱిమురిపెపునడఁజెలి | కత్తియగమి
గొలువమృదులకలభాషలఁద | ళ్కొత్తెడువెడనగవులతోఁ | జిత్తభవుం
డార్వననలుచిదుమునెపమునన్|| చ || అలకనిజేబులోఁగుసుమమర్దినపా
వడదోఁపఁగొప్పుచెం | గలువలవల్పుఁజన్నుఁగవకస్తురితావియుఁద్రస్తరిం
పనం | దెలరొదమిఱఁబెన్నిధిగతిన్వ్రితికింబొడగట్టెవేల్పుఁదొ | య్యలిచి
ఱుసానఁబట్టినయనంగునిమోహనబాణమోయనన్|| తే-గీ|| అత్తెఱంగు
ననదరిపాటూరజంపు | వన్నెఁబొడకట్టితాఁబాడుసన్నఱవళి | పాటలళి
ఝంకృతిశ్రుతిఁబాదుకొనఁగఁ| జూడకయచూచుచూపుతోసుడియుటయు
ను|| చ|| తలకొనిదానితమ్మలపుతావియుమోవియుఁగౌనుమేనున | గ్గలపు
మెఱుంగులీనుతెలిగన్నులుచన్నులుభృంగమాలిక | గ్గెలిచినయాఱుతీరుద
గునెన్నడలుందొడలున్వివేకముం| గలఁపఁగఁగాంచిపంచశరకాండవిఖండి
తధైర్యసారుఁడై|| క || మేనుగరుపాఱఁదమిన | మ్మౌనిజపముఁదపముఁద
న్నుమఱచియనంగ | గ్లానిఁబడికదిసివడఁకుచు | హీనస్వరమెసఁగఁబ్రోవ
వేనన్ననుచున్|| తే-గీ|| చెయ్యిపట్టినమాత్రానశిరమువంచి| యవశచం
చానఁబై వ్రాలునవ్వధూటిఁ| బర్ణశాలాంతరము సేర్చి బ్రాహ్మణుండు|
కెరలుగోర్కులఁగందర్పకేళిఁదేలె|| క|| తపమంతయుఁబొలివోవఁగ| నపు
డన్నియునుజ్జగించియయ్యంగనతోఁ| దపసిమనోజక్రీడా| విపులైశ్వ
ర్యంబులనుభవింపుచునుండెన్|| క|| ఈరీతిఁగొంతకాలం| బారామమహా

Digitized by Google

మహీధరారణ్యములం । దారామవలలఁదగిలివి । హారమునలుపంగగర్భ
మైతటియగుడున్॥ క ॥ అంతననుఁగాంచియదివిపి । నాంతరమునఁబాఱి
వైచియరిగెగృహార్ద్రి । స్వాంతుఁడగుసంయమీంద్రుఁడుఁ । చింతింపకపో
యె నేమిచెప్పదునధిపా॥ వ ॥ ఇట్లువైచిచనుటయునాఁకటంగటగటంబడు
చుండితీంద్రించుశశిమండలంబున వెడలు శిశిరకిరణప్రణాళికామిళదమృ
తరసగ్రాసంబునం జేసికొన్నిపూఁటలంబుటపుటనై నన్నుం గనుంగొని
మునీంద్రుండుప్రియంబందినిజాశ్రమంబునకుంగొనిచని శశికళాసంవ
ర్థితనగుటం జేసి నాకుంగళావతియను నామంబిడి పెనుచుచుండ నేనునజ
నకసేవాపరతంత్రప్రవర్తిల్లుచుండెడునంత॥ క॥ ఎవ్వరుచూచినఁజూపులు।
చివ్వకుఁబడనడఁగినడుచుసిగ్గుననెుఱపై । రవ్వకుమొదలగుపావపు । జవ్వ
నమెదిరించెజిగియెసఁగనామేనన్॥ శా ॥ ఆవేళంబోడగాంచిఖేచరుఁడొ
కండాసక్తిదేవాపిసం । జ్ఞావంతుండుసబాంధవుండగుచునిశ్శంకన్నను
న్వేషువాఁ । డైవాచంయముఁడగ్నికార్యనిరతుండైయున్నచోఁబర్ణశా।
లావాసంబునకేఁగుదెంచినిజభావాకాంక్షసూచించినన్॥ సీ॥ శిఖిపింఛఖ
శపరిష్కృతములై సేవంతివిరులతీరగుశిరోవేష్టనములు । నెఱగంటిచూ
డ్కిఁడాయెతులబాహులువంచినారార్చుచల్లార్చునారజములు। కాదంబ
రీగంధగర్భంబులైవల్చుఘనసారమిళదాస్యగంధములును। దరహాసములఁ
దోఁచుతాంబూలసేవాంధకారితాధరరదక్షతులయొఱపు । చిటులుగం
దంపుపూఁతలుజిహ్వకలకు। ననుపునెఱవాదిబంటుపంతపుఁబదరులు।ఘన
మగుజుగుప్సబెనుపనజ్జనముసూచి । ఋషిమనంబునఁగడునసహ్యించుకొ
నుచు ॥ శా ॥ ఆహాధన్యుఁడనైతిమద్విమలవంశాచారవిద్యాతప । శ్శ్రీ
పొఱామాదులు నేఁడుగాతుదఫలించెన్నాగవాసంబుమ । ద్గేహశ్రోణి
కిబిడ్డవేఁడుటకునేతేఁగాంచుటన్బ్రాహ్మణిం । కోహోచాలుఁబోకా
లిపోయెదరోపోరోనోటిక్రొవ్వేటికిన్॥ క॥ మీతరమువారలేతఱి। నేత
ఱితనమునఁదపస్విగృహకన్యకల । న్వ్రతభయవృత్తివేఁడిరో। కౌతముఁద
ఱింపకారక్రొవ్వులటంచున్॥ క॥ వసుధేశముఖ్యుఁడుస్సిన। పసరముక్రి
యఁగెరలితిట్టఁబకుఁనఋషివా। రుసురుసునివెడలిపోయిరి। ముసలిగదా
పుట్టినిల్లుముఖోష్టతకున్॥ వ॥ అట్టియెడందననమనోరథంబుసఫలంబగుట
కుఁగ్రోధాంధుండైనన్నునభిలషించుగంధర్వుండిట్లనియె॥ శా॥ నీవైశిష్ట్య

ముత్తిట్టులన్మేలయిన నేనీకంటె నేఁడమ్మవే। యీవేకన్యకనీవుగాకమఱిమ
ద్వృత్తాన్వయాచారముల్ । నీవాపేర్కొనుపాటివాఁడ విలఁగానీనిల్తు
గాకేమిపో। పోవి ప్రార్థమనినన్నుఁబోలనిఁకనల్పుల్లేరుదంభవ్రతా॥ తే-గీ॥
అనుచుఁబగచాటిపోయివాఁడర్ధరాత్ర। సమయమునశస్త్రనిహతిమజ్జన
ముఁజంపె। నట్లయగుఁగాకఁబుడమిఁగామాంధచిత్తుఁ। డెవ్వరివధింపఁడె
టుసేయఁడేమిగాఁడు॥ తే- గీ ॥ అపుడుమెఱఁగోయమునిరోఁజుటాలకిం
చి। మేలుకొనిదివ్వెయిడిసంభ్రమించియేడ్చు। నన్నుఁబొదివిరిపొరుగిం
డ్లనున్నతపసు। లాదురాచారుఁడునుఁబాతెనటకుమునుప॥ వ॥ అంతఁదె
లతెలవేగుటయుఁబ్రభాతసమయంబున॥ క॥ ధారాళతుతజోత్షితఘో
రజరాధవళితోరుకూర్చముగఁగరా। చూరినిమెడదెగియుటజా। గారంబు
నఁబడినమూఁడుగాళ్లముసలికిఁ॥ ఆ- గీ॥ అగ్నియిచ్చియకటయాం…
ముగనన్నుఁ। బెనిచెఁదల్లివై చిచనినపిదపఁ। దానెతల్లిమాలువైన…
మ। జ్జనకుఁడీతై నేటిమనికియనుచు॥ క॥ వంచురివగలందేహము। పొం…
డలఁగఁజూచునన్నుఁబొడగనిదివిఁదా। నెంచులకేగుచునోగిరి। నందనద…
వచ్చికరుణనాకిట్లనియెఁ॥ మ ॥ అతిసౌందర్యనిశాంతమీతనువలభ్యంబి
ట్లుశోకాతురా। న్వితవైదీనిఁదొఱంగఁగాఁదగు నెతన్వీచాలునీసాహసఁ।
బతిలోకుండుస్వరోచినీకుఁబతియౌ నారాజుచేఁబట్టియ। ప్రతిమశ్రీవిభ
వంబుగాంచెదవు నాపల్కొండుగా నేర్చునే॥ క॥ వినుమదియుఁగాకపద్మిని।
యనఁబరఁగినవిద్య నేఁబ్రియంబుననిత్తుఁ। గొనునీవుతత్ప్రసాదం। బున
నీకునభీష్టసౌఖ్యములుసిద్ధించుఁ॥ వ॥ అసిరహస్యంబుగానివ్విద్య నాకును
పదేశించిముక్కంటివాల్గంటిమింటిచొప్పునంజనియె నేనునుదద్వచనామృ
తాస్వాదనంబయాఁతగాఁబ్రాణంబులువట్టుకొనియున్న దాన నాస్వ
రోచినీవకాదలంచెదవంచ నాలాపంబులుడిగియప్పద్మినీవిద్యారత్నంబుతో
గూడనన్నుఁబరిగ్రహింపుమనిననంగీకరించియప్పుహీవిభుండు॥ క॥ ఏకా
గ్రతనవ్విద్యలు। గైకొనినిపుణ్యాహపూర్వకంబుగగుణరత్నాకరుఁడయ్యు
ద్దణన। స్తోకోన్నతిఁబెండ్లియయ్యెసుముహూర్తమునఁ॥ ఉ॥ ఆసమయం
బునన్మొరసెనభ్రపదంబునదేవదుందుభుల్। సేసలుచల్లిరచ్చరలుసిద్ధని
కాయముచేరిసన్నుతుల్। చేసెఁబ్రసూనవృష్టిగురిసెఁజనరంజనకా…
వాసనో। ల్లాసములై చెలంగెశుభలక్షణదక్షిణగంధవాహముల్॥ క…

తువిధమునసూద్వాహం | బై వేలుపు వెలఁదిపట్టియంచితమతిన | పూర్వపు
బోఁడులమువ్వుర | తోఁ బివిధవిహారసంగతులఁ దత్పరుఁడై || సీ || గంగాత
రంగిణీరంగత్తరంగశీకరశీతసైకతోత్కరములందు | మందారమాకందమ
కరందతుందిలేందిందిరానందకృన్నందనములఁ | గాంతనిశాకాంతకాంత
వితర్దికాక్రాంతభూభృద్బృందకందరముల | మసృణబిసాహారమాంస
లహంసికాసంసదాసారకాసారతటులఁ | దమకతమకప్రియుండనితమక
మెసఁగఁ | బడఁతులుప్పొంగఁ గ్రీడించెఁ బద్మినీప్ర | భావఘటితాన్నపాన
భూషావిశేష | మాల్యవస్త్రానులేపనసామగ్రిఁ జెంది || వ || అరవిందాక్షు
లుదానునిట్లభిమతవ్యాపారముల్సల్పుచుఁ | ధరణీశుండొకచోటఁ గాంచె
లఘుశీతస్వచ్ఛవాఃపూరము | స్వరకీరవ్రజచంచుపాటితతట వ్యాకీర్ణ
మందారకే | సరమాకందవినిస్సరత్ఫలరసాసారంబుఁ గాసారముఁ || క ||
కనితత్తటస్థలంబున | ననుమతివిహరించె సవిధహరిహయవరనం | దననం
దనహారిచందన | వనపవనార్భకవినోదవశగతుఁడగుచుఁ || ఉ || అందొక
యంచ లేమగహనానిలసంచలదూర్మిమాలికా | మందవిహారసౌఖ్యమున
మత్తిలి దవ్వులనున్న చక్రవా | కిం దగఁ జేరఁ బిల్చి పరికించి తెమెంతతపం
బొనర్చిరో | యిందునిభాస్యలుం బతియు నేకమతిం గవగూడియుండఁగాఁ ||
క || మెలఁతకుఁ బతిపై నైనను | మెలఁతుకపైఁ బతికి నైన మేలగు టెంతుం | గ
లయది మెలఁతకుఁ బతికి | స్వల్పపు సమంబగుట జన్మవాసన చెలియా || ఉ || కా
పునవీరియందు నధికంబగు కూరిమి గల్గియుండు నీ | భూవలయాధినాథునకుఁ
బొల్పుగ నీవిభునందు నగ్గలం | బీవనజాయతాక్షులకు నిచ్చఁ బ్రియంబది గా
నఁ బూవునుం | డావియుఁ బోలెఁ జాలఁ బ్రమదంబొనరించిరి నాకు నెచ్చెలీ ||
వ || అనిపలుకు నమ్మరాళలోలనయన పలుకులాలంబు చేసి చక్రవాకి యిట్లని
యె || చ || ముదమున నమ్మహీశుఁడొకముద్దియ చూడఁగ నొక్కకాంతతో | స
డమదమైకడంగి రతి సల్పుట దెల్లమిగా వెటింగియుఁ | మదివివరించిరో య
కభిమానముఁ దక్కనవీరికూరుముల్ | వడలక పెద్దఁ జేసెదవు వందిగతిం దగ
వీవిచారముల్ || చ || సలుపురియందు నొక్కనికి బ్రాఁతియు నొక్కనియం
దుఁ జూడ దన | గ్గలమగు ప్రేమ పల్వురకుఁ గల్గుట యద్భుతమట్లుగానని | వ్వే
లఁదులయందుఁ గూర్మిపసవీనికి నేమియు లేదు వీనియం | దలవడఁగల్గదీజలరు
హాక్షులకుం బ్రియమెవ్విధంబునన్ || క || మనుజేశుఁడు గొలిచినపరి | జన

Digitized by Google

ములతో నిష్టగోష్ఠి సలిపెడు భోగె । ట్లనురాగ ముట్లకూరిమి । వనితలపెక్కం
డ్రయందవశ్యముపతికిన్ ॥ క ॥ ఈ నెలంత లీమహీశున । హీనగతిం దగిలి రే
నియుతఁడొక లేమం । దా నెలమిఁగూడు నెడనీ । మానిని ప్రాణేశుమీఁదిమ
మత మెలఁగున్ ॥ క ॥ కావున దాసీనికరము । కైవశమై సంచరించు క్రము
మునవిద్యా । ప్రావీణ్య వైభవోన్నతి । చే వచ్చిన వారి వీరిఁ జెప్పకుమింకన్ ॥
ఆ-గీ ॥ తగులు నెవ్వఁడొక్క తరుణికి నొకనికి । మెలఁత వలచు నదియె మేలనం
గ । వచ్చుగాని పెక్కువనితలపైఁ గూర్మి । గలుగునను టబొంకు గాదె తరుణి ॥
ద ॥ పలుకులు వేయు నేమిటికి భాగ్యసమన్విత నేనమద్విభుం । డిలఁగల ధన్యుఁ
డంచు నెలుఁగెత్తి వరూథినివట్టి ముందటం । బలుకు రథాంగ మానవతి పల్కుల
తండిలజంతు మండలీ । విలసదశేష భాషలఁ బ్రవీణుఁడుగాన నెఱింగి సిగ్గు
నన్ ॥ క ॥ తలవాంచి యుస్సురనిమదిఁ । దలపోయుచు మానరానితమకంబున
నా । నెలఁతలతో నూతేఁడులు । విలసితగతి సౌఖ్యము ననుభవింపుచు నెలమిన్ ॥
శా ॥ కాంచెన్ భూవిభుఁడొక్క నాఁడుకనకాకల్ప ప్రభామంజులా । స్యాం
చన్మేచకరత్న విభ్రమసనాథామానదృగ్గోచులన్ । మించుం బ్రాయపు
లేఁటి పిండుతనుఁ గూర్మిం జుట్టి రాఁదద్వనో । దంచద్భూమిఁ జరించు నొక్క
హరిణోత్తంసంబు నింపారఁగాన్ ॥ క ॥ కనిసతులకుఁ జూపెడుతఱి । ఘన
ముగఁదమ చెవుల వాలు గన్నులు సోలన్ । మొన నెలవి యెత్తి ప్రియు నా । న
నమున్ మూర్కొనుచు నట్టు నాఁకెడు వేళన్ ॥ శా ॥ హుంకారంబొనరించి వేత
ల్లఁగుడో హాయేనుస్వారోచినే । పంకేజాక్షులతోడ నెల్లపుడు దర్ప
ష్పూర్తిం గ్రీడింపల । జ్జాంకూరంబుడిగించి నారు తలపోయన్నాకు రోఁత
య్యోమీరింకం బోయివరింపుఁడొక్క రుని భోగేచ్ఛన్ని వారించితిన్ ॥ చ ॥ బ
రువన కింతులందనకుఁ బల్వురఁ గూర్చుటభోగవాంఛగా । కరయఁగ నొందు
గాముధనమన్న ధ్రువంబుగ నంగనాజనో । త్కరసముపార్జితంబటులు గా
వునవీనికి లేదిహంబునుం । బరమును నన్ను నట్లఁ బఱుపం బని లేదిది చెప్పనేటి
కిన్ ॥ క ॥ వీనివిధంబున వనితా । ధీనుఁడనై పెంపుఁ దక్కి తిరుగుచు నుండం గా
నే వెత్తి నెతమకము । మానిచనుండన్న నవియు మసలక చనియెన్ ॥ క ॥ ఈత
రణి మాట నాడిన । యాకృష్ణమృగంబు పల్కులట ముమ్న గన । కోకసతి
యన్న మాటలు । నేకంబై తనమనంబు నెట్టియం జేయన్ ॥ ఉ ॥ ఆరయనిట్టి
రోఁతలకు నాలయముల్లలజాక్షులేటికిన్ । వీరలతోడి సంగమికవీడెద నం

చుఁ దలంచితోనదు । ర్వారములైనకోరికలవంకవివేకముచొప్పదక్కి యుం
పారఁగ నాలుగనాలుసురహోయనముల్చరియించెఁ గ్రమ్మఱన్॥ వ॥ తదనం
తరంబ క్రమక్రమంబున మనోరమయందు విజయుండును విభావసియం
దు మేరునందనుండును గళావతియందు విభావసుండును ననునందనులం
గాంచి పద్మినీవిద్యాప్రభావంబునం బాకశాసనదిశాముఖంబున విజయున
కు విజయాఖ్యపురంబును గిన్నరేశ్వర హరిదంతంబున మేరునందనునకు
గంధవతియను పుటభేదనంబును దక్షిణంబున విభావసునకు ధారాహ్వ
యోదారమహానగరంబునుం గల్పించి యనల్పవిభవంబున నక్కుమారుల
నప్పట్టణంబులకుఁ బట్టంబుగట్టి కృతార్థుండై యొక్కనాఁడు॥ ఉ॥ శాసితశ
త్రుఁడా నృపతిచంద్రుఁడు తూణధరుండు సజ్యబా । ణాసనపాణిపంకజుఁ
డునై మృగసంఘము లెల్లఁ బెల్లుసం । త్రాసము నొందఁ గ్రూరతనరణ్యము
నమ్మృగయాకుతూహలో । ల్లాసమునం జరించె జలలక్ష్య విభేదవిధావధా
నుఁడై॥ ఆసమయంబున॥ క॥ కుటిలకృశసాంధ్యరజనీ । విటకోరకకోమల
చ్ఛవిస్ఫుటదంష్ట్రోద్ధుటపోత్రఖనిత్రాగ్ర । స్ఫుటితవసీధాత్రి నొక్క
పోత్రిం గనియెన్॥ చ॥ కని ఘూర్ణనినదంబు సేయుచు భుజంగక్రూరనారా
చముం । దనదోర్దండకృతాంతదండనిభకోదండంబునం బూన్చి భో । రన నే
యం దమకింపుచుండ నొకసారంగాంగనారత్నము । జ్జననాథాగ్రణిఁ జేరి
పంచజనభాషాప్రౌఢిమై నిట్లనున్॥ క॥ నృపయీక్రోడము నీకే । యపకారము
సేసె నదీని కలుగఁగ నేలా । కృపమదిఁ జోనుపక నాపై । నిపుడీశర మేసి నిగ్ర
హించుట యొప్పున్॥ క॥ అనిపలుకనతఁడు నీవీ । తనువుపయిన్ రోయ నేలతద్ద
య్యుగ్రశమై । యునికియుఁ గాదుగదా చెపు । మనవుడు నాహరిణి వల్కె నవ
నీపతితోన్॥ ఆ-గీ॥ అన్యసతులయందు నాసక్తుఁడగువానిఁ । దమకమొదవి కూ
డఁదలఁచుకంటె । మరణమైన మేలుమది వితర్కింపంగ । ననుచుఁ బలుకుటయు
నునవనివిభుఁడు॥ క॥ తావకహృదయం బెవ్వని । పైవదలక నిలచె నీదు భావము
దెలియం । గావలయుఁ జెప్పుమన్నథ । రావల్లభుతోడ హరిణి క్రమ్మఱఁ బలి
కెన్॥ చ॥ చెదరక నామనంబు నృపశేఖర నీయెడ నిల్చి మన్మథ । ప్రదరపరంపరా
నిహతిఁ బొల్పడి వ్రేఁగెడునట్లు గాన నా । యదటడఁగింపుమన్న హరిణాంగన
నీవు నరుండ వేముదం । బొదవఁగ నీకు నాకు మిథునోచితకృత్యము లెట్లు చేసు
టన్॥ క॥ నావుఁడు నను నాలింగన । మీవనురాగమునఁ జేయుమింతియ చా

లుఁడు। భూవరయన్నఁగృహస్థుఁడు। గావున నాన్నృపతి హరిణిఁ గౌఁగిటఁ
జేర్చెన్॥ సీ॥ వల్లీమతల్లిలావణ్యసర్వస్వంబు విమలాంగరేఖ నావిర్భవిం
ప। మంజులమంజరీమహితసౌభాగ్యంబు పరివృత్తకుచవృత్తిఁ బరిణమింపఁ।
బల్లవచ్ఛదచారుభావానుభావంబు మృదుహస్తలీల మూర్తీభవింప। రమణీ
యముకుళవిభ్రమభాగధేయంబు గరరుహస్ఫూర్తి సాక్షాత్కరింపఁ। జే
సి మృగియై వహించు నక్షిద్వయంబు। భాసురంబుగ దనయంకపాళిలోన।
మించు క్రొమ్మించు నుపమించు మేలుఁ దయగుచు। నిలుచు నవ్వనదేవత నృప
తి సూచి॥ క॥ ఘూర్ణిల విస్మయరసమున। మానిని మృగివై చరించి మఱి యం
గనవై। కానంబడితి విచిత్రం। బే నెన్నఁడు నెఱుఁగఁ జెప్పవే తెలియంగన్॥
సీ॥ నావుడు నమరకాంతాతనూభవుఁ జూచి యివ్వనదేవత నేన రేంద్ర। స
కలభూభువనరక్షాదక్షు మనువర్యు నీయందుఁ బడయ నెన్నిక సమస్త। దివిజు
లు నన్నుఁ బ్రార్థించిన వచ్చితి నను రాగవతి నైన నను వరించి। పడయుము నా
యుం దపత్యంబు దీన నీకగుఁ బుణ్యలోకసంప్రాప్తియనిన। నట్ల కాక నియ
య్యంబుజాయతాక్షి। నేకచిత్తంబుతోడ నంగీకరించెఁ। జాల నిట్లు సుఖాం
బుధిఁ దేలుచుండి। యతివ గర్భిణియై శుభంబగు దినమున॥ శా॥ కాంచెం బు
త్రు విశాలనేత్రుఁ బృథువక్షఃపీఠవిభ్రాజితుం। బంచాస్యోద్భటశౌర్యధు
ర్యఘనశుంభద్బాహుఁ దేజోనిధిం। బంచాస్త్రప్రతిమానమానఘను సా
మ్రాజ్యైకహేతుప్రభూ। తాంచల్లక్షణలక్షితున్ సుగుణరత్నానీకర
త్నాకరున్॥ క॥ వేడుక నయ్యవసరమున। నాడిరి సురసతులు గిన్నరాంగ
నలర్థిం। బాడిరి గంధర్వులు గొని। యాడిరి సురతూర్యనినదము గ్గలమయ్యెన్॥
తే-గీ॥ అట్లు జనియించి స్వారోచిషాఖ్యుఁ డతఁడు। శాంతిదాంతిదయాసత్య
శౌచనిరతుఁ। డై యకామతఁ జిరతపం బాచరించె। నచ్యుతునిఁ గూర్చి యం
తఁ గృహస్థుఁ డగుచు॥ సీ॥ నీలమేఘము డాలు డీలు సేయఁగఁ జాలు మెఱుఁ
గు చామనిచాయ మేనితోడ। నరవిందముల కచ్చు లడగించు జిగి హెచ్చు నా
యతంబగు కన్నుదోయితోడఁ। బలుఁగు రాయని చట్టుపలవన్నె నొరవట్టు
హొంబట్టు జిలుఁగు గంటెంబుతోడ। నుదయార్కబింబంబు నొఱపు విడం
బంబు దొరలంగ నాడు కౌస్తుభముతోడ। జయజయధ్వనిమౌళి సంజలులు
సేయు। శర్వశతధృతి శతమన్యు శమన శరధి। పాలకైలబిలాది దేవాళితో
డ। నెమటఁ బ్రత్యక్షమయ్యె లక్ష్మీశ్వరుండు॥ క॥ ఈ తెఱఁగున వఁడోఁచిన

హరి। కాలఁడుసాష్టాంగమెరఁగియంగముపులకా। న్వితంబుగహర్షాశ్రు
వు। లేతేరఁగఁజూచిభక్తినిట్లనిపొగడెన్॥ కవిరాజవిరాజితము ॥ జయజ
యదానవదారణకారణశార్ఙ్గరథాంగగదాసిధరా। జయజయచంద్రది
నేంద్రశతాయుతసాంద్రశరీరమహఃప్రసరా। జయజయతామరసోద
రసోదరచారుపదోజ్ఝితగాంగఝరా। జయజయకేశవకేశిముఖాసురశౌ
రిహరీదురితాపహరా॥ సీ॥ అవ్యయానంతవిశ్వాత్మకవిశ్వేశ బ్రహ్మవునీ
వకపర్దివీవ। యింద్రుఁడవీవవహ్నియనిలుఁడవీవవరుణుండవీవభాస్కరుఁ
డవీవ। యముఁడవీవవసూత్కరమునీవరుద్రులునీవయాదిత్యులునీవవిశ్వే
లీవమరుత్తులునీవమంత్రములునోంకృతివషట్కృతిశ్రుతిస్మృతులునీవ।
వేద్యమీవిందువచ్చినవిబుధగణము। సర్వమునునీవయొల్లన్నసర్వగతుఁడ।
వగుటమఃజెనీవుగానివాఁడనఁగనెవ్వఁడరయఁగనుశేషభూతసమస్తశేషి॥
తు ॥ పరతత్వంబుననీకుమోడ్చికరముల్పద్మాక్షకీర్తించెదం। బురుషార్థస్థి
తినెవ్వనిన్నుఁగరుణాంభోధీభవార్తిజడున్। శరణార్థిన్నను గావఁ
గాఁదగుఁబ్రధానవ్యక్తకాలాయయీ। శ్వరభూతంబులకీవెకర్తవును
బ్రోవన్భర్తవుఁహర్తవున్॥ చ॥ విలయతమిస్రవేళనతివేలమహాంబు
ధినూర్ధ్వలోకవా। సులునతులైకనంగొనెడుచూడ్కులకార్వహులతాశ
నక్రియా। కలితగతిన్వెలుంగుఘనకాయవిజృంభణఁజోఁకమీనవై। కల
యఁగఁగ్రాలునీవెడఁదకన్నులుప్రోచుమమున్మురాంతకా॥ చ ॥ చటుల
కృపీటసంస్థితరసాస్థలిప్రీలకయుండగారయి। చ్చటకునఁబోలెశంఖమణి
శుక్తికదంబమునుగ్గుగావిశం। కటచరమాంగమంథగిరిఘట్టనచేసిఘరట్ట
మైకృపా। పటిమజగంబుఁబ్రోచునలప్రాక్కమఠంబనినున్భజించెదన్॥
చ॥ ఉరుతరవిగ్రహస్ఫురణనుబ్బినవీరుపరిచ్ఛిదాముఖాం। తరమునదోర
మైమెగయుధారనజాండముగాజుకప్పెతో। సరియనఁగాఁదలాతలరసా
తలసీమలుసించిధాత్రిను। ద్ధరణమొనర్చినట్టినినునాదివరాహమునాశ్ర
యించెదన్॥ మ॥ కరుణించున్నమునట్టినీదుభుజయుగ్మంబెత్తిప్రాణెన్నభోం।
తరసీమన్దితిజాంత్రసక్తనఖసంతానంబుతోనోన్నకే। సరిరాత్రించర
భీతికైత్రిభువనాస్థానీయవీధిన్వక। స్వరశోణప్రగలత్కృతక్రకచభాస్వ
త్తోరణస్తంభతన్॥ చ ॥ దనుజకులేంద్రదత్తకరతామరసస్థితదానధార
చే। ననిమిషదైన్యదుఃఖితమహామునిమండలదృశ్యకశ్యపాం। గననయనాం

Digitized by Google

బువ్వుల్గడిగికంజభవాండము మోవలీలమైఁ। బెనిచినదంభవామనుసుపేం
ద్రునినిన్నుసమాశ్రయించెదన్॥ చ॥ తనదగుసంతతింగనలితానెవధించి
నపాపముల్పైకొ। న్మనిఁగెడునాగుణోగ్రకిణముల్మానయంగశమంతపం
చకం। బునఁబితృతర్పణచ్ఛలనమునర్కలు వెట్టుభవద్భుజాయుగం। బునకి
దెవందనంబుభృగుపుంగవరూపవిహంగవాహనా॥ వ॥ పవిధారాపతనం
బునైకొననియప్పౌలస్త్యమైనసప్తధా। తువులుందూఱుపరిశ్రమంబునను
నుద్యోగించెనాసప్తసా। లవిభేదంబొనరించినిల్వకసలీలంజన్నయుష్మన్మా
రు। జ్జవనాస్త్రంబొసఁగుఁ సిరుల్ రఘుకులస్వామీరఘూవల్లభా॥ క॥ పె
రుగుప్రలంబునివీఁపునఁ। గరివయిహరివో తెవిశదకాంచినిలిచిత। త్కర
ణంబారాటముగాఁ। బరిమార్చినసీమబలిమిఁబ్రణుతింతుహరీ॥ తే- గీ॥ కొ
లుతుఁదాదృగ్భవద్బాహుకులిశయష్టి। నెద్దిగిరివో లెఁగడఁపులో వృద్ధిబొం
దఁ। బగిలిరాకాసిదేహంబుమొగపుమత్య। మయ్యేముంగామురారిరం
గైమురారి॥ క॥ కృతయుగమే తేరనలం। కృతికయికాశ్మీరపంకమిడియలు
కుత్రియన్। క్షితియెల్లమ్లేచ్ఛరక్త। ప్లుతముఁగఁగావించురౌతుఁబొగడెద
నిన్నున్॥ వ॥ అనిప్రస్తుతించినంబ్రసన్నుండై పాంచజన్యధరుండువాత్స
ల్యంబునవత్సావరంబువేఁడుమనుటయుఁబ్రసాదంబని స్వారోచిషుండిట్ల
నియె॥ క॥ దేవభవద్దాస్యసుఖం। బే వేడెదదయకుఁదగుమనేసాలోక్యం।
బీవేయితరములొల్లన్। నాన్నవుడునాతనికిఁబద్మనాభుండనియెన్॥ క॥ సా
లోక్యముఁమదినిచ్చెద। నేలుమిలద్వితీయమనువవీవైనయథ। గ్నాలోల
బుద్ధిఁదిరముగ। నేలుపులకుఁదపసులకునువిధికిఁబ్రియముగాన్॥ చ॥ అని
మహిమన్మనుత్వమునకాతనిఁబట్టముగట్టిపద్మలో। చనుఁడువిరించిశర్వము
ఖసర్వసుపర్వులతోనదృశ్యుఁడై। చనియెనిజాలయంబునకుశాస్త్రవినిశ్చ
యయుక్తిదండపా। లనములనవ్విభుండుప్రజలంబ్రజలట్లగనెంగృపామ
తిన్॥ సీ॥ వానలుసరవితోవర్షించెసస్యముల్ ప్రేళ్లఁగొల్చుగపిణ్ణవీఁగిపం
డె। నారోగ్యపుత్రపౌత్రైశ్వర్యవంతులైబ్రదికిరినూతేండ్లు పంచజను
లు। పూవుఁబోఁడులుపతిదేవతలైరగ్నిభయతస్కరవ్యాధిభయములడఁ
గె। ఫలపయఃకుసుమాదిబహుపదార్థంబులురసగంధసామగ్రినెసకమె
సఁగె। నిత్యుపద్రవమృత్యురాహిత్యయుక్తి। ధరఁబ్రజావృద్ధిదానరతం
పరమ్యె। న్యాయపథమునస్వారోచిషాఖ్యమనువు। శ్రీలఁబెంపొందిపా

Digitized by Google

లించుకాలమందు॥ క॥ కోరికఁ జీస్వారోచిష। చారిత్రము విని నవ్రాయఁ జదివిన ధనధా। న్యారోగ్యపుత్రవంతులు। నైరూఢిగఁ గాంత్రు పిదప నమరత్వంబున్॥ తే-గీ॥ అని మృకండుతనూభవుఁ డనుఁగు శిష్యుఁ। డైన క్రోష్టికి వినిపించినట్టి యాక। థాసుధాధార నించిరి దయ దలిర్ప। జైమిని శ్రుతిపుటముల శకునివరులు॥ ................................................ *

శా॥ వ్యాయామస్థిరసంధిబంధకటకాద్యశ్వానుగత్శ్రేణిభృ। త్తార్క్ష్యయ గ్రావభిదావిధాభిమరదోఃఖడ్గాగ్రయుగ్రాచల। జ్యాయఃకీర్తిభరప్ర పంచవరపంచారామరామామణీ। గేయామేయజయాంకపంకజదృగంగీకారధీరాకృతీ॥ క॥ కాంతాలతాంతశరమా। కాంతికభక్తిప్రతోషితాంభోధిసుతా। కాంతాప్రతాపరవిశశి। కాంతాయితవిమతనృపతికాంతా హృదయా॥ వనమయూరము॥ రాజపరమేశ ఫణిరాజబలఫుల్లాం। భోజముఖభోజముఖభూపవిపులాంసా। త్రేజితధరాభరణదీక్షితభుజా। నిర్వ్యాజభయదాజివిజితారినృపరాజీ॥ ................................................ *

గద్య॥ ఇది శ్రీమదాంధ్రకవితాపితామహ సర్వతోముఖాంకపంకజాక్షపాదాంబుజాధీన మానసేందిందిర నందవరవంశోత్తంస శఠగోపతాపసప్రసాదాసాదిత చతుర్విధకవితామతల్లికాల్లసానిచోక్కయామాత్యపుత్ర పెద్దనార్యప్రణీతంబైన స్వారోచిష మనుసంభవంబను మహాప్రబంధంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము. ................................................ *

మనుచరిత్రము.

సంపూర్ణము.

Digitized by Google

Digitized by Google

Digitized by Google

Digitized by Google

Digitized by Google